
అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక



1 వరంగల్ హనుమకొండ | జయశంకర్ భూపాలపల్లి జనగామ, మహబూబాబాద్ ములుగు

మంగళవారం 17.01.2023





19 నుంచి జిల్లాల్లో కంటి వెలుగు శిబిరాలు ప్రారంభం

- జిల్లా కలెక్టర్లతో మంత్రి హరీష్‌రావు వీడియో కాన్ఫరెన్స్

నవతెలంగాణ-భూపాలపల్లి

రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా అమలు చేయాలని రాష్ట్ర ఆర్థిక వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు కలెక్టర్ లను ఆదేశించారు. సోమవారం ఖమ్మం కలెక్టర్ కార్యాలయం నుంచి మంత్రి హరీష్‌రావు, హైదరాబాద్ బీఆర్కె భవన్ నుంచి సీఎస్ శాంతికుమారి, డీజీపీ అంజనీకుమార్, వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ రిజ్వి కమిషనర్ శ్వేత అన్ని జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కంటి వెలుగు క్యాంపుల నిర్వహణ పట్ల తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... కంటి వెలుగు కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. క్యాంపుల నిర్వహణ సమయంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు వారు భద్రత కల్పించాలన్నారు. జనవరి 18న ఖమ్మంలో సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభిస్తారని అన్నారు. అనంతరం జిల్లాలలో జనవరి 19న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జెడ్పీ చైర్మన్లు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు వారి పరిధిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించాలని ఆదేశించారు. సకాలంలో క్యాంపులు ప్రారంభించేలా కలెక్టర్, డీఎంహెచ్ఓ పర్యవేక్షణ చేయాలన్నారు. జిల్లాలో ఉన్న వైద్య బందాలు సమీప పట్టణాలు, మండల హెడ్ క్వార్టర్ లో నైట్ హాల్ట్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉదయం 8.45 వరకు క్యాంపు స్థలాలకు చేరుకోవాలని అన్నారు. కంటి వెలుగు క్యాంపులు విజయవంతం అయ్యేందుకు పంచాయతీ కార్యదర్శుల, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఆర్‌పీలు, వీఓఏలను భాగస్వామ్యం చేయాలని అన్నారు. ప్రతి ఇంటికి కంటి వెలుగు ఆహ్వాన పత్రిక అందించాలన్నారురు. కంటి వెలుగు శిబిరాలకు వచ్చే ప్రజలు తప్పనిసరిగా వారి ఆధార్ కార్డు తీసుకుని వచ్చేలా అవగాహన కల్పించాలని సూచించారు ప్రతి రోజూ క్యాంపులను సంబంధిత అధికారులు తనిఖీ చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సంభందిత అధికారులతో మాట్లాడుతూ, ప్రతిరోజు ఉదయం 8-45 గంటల వరకు తప్పనిసరిగా కంటి వెలుగు బృంద సభ్యులు క్యాంపు ప్రదేశానికి చేరుకోవాలని ఆదేశించారు. క్యాంపులకు అందించిన సామాగ్రిని పరిశీలించి సర్టిఫై చేయాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గాల వారీగా క్యాంపుల నిర్వహణ షెడ్యూల్ సంబంధిత ప్రజా ప్రతినిధులకు ముందుగానే అందజేయాలని సూచించారు. కంటి వెలుగు క్యాంపుల నిర్వహణ సమయంలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా, సిబ్బందికి మంచినీరు, బోజనాల సరఫరా చేయాలని తెలిపారు. జిల్లాలో కంటి వెలుగు క్యాంపుల షెడ్యూల్ తెలియజేస్తూ అవసరమైన భద్రత కల్పించాలని పోలీస్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ఎస్పీ సురేందర్ రెడ్డి, అదనపు కలెక్టర్(స్తానిక సంస్థలు) టీఎస్ దివాకర, డీఎంహెచ్ఓ శ్రీరామ్, డీపీఓ ఆశాలత, తదితరులు పాల్గొన్నారు.



విజయవంతం చేయాలి

నవతెలంగాణ-ములుగు

జనవరి 19న ఉదయం 9 గంటల నుంచి జిల్లాలలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించాలని రాష్ట్ర ఆర్థిక వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు కలెక్టర్‌లను ఆదేశించారు. సోమవారం ఖమ్మం కలెక్టర్ కార్యాలయం నుంచి మంత్రి, హైదరాబాద్ బీఆర్కె భవన్ నుంచి రాష్ట్ర సీఎస్ శాంతికుమారి, డీజీపీ అంజనీకుమార్ వైద్య, ఆరోగ్యశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ రిజ్వి, కమిషనర్ శ్వేత జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని అన్నారు. దీనిని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ గతంలో కంటే బృందాల సంఖ్యను రెట్టింపు చేసినందున అధికంగా ప్రజలకు కంటి వెలుగు క్యాంపులు అందుబాటులో వచ్చేలా అధికారులు పనిచేయాలన్నారు. ప్రజలకు సౌకర్యార్థంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఐటీడీఏ పీవో అంకిత్,ఏఎస్పి సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ రెవిన్యూ వై వి గణేష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, జిల్లా పంచాయతి అధికారి వెంకయ్య డిపిఎం వేణుగోపాల్ , నెట్వర్క్ ఇంజనీర్ ఫెరోజ్, తదితరులు పాల్గొన్నారు.

భగ్గుమన్న పాత కక్షలు...

- జాతర వేదికగా దళితులపై దాడి.
- ఐదుగురికి గాయాలు



నవతెలంగాణ-మంగపేట

2022 నవంబర్ 24న జరిగిన ఓ ప్రేమ వ్యవహారం విషయంలో జరిగిన ఘటనకు సంబంధించి పాత కక్షలను ఆసరా చేసుకుని సంక్రాంతి పర్వదినం నాడు మల్లూరులో జరిగిన శ్రీలక్ష్మీనసింహాస్వామి వరపూజ, మినీ జాతర సందర్భంగా ఓ కులానికి చెందిన కొందరు యువకులు అదే గ్రామానికి చెందిన బేత వంశీ, బోడ పండు, పొర్ల సాయి, ఊకె అరుణ్ అనే యువకులపై దాడి జరిపారు. ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన మండలంలోని నర్సింహాసాగర్ గ్రామంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. రాత్రి జరిగిన దాడులకు ప్రతీకారంగా గాయపడ్డ దళిత యువకుల బంధువులు సోమవారం యాదవుల ఇళ్లపై దాడులకు దిగారు. దీంతో ఎనగంటి రమేష్ అనే యువకుడికి తలపగిలింది. కాగా గ్రామానికి చెందిన దళితుడైన మేరుగు సందీప్ అదే గ్రామానికి చెందిన యాదవ కులానికి చెందిన యువతిని ప్రేమించి పెళ్లి చేసుకోడానికి హన్మకొండకు తీసుకెల్లాడు. ఈ క్రమంలో అమ్మాయి బంధువులు వారి ఆచూకీ తెలుసుకుని జంటను పట్టుకుని అమ్మాయిని తీసుకెల్లే క్రమంలో సందీప్‌ను చితకబాది వదిలేశారు. ఈ ఘటన 2022 నవంబర్ 24న జరగింది. దీనిని మనసులో పెట్టుకున్న అమ్మాయి బంధువులు ప్రేమ వ్యవహారంలో సందీప్‌కు సహకరించిన వారికి సైతం ఇక నుండి గ్రామంలో ప్రేమ వ్యవహారాల్లో సహకరించకుండా దేహశుద్ధి చేయాలని భావించారు. సంక్రాంతి నాడు మల్లూరు జాతరలో సందీప్‌కు సహకరించిన స్నేహితులను కొట్టినట్లు గాయపడ్డ వారి తల్లితండ్రులు, బంధువులు ఆరోపిస్తున్నారు. దాడుల్లో బేత వంశీకి ఎడమకాలు విరగగా, బోండ పండు, పొర్ల సాయి, ఎనగంటి రమేష్ అనే యువకులకు తలలకు తీవ్రగాయాలైనట్టు పేర్కొన్నారు.

పక్కా ప్లాన్ ప్రకారమే దాడులు : అంబేద్కర్ యువజన సంఘం

పాత కక్షలను దృష్టిలో పెట్టుకునే దళిత యువకులపై దాడులు చేశారని మండల అంబేద్కర్ యువజన సంఘం నాయకులు బాసారికారి హరికష్ణ, ఎంపెల్లి వీరస్వామి, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, గంగెర్ల రాజారత్నం, పల్లికొండ యాదగిరి, చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు, ధీగొండ కాంతారావు ఆరోపించారు. నర్సింహాసాగర్‌కు చెందిన దళిత యువకులు జాతరకు వచ్చి తిరిగి వెళ్లే క్రమంలో శనిగకుంట వాగులో కొందరు యువకులు మద్యం సేవిస్తుండగా ఎనగంటి రమేష్ ఏనుగుల నవీన్‌ను కులం పేరుతో దూషించడంతో ఆగ్రహించిన నవీన్ అతని తమ్ముడు ఎనగంటి నిఖిల్‌కు ఫోన్‌లో తెలిపాడని, నిఖిల్ తో పాటు పాత కక్షలున్న దళిత యువకులు కనిపించడంతో దాడులకు తెగబడినట్టు ఆరోపించారు. వారిని గుర్తించి కేసులు నమోదు చేసి దలళితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నరేష్, సుకుమార్, లాలయ్య సంపత్, ప్రవీణ్, ఎల్లయ్య, సురేష్, రాంమోహన్, తిరుమల, శ్రీను, నరేందర్, నరేష్, భానుచందర్ పాల్గొన్నారు.

'స్టేషన్'లో బీఆర్ఎస్ రగడ..

- ఇద్దరు నేతల వాగ్యుద్ధం
- తెరపైకి 'పగిడిపాటి'



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

స్టేషన్‌ఘన్‌పూర్ (ఎస్సీ) రిజర్వ్‌డ్ నియోజకవర్గం బీఆర్ఎస్‌లో నేతల మధ్య విభేధాలు రచ్చకెక్కి పరస్పరం విమర్శలు గుప్పించుకోవడంతో తెరపైకి కొత్త పేర్లు వస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. మాజీ డిప్యూటీ సిఎంలు డాక్టర్ టి. రాజయ్య, కడియం శ్రీహరిల మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి వుంది. పార్టీ రెండుగా చీలిపోవడంతో రానున్న ఎన్నికల్లో పార్టీ అధిష్టానానికి ఇబ్బందికరంగా మారింది. గత కొంతకాలంగా ఇరువురు నేతల మధ్య తీవ్ర వాగ్యుద్ధం నడుస్తుంది. పార్టీ టికెట్ విషయంలో ఎవరూ తగ్గే అవకాశం లేకపోవడంతో తెరపైకి కొత్త పేర్లు వస్తుండడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. తాజాగా జనగామ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్‌రాజు పేరు ప్రచారంలోకి వచ్చింది. తెలంగాణ ఉద్యమంలో జనగామ నియోజకవర్గ జెఎసి కోఆర్డినేటర్‌గా పనిచేయడం, శ్రీకృష్ణ కమిషన్‌కు లక్ష సంతకాల సేకరణతో రాష్ట్రం ఏర్పాటు చేయాలని కోరడం ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారు. గత కొన్నేండ్లుగా బిఆర్ఎస్ వెంట వున్నారు. ఆయన సతీమణి సుధ జనగామ మున్సిపల్ కౌన్సిలర్‌గా రఘునాథపల్లి మండలం ఖిలాషాపురానికి చెందిన డాక్టర్ సుగుణాకర్‌రాజు జనగామ పట్టణంలో స్థిరపడిన విషయం విదితమే. 'స్టేషన్'లో ఇద్దరి నేతల మధ్య తీవ్ర అగాధం ఏర్పడడంతో మధ్యేమార్గంగా సుగుణాకర్ రాజు పేరును పరిశీలిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది.

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ మాజీ డిప్యూటీ సిఎంలు డాక్టర్ తాటికొండ రాజయ్య, కడియం శ్రీహరి ఎవరికి వారు తగ్గేదే లేదంటున్నారు. ఎవరికీ తల వంచేది లేదని 'కడియం' వ్యాఖ్యానిస్తే, పార్టీ టికెట్ నాదే.. గెలుపు నాదేనంటూ 'తాటికొండ' చేసిన వ్యాఖ్యలు బిఆర్ఎస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఏడాదిగా వీరిద్దరి మధ్య వాగ్యుద్ధం వుంది. సీఎం కేసీఆర్ సిట్టింగ్‌లకు పార్టీ టికెట్లు ఇవ్వనున్నట్లు ప్రకటించిన అనంతరం కూడా 'కడియం' తగ్గేదే లే.. అంటూ తన పని తాను చేసుకుపోతున్నారు. దీంతో 'తాటికొండ' దానికి దీటుగా అడుగులు వేస్తున్నారు. దీంతో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గంలో రెండు ముక్కలైంది. వీరిద్దరిలో ఎవరికి పార్టీ టికెట్ ఇచ్చినా మరో వర్గం గెలుపు కోసం పనిచేయొద్దనే ప్రచారం జరుగుతుంది. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో కొత్త అభ్యర్థిని రంగంలోకి దించితే ఎలా వుం టుందన్న చర్చ పార్టీలో జరుగుతున్నట్లు సమాచారం.

తెరపైకి డాక్టర్ పగిడిపాటి

ఈ క్రమంలోనే రఘునాథపల్లి మండలం ఖిలాషపూర్‌కు చెందిన డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు పేరు కొత్తగా తెరపైకి వచ్చింది. ఖిలాషపూర్‌కు చెందిన 'పగిడిపాటి' జనగామ పట్టణంలో స్థిర పడ్డారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. జనగామ నియోజకవర్గం జేఏసీ కోఆర్డినేటర్‌గా పనిచేశారు. శ్రీకృష్ణ కమిషన్‌కు లక్ష సంతకాలు సేకరించి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయాలని కోరారు. నాటి నుండి నేటి వరకు ఆయన బిఆర్ఎస్‌లో విధేయుతతో పనిచేస్తున్నారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకత్వంతోనూ డాక్టర్ సుగుణాకర్‌రాజుకు సన్నిహిత సంబంధాలున్నాయి. ప్రస్తుతం జనగామ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా ఆయన పనిచేస్తున్నారు. ఆయన సతీమణి సుధ జనగామ మున్సిపల్ 3వ వార్డు కౌన్సిలర్‌గా వున్నారు. బీఆర్ ఎస్‌లో ఆయన కొనసాగుతున్నా ఎలాంటి పదవులు నేటికీ ఆయనకు ఇవ్వకపోవడం గమనార్హం. తాజాగా 'స్టేషన్'లో ఇద్దరు నేతల మధ్య పోటాపోటీ పతాక స్థాయికి చేరడం, పార్టీ వర్గాలకు ఇబ్బందికరంగా మారడంతో మధ్యేమార్గంగా 'పగిడిపాటి'ని రంగం లోకి దించితే బాగుంటుందన్న చర్చ పార్టీలో జరు గుతున్నట్లు సమాచారం. స్టేషన్‌ఘన్‌పూర్ నియో జకవర్గం బీఆర్ఎస్‌లో ఇద్దరు నేతల వైఖరిపై వాడి వేడి చర్చ సాగుతుంది. అటు నియోజకవర్గ ప్రజల్లో, ఇటు పార్టీ వర్గాల్లో ఇద్దరి నేతల వ్యాఖ్యలు చర్చ నీయాంశంగా మారాయి. ఈ క్రమంలో ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నేత డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్‌రాజును రంగంలోకి దించితే బాగుంటుందన్న అభిప్రాయం పార్టీలో వ్యక్తం కావడం గమనార్హం. ఇంటెలిజెన్స్ వర్గాలతోనూ పార్టీ నాయకత్వం ఈ మేరకు సర్వే నిర్వహిస్తున్నట్లు సమాచారం. 'స్టేషన్'లో ఇద్దరు నేతల మధ్య సయోధ్య కుదుర్చడం సైతం పార్టీ నాయకత్వానికి తలనొప్పిగా పరిణమించిన నేపథ్యంలో మధ్యేమార్గంగా ఉద్యమ నేతను రంగంలోకి దించితే ఫలితం రాబట్టవచ్చని, పార్టీ శ్రేణులు సైతం ఐక్యంగా పనిచేసే అవకాశముంటుందని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతుంది. ఏదేమైనా 'స్టేషన్' బిఆర్ఎస్‌లో జరుగుతున్న పరిణామాలు పార్టీ రాష్ట్ర నాయకత్వాన్ని ఆలోచింపచేస్తుందని రాజకీయ పరిశీలకులు సైతం అభిప్రాయపడుతున్నారు.

సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే గండ్ర



నవతెలంగాణ-చిట్యాల

సమగ్ర అభివృద్ధికి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పాటుపడుతున్నారని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కాల్వపల్లి, గిద్ద ముత్తారం, అందుకు తండా, వెంచరామి, జైనుపాక, గ్రామాలలో నూతన గ్రామపంచాయతీ భవనాలకు పలు అభివద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.రూ.75 లక్షలతో గ్రామాల్లో చేపడుతున్న సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం 60 లక్షలతో నూతన గ్రామ పంచా యతీలకు భవనాల నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ ప్రత్యేక నిధులు కేటాయించారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సక్రమమైన పద్ధతిలో ప్రజలకు చేరవేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమే అన్నారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పనులను వేగవంతం చేయడం జరుగుతుందన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి, చిట్యాల, టేకుమట్ల జెడ్పీటీసీలు సాగర్, పులి తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మడికొండ రవీందర్రావు, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల జీర్ణోద్ధరణకు కృషి : సీబీఐ మాజీ డైరెక్టర్ మన్నెం నాగేశ్వరరావు



నవతెలంగాణ-మంగపేట

మండలంలో దేవాదాయ ధర్మదాయశాఖ ఆధీనంలోని 25 దేవాలయాల జీర్ణోద్ధరణకు కృషి చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు సీబీఐ మాజీ డైరెక్టర్ మన్నెం నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం మండలంలోని నర్సాపురం బోరు గ్రామంలోని శ్రీసీతారామాంజనేయస్వామి ఆలయంలో ఆలయ ర్చకులు, కమిటీలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవాదాయ ధర్మదాయశాఖ పరిధిలోని ఆలయాలు చాలా వరకు దీప దూప నైవేద్యాలకు నోచడంలేదని ప్రభుత్వం, దేవాదాయ ధర్మదాయశాఖలు ఆలయాలలో మౌళిక సదుపాయాల కల్పనకు నడుంబింగించేలా అర్చకులు, కమిటీలతో కలిసి పని చేయనున్నట్లు తెలిపారు. ఇకపై మండలంలోని ఆలయాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు చేపట్టాల్సిన అభివద్ధి కార్యక్రమాల కోసం నూతన కమిటీని ఏర్పాటు చేసి పని చేయనున్నట్లు తెలిపారు. నూతన కమిటీ అధ్యక్షుడుగా నర్రా శ్రీధర్, ఉపాధ్యక్షుడుగా సిద్దంశెట్టి లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శిగా కోలగట్ల నరేష్ రెడ్డి, కోశాధికారిగా డో%శీ%గరి నగేష్, కార్యవర్గ సభ్యులుగా కొయ్యడ శివరామకష్ణయ్య, నందిగామ కష్టారావు, యర్రా శ్రీధర్ బాబు, పటోజు సత్యనారాయణచారి, చిట్యాల శ్రీనివాస్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

గొర్రెల పంపిణీలో నగదు బదిలీ చేపట్టాలి : జీఎంపీఎస్




నవతెలంగాణ-మహదేవపూర్

గొర్రెల పంపిణీలో నగదు బదిలీ చేపట్టాలని, పాత పద్ధతిలోనే గొర్ల పంపిణీ చేస్తామంటే గొల్ల కురుమల ఆగ్రహానికి గురికాక తప్పదని జీఎంపీఎస్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు చేపూరి ఓదెలు హెచ్చరించారు. సోమవారం మహాదేవపూర్ మండల ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మునుగోడు ఎన్నికల ముందు గొల్ల కురుమలందరికి నగదు బదిలీ ద్వారా గొర్ల పంపిణీ చేస్తామని చెప్పి ఎన్నికల అయిపోయిన తర్వాత పాత పద్ధతిలోనే పంపిణీ కొనసాగుతుందని నిర్ణయించడం సరికాదన్నారు. ఎన్నికల ముందు గొల్ల కురుమల అకౌంట్‌లను ఫ్రీజింగ్‌లో పెట్టారని ఎన్నికల వరకు నగదు బదిలీ కొనసాగుతుందని వాగ్దానం చేశారన్నారు. అధికార పార్టీ మాటలు నమ్మి గొల్ల కురుమలు 90 శాతం బీఆర్ఎస్‌కు ఓట్లు వేసి గెలిపిస్తే నేడు మోసగించారని ఆరోపించారు. మొదటి విడతలో అవినీతి భారీగా జరిగిందని, అక్రమాలు తావు లేకుండా రెండో విడత నగదు బదిలీ చేయాలని కోరారు. ఈ విషయంలో మంత్రులు స్పందించాలని కోరారు. లేదంటే గొల్ల కురుమలను చైతన్యం చేసి రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అక్కల బాపు యాదవ్ యాదవ సంఘం గౌరవ అధ్యక్షుడు కాట్రేవుల లచ్చన్న, రైతు స్వరాజ వేదిక జిల్లా అధ్యక్షుడు సమ్మయ్య, మాలభేరి రాష్ట్ర కన్వీనర్ పీక కిరణ్, జీఎంపీఎస్ నాయకులు బుర్రి కుమారస్వామి, పిడుగు కుమారస్వామి, హనుమల ఆశయ అక్కల స్వామి, ఈరవేణి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

కిక్కిరిసిన లక్నవరం పర్యాటక కేంద్రం

నవతెలంగాణ-గోవిందరావుపేట

కిక్కిరిసిన పర్యాటకులతో లక్నవరం పర్యాటక కేంద్రం సోమవారం కితకిటలాడింది. పండగ రోజు సెలవు దినం కావడంతో స్థానికులు, దూర ప్రాంతాల నుండి, ఇతర రాష్ట్రాల నుండి కూడా పర్యాటకులు భారీ స్థాయిలో లక్నవరానికి చేరుకొని సందడి చేశారు. బోటి షికారు కోసం పర్యాటకులు క్యూలైన్లలో వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. చిన్నపిల్లల కోసం ఏర్పాటు చేసిన వాహనాల రైడింగ్ పిల్లలను ఎంతగానో ఆకట్టుకుంది. మ్యాజిక్ చైర్ పర్యాటకులను అబ్బురపరిచింది. పర్యాటకుల వా హనాలతో లక్నవరం రహదారి పూర్తిగా దిగ్బంధనం అయింది. వాహనాలను క్రమబద్ధీకరించేందుకు స్థానిక పోలీసులు ఇబ్బందులకు గురయ్యారు. ఈ సందర్భంగా మేనేజర్ కిరణ్ మాట్లాడుతూ పండుగ సందడి కావడంతో పర్యాటకుల రద్దీ పెరిగిందని రద్దీకి తగ్గట్టుగా ఏర్పాట్లను చేస్తున్నామని తెలిపారు.





సింగరేణి కార్మికులు రక్షణ చర్యలు పాటించాలి

- కేటీకే ఓసి త్రీ ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్

నవతెలంగాణ-గణపురం

సింగరేణి కార్మికులు వ్యక్తిగత రక్షణ చర్యలు పాటించాలని కేటీకే ఓసి త్రీ ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం కేటీకే ఓసిత్రీ ప్రాజెక్టులో వ్యక్తిగత రక్షణ పక్షోత్సవాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గనిలో పని చేసే ప్రతి ఒక్కరు వ్యక్తిగత రక్షణ పాటించాలన్నారు. విధిగా రక్షణ పరికరాలు ధరిస్తూ ఉత్పత్తిలో ముందుండాలన్నారు. ఇంజనీర్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ మిషనరీ ఆపరేటర్స్ పనిచేయడంలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. భారీ వాహనాలు నడిచినప్పుడు తీసుకోవాల్సిన రక్షణ గురించి వివరించారు. వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ మాదాసు సుదర్శన్ మాట్లాడుతూ.. పక్షోత్సవాలు విజయవంతం చేయాలన్నారు. గ్రూప్ సేఫ్టీ ఆఫీసర్ కుమారస్వామి, షిఫ్ట్ ఇంచార్జ్ అనీష్, గ్యారేజ్ ఇంచార్జ్ రవి, వర్క్ మైన్ ఇన్స్పెక్టర్ సుదర్శన్. పాల్గొన్నారు.



ప్రజల సమస్యలను పరిష్కరించాలి

- జిల్లా ఎస్పీ జె సురేందర్ రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ జె సురేందర్ రెడ్డి అన్నారు. సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 17 మంది ఫిర్యాదిదారులు రాగా ఎస్పి బాధితుల సమస్యలను ఓపిగ్గా విని, చట్ట పరిధిలో త్వరితగతిన పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అలాగే పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకుంటే సమస్య పరిష్కారం అవుతుందని భరోసా కల్పించాలని సూచించారు. బాధితులకు వీలైనంత త్వరగా న్యాయం చేసేందుకు పోలీసు అధికారులు కషి చేయాలని సూచించారు.



32 మంది బైండోవర్ : తాహసిల్దార్

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పస్రా గ్రామానికి చెందిన 32మందిని అక్రమంగా గుడిసెలు వేస్తున్న కేసులో బైండోవర్ చేసినట్లు తహసిల్దార్ అల్లం రాజకుమార్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో రాజకుమార్ మీడియాతో మాట్లాడారు. మండలంలోని పసర గ్రామంలో 902, 906 సర్వే నెంబర్ల భూమిలో సోమవారం ఉదయం గుడిసెలు వేయడంతో భూమి సంబంధిత వ్యక్తుల ఫిర్యాదు మేరకు 32మందిని పసర ఎస్సై కరుణాకర్ రావు అదుపులోకి తీసుకుని తాసిల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేస్తున్నట్లు తెలిపారు. వారిలో సీపీఐ(ఎం) నాయకులు తీగల ఆదిరెడ్డి, పొదిళ్ల చిట్టిబాబుతోపాటు పలువురు మహిళలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



బయ్యక్కపేట సమ్మక్క ఆలయాన్ని ఐటీడీఏ పీవో అంకిత్ సందర్శన

నవతెలంగాణ -తాడ్వాయి

వచ్చే నెల ఫిబ్రవరి 1 నుండి 4 వరకు జరుగే మినీ మేడారం జాతర సందర్భంగా సోమవారం ఐటీడీఏ పీఓ అంకిత్ బయ్యక్కపేట సమ్మక్క వన ఆలయాన్ని సందర్శించి పరిశీలించారు. స్థానిక సర్పంచ్ గుర్రం రమా సమిరెడ్డి, బయ్యక్కపేట సమ్మక్క వన దేవత అయిన పూజారులతో కలిసి సందర్శించి అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పూజారులు స్థానిక సర్పంచ్ సమ్మక్క ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. పిఓ అంకిత్ స్పందించి ఎ ఆలయ అభివృద్ధికి కషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామపంచాయతీని సందర్శించారు. 19వ తేది నుండి కంటి వెలుగు కార్యక్రమాలు ప్రారంభిం పూర్తిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా వైద్యాధికారి, తాడ్వాయి మండల ప్రత్యేక అధికారి అల్లెం అప్పయ్య, ఏపీవో వసంతరావు, డిపిఓ వెంకయ్య, పూజారులు, స్థానికులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



పొదుపుతో ఆర్థిక ప్రయోజనాలు : మ్యాక్ సొసైటీ


నవతెలంగాణ-హన్మకొండ చౌరస్తా


హన్మకొండ సహకార అధికారి కార్యాలయం ద్వారా శ్రీఅభయాంజనేయ స్వామి మ్యూచువల్లి ఏయిడెడ్ కోఆపరేటివ్ అండ్ క్రెడిట్ సొసైటీ(మ్యాక్) రిజిస్ట్రేషన్ పొందిందదని, సొసైటీలో పొదుపుతో సభ్యులు ఆర్థిక ప్రయోజనాలు పొందుతారని హన్మకొండ సహకార పరపతి కార్యాలయ రిజిస్ట్రార్ జగన్‌మోహన్‌రావ్ అన్నారు. ఆదివారం సొసైటీ జనరల్ బాడీ సమావేశం సొసైటీ అధ్యక్షుడు పెర్కారి శ్రీధర్‌రావు స్వగృహంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ పరస్పర సహాయక సహకార సంఘాల చట్టం -1995 ప్రకారం మ్యాక్‌సొసైటీ రిజిస్ట్రేషన్ అయ్యిందన్నారు. ప్రతి నెల పొదుపు ద్వారా సంస్థకు, వ్యక్తిగత ప్రయోజనాలు చేకూరుతాయని అన్నారు. గ్రూపు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. ఏటా ఆడిట్ నివేదికను జిల్లా సమహకార అధికారి కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుందన్నారు. పొదుపు సంఘాల ఏర్పాటుతో అన్ని రంగాల వారు, కాలనీల వారు పొదుపు డబ్బుతో వ్యక్తిగత అవసారాలు తీర్చుకోవచ్చుని, బ్యాంకులపై ఆధారపడకుండా స్వయం సమృద్ధి సాధించొచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ అభయాంజనేయ మ్యాక్ సొసైటీ అధ్యక్షులు పేర్కారి శ్రీధర్‌రావు, జనరల్ సెక్రటరీ ఓమ ప్రకాష్, వైస్ ప్రెసిడెంట్ చింతం రవీందర్, ట్రెజరర్ మాధవపెద్ది రమేష్‌రెడ్డి, ఈసీ మెంబర్లు పొలాడి మురళీధర్‌రావు, కత్తుల రమేష్, ఎరబాటి ప్రవీణ్‌కుమార్, తుమ్మ పిచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

ఆర్థిక ఇబ్బందులతో ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన మండలంలోని ఇస్సిపేట గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై శ్రీధర్ సోమవారం తెలిపిన వివరాల ప్రకారం ఇస్సిపేట గ్రామానికి చెందిన పోశాల రవిందర్(52) గీతాకార్మికుడు తనకున్న రెండెకరాల వ్యవసాయ భూమిలో పంట సాగుచేయడానికి గత నాలుగు సంవత్సరాల క్రితం వ్యవసాయ బావి తవ్వించి పంట సాగుచేశాడు. ఇదే సమయంలో పెద్ద కూతురు పెళ్లి చేసిన సమయంలో పది లక్షల వరకు అప్పు చేశాడు. గత రెండు సంవత్సరాల నుండి తన భూమిలో వేసిన పత్తి పంట పండక దిగుబడి రాక పోవడంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలని మనోవేదనకు గురౌతు బాధపడుతుండేవాడు. ఇంట్లో ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో తరుచు గొడవలు జరిగుతుండగా ఆ గొడవలు మనస్సులో పెట్టుకొని తీవ్ర మనస్తాపానికి గురై శనివారం రాత్రి వ్యవసాయ బావి వద్ద పెరడుకు నీళ్లు పెట్టి వస్తానని కుటుంబ సభ్యులకు చెప్పి తన భూమి పక్కన గాజులకుంట చెరువులోని బొమ్మిడి చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య గాజుల వనజ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీధర్ తెలిపారు.







అక్రమ బండరాళ్ల రవాణాపై చర్యలేవీ ?

నవతెలంగాణ-మల్హర్‌రావు

సహజ సంపదైన బెండడు, బండరాళ్లను చెక్ డ్యామ్ నిర్మాణం చేపట్టిన గుత్తేదారు అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా తరలిస్తున్నా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోని పరిస్థితి నెలకొంది. సహజ సంపదను కాపాడాల్సిన రెవెన్యూ, ఫారెస్ట్, మైనింగ్, పోలీస్ అధికారులు సైతం మౌనం పాటించడంలో ఆంతర్యమేంటని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే గుత్తేదారు 50 ట్రాక్టర్ల బెండడు, బండరాళ్ళను కొయ్యూర్-మల్లారం ప్రధాన రహదారి పక్కన తవ్వకాలు చేపట్టి మానేరు వద్ద డంపింగ్ చేశాడని పేర్కొంటున్నారు. అధికారులకు చిత్తశుద్ధి ఉంటే డంపింగ్ చేసిన బండరాళ్లను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఫారెస్ట్ నుంచి టిప్పర్లు, ట్రాక్టర్లు వెళ్ళేందుకు ఫారెస్ట్ అధికారులు అనుమతులు ఇవ్వకుండా టెంచ్ కొడితే అక్రమ మట్టి, బెండడు,రాళ్ళ రవాణాను అరికట్టొచ్చని పలువురు పేర్కొంటున్నారు. అటవీప్రాంతంలో ప్రధాన రహదారి పక్కన బెండడు, బండరాళ్లను ట్రాక్టర్ల ద్వారా రిజర్వ్ ఫారెస్ట్ నుంచి చిన్న ఓదాల- మల్లారం మానేరుపై నిర్మిస్తున్న చెక్ డ్యామ్ నిర్మాణానికి కాంట్రాక్టర్ తరలిస్తూ లక్షలు గడించేందుకు పన్నాగం పన్నినట్టు ఆరోపణలొస్తున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



వ్యవసాయాన్ని నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వాలు

- రైతుస్వరాజ్యవేదిక జిల్లా కన్వీనర్ కర్నాటకపు సమ్మయ్య

నవతెలంగాణ-మహదేవపూర్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయాన్ని నిర్వీర్యం చేస్తూ రైతులను కూలీలుగా మార్చే ప్రయత్నం చేస్తున్నాయని రైతు స్వరాజ్యవేదిక జిల్లా కన్వీనర్ కర్నాటకపు సమ్మయ్య విమర్శించారు. సోమవారం మహదేవపూర్ మండల కేంద్రంలో రైతు ఆత్మహత్యలు-నివారణ చర్యలు అనే అంశంపై ప్రజాసంఘాల, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సుమారు 7000మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఈ ఆత్మహత్యలకు ప్రభుత్వాలే కారణమన్నారు. అతివృష్టి అనావృష్టి ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట దిగుబడి రాక, వచ్చిన పంటలకు సరైన గిట్టుబాటు ధర కల్పించకపోవడంతో పెట్టిన పెట్టుబడి రాక అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి నెలకొందన్నారు. మాలభేరి రాష్ట్ర కన్వీనర్ పీక కిరణ్ మాట్లాడుతూ.. రైతు ఆత్మహత్యల నివారణకు పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ స్వామినాథన్ కమీషన్ సిఫారసులు అమలు చేయాలన్నారు. రైతు రుణ విముక్తి చట్టం కూడా తీసుకురావాలన్నారు. నిజామాబాద్ జిల్లా కోటగిరిలో దళిత టీచర్, మల్లికార్జునపై ఆరెస్సెస్, విశ్వహిందూ పరిషత్, భజరంగదళ్‌కు చెందిన మతవాదులు దాడి చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యకమంలో, గొర్ల పెంపకందారుల సంఘం, జిల్లా అధ్యక్షుడు సేపూరి ఓదెలు, మాలభేరి రాష్ట్ర కన్వీనర్, పీక కిరణ్, యువై ఎఫ్ జిల్లా అధ్యక్షుడు అక్కల బాపు, బుర్రి కుమారస్వామి, పిడుగు కుమార స్వామి, ఈరవేని ఐలయ్య, పిడుగు చిన్నన్న, తదితరులు పాల్గొన్నారు.



మోడల్ పాఠశాల ప్రాంతంలో దహణ సంస్కారాలు నిలిపివేయాలి : కాంగ్రెస్

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని మోడల్ పాఠశాల, కళాశాలల సమీపంలో దహన సంస్కారాలు నిలిపివేయాలని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు రేపాక రాజేందర్ డిమాండ్ చేశారు. సోమవారం తహసిల్దార్ సాయిని సతీష్ కుమార్‌కు వినతిపత్రం అందజేసి ఆయన మాట్లాడారు. మండల కేంద్రంలోని కోటగుళ్ల సమీపంలో రూ.10లక్షలకు పైగా నిధులు కేటాయించి స్మశాన వాటిక నిర్మించినప్పటికీ మరో రెండు చోట్ల దహణ సంస్కారాలు చేస్తున్నారన్నారు. మోడల్ పాఠశాల సమీపంలో మధ్యాహ్నం వేల దహణ సంస్కారాలు చేయడం వల్ల విద్యార్థులతోపాటు కస్తూర్బా గాంధీ, మోడల్ వసతి గృహం, బీసీ వసతి గృహ విద్యార్థులు సుమారు 1500 మంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కోటగుళ్ళ సమీపంలో నిర్మించిన స్మశాన వాటికను మరింత అభివృద్ధి చేసి అక్కడే దహన సంస్కారాలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. గణపసముద్రం కట్ట వెంట కూడా దహన సంస్కారాలు చేసి గోరీలు నిర్మిస్తున్నారని, అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఓరుగంటి కష్ణ గౌడ్, మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, వార్డు సభ్యులు గంధం ఓదాకర్ పూజారి శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



జీఓ-317 బాధితులకు న్యాయం చేయాలి

- ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు ఏళ్ల మదుసూదన్

నవతెలంగాణ-ములుగు

బదిలీల్లో జీఓ-317 బాధితులకు న్యాయం చేయాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్ డిమాండ్ చేశారు. ఏటూరునాగారం మండల కేంద్రంలో మండల శాఖ అధ్యక్షుడు మంచర్లటవి వీరభద్రం అధ్యక్షతన సోమవారం జరిగిన మండల స్థాయి అత్యవసర సమావేశంలో మధుసూదన్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం టీచర్లకు బదిలీలు, పదోన్నతులకు ఆదేశించడం హర్షణీయమని అన్నారు. 317 జీఓ బాధిత ఉపాధ్యాయులకు వారి అప్పీళ్ల ను పరిష్కరించి వారి స్థానిక జిల్లాలో సర్దుబాటు చేసేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. జిల్లాలోని అన్ని ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ 3డీఎలను ప్రకటించి ,సప్లిమెంటరీ బిల్లు లను, పిఆర్‌సి ఏరియర్స్ విడుదల చేయాలన్నారు. పీఆర్సీ- 2020 అనుబంధ ఉత్తర్వులను విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం మండల శాఖ ప్రధాన కార్యదర్శి వాంకుడొత్ రాంబాబు, జిల్లా బాధ్యులు ఉట్నూరి రాంబాబు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పండుగలు, సాంస్కృతిక కార్యక్రమాలకు పెద్దపీట : ఎమ్మెల్యే గండ్ర



నవతెలంగాణ-చిట్యాల

తెలంగాణ సాంప్రదాయ పండుగలకు సాంస్కృతిక కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నదని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని గుంటూరు పల్లి గ్రామంలో కళాకారులతో సంక్రాంతి సంబరాల కార్యక్రమాన్ని సర్పంచ్ పువ్వాటి రాణి వెంకటేశ్వర్లు ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతితో కలిసి ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాకే కళాకారులకు ప్రత్యేక స్థానం కల్పించామన్నారు. అనంతరం సినీ గేయ రచయిత మెట్టపల్లి సురేందర్, జబర్దస్త్ రచ్చ రవి కళాకారులతో చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి, జెడ్పీటీసీ గొర్రె సాగర్, బీఆర్ఎస్ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కామిడి రత్నాకర్ రెడ్డి, కోఆప్షన్ ఎండి రాజ మహమ్మద్, నాయకులు పాల్గొన్నారు.

సరస్వతి, క్రీడలకు నిలయాలుగా పేరు పొందాలి : మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మంథని ప్రాంతమంటే రౌడీయిజం, గుండాయిజం, హత్యలకు నిలయాలు కాకూడదని, చదువుల తల్లీ సరస్వతి, క్రీడలకు నిలయాలుగా పెరు పొందాలని జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకుని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు స్మారకార్థం కాగ్రెస్ ఆధ్వర్యంలో మంథని నియోజకవర్గస్థాయి శ్రీపాద క్రికెట్ టోర్నమెంట్ వారం రోజుల క్రితం ప్రారంభించారు. పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. మొదటి బహుమతి రూ.లక్ష, ద్వితీయ బహుమతి రూ. 50వేలతోపాటు ట్రోఫీలు అందజేశారు. ముందుగా శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులను వెలికి తీయడమే తమ లక్ష్యమన్నారు. హైదరాబాద్ తరహాలో మంథని ప్రాంతంలో క్రికెట్ కోచింగ్ క్యాంపు త్వరలో ఏర్పాటు చేయబోతున్నట్టు తెలిపారు. నాలుగు సంవత్సరాల తరువాత మంజూరైన ఎమ్మెల్యే నిధుల నుంచి మైదానంలో క్రీడాకారుల వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు రూ.10 లక్షలు కేటాయించినట్టు తెలిపారు. మార్చిలోపు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.



వైభవంగా బోనాలు

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన తాడిచెర్ల లక్ష్మీనగర్ లోని లక్ష్మీదేవరా ఆలయంలో ముదిరాజ్‌ల లక్ష్మీదేవి బోనాల జాతర ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంథని బోయినిపేట, గుంజపడుగులో భూలక్ష్మీ దేవి, లక్ష్మీ దేవరా బోనాల జాతర నిర్వహించారు. మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. యావత్ తెలంగాణ, మంథని నియోజకవర్గ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ముదిరాజ్ సంఘం నాయకులు ఆకుల రాజయ్య గోస్కుల సమ్మయ్య, ఆకుల నారాయణ, బోనగిరి శంకర్, కారుపాకల మొగిలి, ముద్రవేని కిష్టయ్య చొప్పరి రాజు, కుంట సదానందం, బోనగిరి ఓదేలు, ఆకుల సదానందం, చొప్పరి రాజయ్య పాల్గొన్నారు.

మన ఊరు-మన ఆటలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని రాపల్లి కోట గ్రామంలో సంక్రాంతి సందర్భంగా మన ఊరు-మన ఆటలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కబడ్డీ, క్రికెట్, ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఆటలు, పాటల పోటీలు టీం ఆర్గనైజరు కాట్రేవుల నవీన్, అట్టం అఖిల్ నిర్వహించారు. ముగ్గుల పోటీల న్యాయ నిర్ణయాధికారులుగా ప్రైమరీ స్కూల్ హెచ్ఎం చల్ల మొండయ్య, కాటారం కస్తూర్బా హాస్టల్ స్పెషల్ ఆఫీసర్ సల్ల సునిత వ్యవహరించారు. అనంతరం విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. సర్పంచ్



రాజక్క సమ్మయ్య, ఉపసర్పంచ్ బట్టి శ్రీశైలం యాదవ్, మహదేవపూర్ క్లబ్ అధ్యక్షులు కాట్రేవుల లచ్చయ్య యాదవ్, ఉపాధ్యాయులు బట్టి తిరుపతి, యూత్ ఆర్గనైజర్లు నవీన్ అఖిల్ పాల్గొన్నారు.

మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా మహదేవపూర్ లోని శివాలయంలో జెడ్పీటీసీ గుడాల అరుణ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహిళా బృందం



పంచ కళ్యాణాలు జరిపించారు. స్థానికులే కాకుండా దూర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.

సంబురంగా సంక్రాంతి పర్వదినం

మంగపేట : మకర సంక్రాంతి పర్విదినాన్ని మండల ప్రజలు ఆదివారం సంబురంగా జరుపుకున్నారు. శనివారం బోగితో ఆరంభమైన సంక్రాంతి పండుగ సోమవారం కనుమతో ముగిసింది. రైతుల జీవితాల్లో సంక్రాంతితో సరికొత్త కాంతి నిండాలని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. మండలంలోని మల్లూరు గ్రామంలో శ్రీహేమాచల లక్ష్మీ నసింహాస్వామికి ప్రవరా వరపూజ, మినీ జాతర అంగరంగ వైభవంగా నిర్వహించారు. అకినేపెల్లి మల్లారంలో వికాస్ అగ్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో



రైతులు మకర సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాసిరెడ్డి సాంబశివరెడ్డి మాట్లాడుతూ... కంప్యూటర్ యుగంలో సైతం పల్లెల్లో సంక్రాంతి పండుగ స్మృతులైన గంగిరెద్దుల ఆటలు, హరిదాసు కీర్తనలు, మహిళల రంగవల్లులు, చిన్నారుల పతంగుల ఆటలు తదితర సాంప్రదాయాలు నేటికీ పల్లెల్లో కొనసాగడం ఆనందంగా ఉందన్నారు. వికాస్ అగ్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పది సంవత్సరాలుగా సంక్రాంతి వేడుకలను నిర్వహించటం ఆనవాయితీగా వస్తుందన్నారు. సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన సాంబశివరెడ్డి దంపతులు గోపూజ నిర్వహించి దాన్యం, నూతన వస్త్రాలు అందజేశారు. వికాస్ అగ్రి ఫౌండేషన్ సిబ్బంది చెట్టుపల్లి తిరుపతిరావు, జడ్డి పూర్ణ ప్రసాద్, శేషారెడ్డి, నరేందర్ రెడ్డి, నవ్య ప్రసన్న, గోపయ్య రైతులు పాల్గొన్నారు.

ములుగు బిఆర్ఎస్ ఎమ్మెల్యే టికెట్ బరిలో పాయం !

- ఉపాధ్యాయ సంఘాల ప్రయత్నం

నవతెలంగాణ -తాడ్వాయి

బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ అభ్యర్థిగా పాయం మానేశ్వరరావు ముమ్మర ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడిగా కొనసాగుతున్న పాయం మానేశ్వరరావు ములుగు నుండి బరిలో దింపేందుకు రాష్ట్ర నాయకత్వం ముమ్మర ప్రయత్నాలు చేపడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ నేపథ్యంలో సోమవారం హైదరాబాద్ లోని నారాయణగూడ పీఆర్టీయూ సంఘం భవనంలో రాష్ట్ర అధ్యక్షులు పింగిళి శ్రీపాల్ రెడ్డి, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ బీరెల్లి కమలాకర్ రావును కలిసి స్థానిక సమస్యలు, ములుగు నియోజకవర్గ తదితర అంశాలపై చర్చించారు. గత రెండు రోజుల క్రితం ఖమ్మం జిల్లా పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగ కాంతారావును కలిసి మాట్లాడారు. కాంతారావు సుముఖంగా ఉన్నట్లు తెలిసింది. పాయం మానేశ్వరావు తాడ్వాయి మండలం కన్నెపల్లి గ్రామానికి చెందిన వాసి. చాలా సంవత్సరాల నుండి ప్రభుత్వ ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ, పీఆర్‌టీయూలో రాష్ట్ర బాధ్యతలు నిర్వహిస్తూ, ఉపాధ్యా



యులు, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. విద్యార్థులతో, విద్యార్థుల తల్లిదండ్రులతో సత్సంబంధాలు కలిగిన వ్యక్తిగా గుర్తింపు పొందినారు. ములుగు ఏజెన్సీలో మంచి సంబంధాలు కలిగి ఉండడంతో బిఆర్ఎస్ అధిష్టానం కూడా ఆలోచిస్తున్నట్లు సమాచారం. కేటీఆర్‌ను కలవడానికి వెళ్లగా కేటీఆర్ ఆస్ట్రేలియా టూర్ లో ఉన్నట్లు సమాచారం. బీఆర్ఎస్‌లో ప్రభుత్వ విప్ రేగ కాంతారావు, ములుగు జిల్లా అధ్యక్షులు జగదీష్ ఆశీస్సులు ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. గతంలో 1994 లో కూడా బీఆర్ఎస్ టికెట్ కోసం ప్రయత్నం చేశారు. ఏది ఏమైనా ఈసారి ములుగు బీఆర్ఎస్ టికెట్ బరిలో కృషి చేస్తూ ముందుకు వెళ్తున్నారని పలువురు పేర్కొంటున్నారు.



చిట్యాల సర్పంచ్‌గా పూర్ణచంద్రరావు కొనసాగింపు

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల సర్పంచ్‌గా ఇరుకులపాటి పూర్ణ చంద్రరావును తిరిగి కొనసాగిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా ఆదేశాలు జారీ చేశారు. గతంలో పలు అవినీతి అక్రమాలకు పాల్పడ్డాడని ఆరు నెలలపాటు సర్పంచ్‌ను తొలగించారు. అనంతరం ఆకుల రవీందర్‌ను ఆరు నెలలు ఇన్చార్జి సర్పంచ్‌గా కొనసాగాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఆరు నెలలు పూర్తి కావడంతో తిరిగి గతంలో ఇన్చార్జి సర్పంచ్‌గా కొనసాగిన పూర్ణచంద్రరావును తిరిగి సర్పంచ్‌గా నియమిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఈనెల 7న ఉత్తర్వులు జారీ చేశారు. సోమవారం జారిపత్రాన్ని ఎంపీడీవో రామయ్య కార్యదర్శి ద్వారా సర్పంచ్‌కు అందజేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అబివృద్ధి కోసం పాటుపడతానని తెలిపారు.

తక్షణ సాయంగా రూ.50వేలు అందించాలి : కేజీకేఎస్

నవతెలంగాణ - ములుగు

కల్లు గీత కార్మికులకు ప్రతి సంవత్సరం నవంబర్, డిసెంబర్ జనవరిలో పొద్దాటి కల్లు అధికంగా పారుతుందని, కానీ వాతావరణంలో ఏర్పడ్డ మార్పుల వల ఈ సంవత్సరం పొద్దాటి కల్లు రావడం ఆశాజనకంగా లేదని, గీతకార్మిక కుటుంబాల పోషణ దయనీయంగా ఉందని, జాతీయ విపత్తు కింద పరిగణించి వారికి తక్షణ సహాయంగా ఒక్కో కుటుంబానికి రూ.50వేలు అందించాలని కేజీకేఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు గుండెబోయిన రవి గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. పంటల బీమా లాగా తాటి ఈత చెట్లకు వాతావరణ బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా



అధ్యక్షులు పులి చిన్న నర్సయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు గుండెబోయిన బిక్షపతి గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు శ్రీహరి గౌడ్, జగదీష్ గౌడ్, కనకయ్య గౌడ్, రవీందర్ గౌడ్, రాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా కనుమ పండుగ

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో సోమవారం కనుమ పండుగను మాజి సర్పంచ్ మెంగాని మాధవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ పారిశుధ్య మహిళా సిబ్బంది పాల్గొన్నారు..

108 వాహనంలో ప్రసవం.. తల్లీబిడ్డ క్షేమం

నవతెలంగాణ-గణపురం



మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన తాళ్లపల్లి అనిత సోమవారం 108 వాహనంలోనే పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. అనితకు పురిటి నొప్పులు రావడంతో గ్రామస్తులు 108 వాహనంకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. హుటాహుటిన 108 వాహనం కొండాపురం చేరుకొని అనితను వాహనంలో ఎక్కించుకొని ములుగు సామాజిక ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మగబిడ్డకు జన్మనిచ్చింది. అనితకు టెక్నీషి యన్ సురేష్, డ్రైవర్ రసీదులు వైద్య సేవలు చేసి ఆసుపత్రిలో అడ్మిట్ చేశారు. ప్రస్తుతం తల్లీబిడ్డలు క్షేమంగా ఉన్నట్లు వారు తెలిపారు.



ఇస్సిపేటకు ప్రథమ బహుమతి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

పరకాలలో శ్రీ షిరిడి సాయి బాబా సత్సంగ్ మందిర్ వారు ఆదివారం నిర్వహించిన19 వ వార్షికోత్సవ భజన పోటీలలో మండలంలోని ఇస్సిపేట గ్రామానికి చెందిన శ్రీ రామాంజనేయ భజన మండలి ప్రథమ బహుమతి సాధించినట్లు భజన మండలి అధ్యక్షప్రధాన కార్యదర్శులు యార జనార్దన్, యార లింగమూర్తి సోమవారం తెలిపారు. మెమోంటోతో పాటు రూ.15,116 అందుకున్న ట్లు బృందం అధ్యక్షప్రధాన కార్యదర్శులు తెలిపారు.

మత్స్య పారిశ్రామిక సహకార సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



మండలకేంద్రంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం గ్రామ కమిటీ ఎన్నికను సోమవారం ఎన్నికల అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మొగుళ్ళపల్లి గ్రామ అధ్యక్షుడిగా మండలకేంద్రానికి చెందిన రావిశెట్టి రమేష్, ఉపాధ్యక్షుడిగా దేవునూరి సాంబయ్య, కార్యదర్శిగా చెక్క సాంబయ్య, కార్యవర్గ సభ్యులుగా నీరటి మహేందర్, వనం తిరుపతి, బోళ్ల సాంబమూర్తి, చెక్క బాపురావు, దేవునూరి కుమార్, దేవునూరి నరేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి శ్రీనివాస్ తెలిపారు

విజయవంతం చేయాలి

నవతెలంగాణ-గణపురం

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బోనాల రాజమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 24న వరంగల్ అర్బన్ జిల్లా ఆరవ మహాసభలు నిర్వహిస్తున్నామని ఈ మహాసభలకు ప్రతి ఒక్కరు హాజరు కావాలన్నారు.

కోళ్లపందాల స్థావరంపై పోలీసుల దాడులు

- అదుపులోకి 17మంది..
- రూ.20600, 10 కోళ్లు, 5 కత్తులు స్వాధీనం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని ఎనకపల్లి-అంబటిపల్లి గ్రామ అటవీ ప్రాంతంలో కోళ్ల పందాల స్థావరంపై దాడి చేసి 17మందిని అదుపులోకి తీసుకున్నట్టు మహదేవ్‌పూర్ సీఐ టి కిరణ్, ఎస్ఐ రాజ్ కుమార్ సోమవారం తెలిపారు. నిందితులనుంచి రూ.20600, 10 కోళ్ళు, 5 కత్తులు స్వాధీనం చేసుకుని 17 మంది పై కేసు నమోదు చేసినట్టు చెప్పారు. పట్టుబడిన కోడిపుంజులను వేలం వేసినట్టు తెలిపారు. కానిస్టేబుల్స్ కిషన్, తిరుపతి పాల్గొన్నారు.



గిరిజన బిడ్డలు.. క్రీడా రత్నాలు

నవతెలంగాణ -మహాముత్తారం

అటవీ గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో ప్రతిభ వెలికి తీయడానికి క్రీడలు పెద్దపల్లి నిర్వహిస్తున్నామని సర్పంచ్ కొర్ర వినోద, నిర్వాకులు తెలిపారు. సోమవారం పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి వాలీబాల్ టోర్న మెంట్‌ను వారు ప్రారంభించి మాట్లాడారు. కనుమరుగైపోతున్న వాలీబాల్ క్రీడను ప్రోత్సహించడమే కాకుండా గిరిజన మాణిక్యాలను గుర్తించి వారికి అండగా పుట్ట మధు ఉంటారని అన్నారు. టోర్నమెంట్‌లో 40 టీములు పాల్గొంటున్నాయని, విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రదానం చేస్తామని అన్నారు.



కంటి వెలుగుపై కళాజాత ప్రదర్శనలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్‌లో సర్పంచ్ శ్రీపతిబాపు ఆధ్వర్యంలో సోమవారం కంటి వెలుగు పై జానపద కళాకారులు బల్లి సురేందర్ బృందం కళాజాత నిర్వహించారు. ఈ నెల 18 నుండి తెలంగాణ కంటి వెలుగు రెండవ దఫా ప్రారంభం కానుందని సర్పంచ్ తెలిపారు. అంధత్వం లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా కంటి వెలుగును రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. గ్రామంలో 38 రోజులపాటు జరిగే ఐ స్క్రీనింగ్ మెడికల్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అంధత్వ రహిత గ్రామంగా మహాదేవపూర్‌ను తీర్చిదిద్దుకోవాలన్నారు. కంటి చూపు సమస్య లేని గ్రామం కావాలని ఆశిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఉస్మాన్ ఖాన్, నాయకులు కారెంగుల బాపురావు, గడ్డం స్వామి, అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-చిట్యాల

మండల కేంద్రానికి చెందిన గంగాధర రాజు (లడ్డు) మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని తోటి మిత్రులు, ప్రజాప్రతినిధులు కలిసి పరామర్శించి మృతుడి సోదరుడు గంగాధర్ గణేష్‌కు రూ.17,500 ఆర్థిక సాయం అందించారు. ఎంపీటీసీ కట్కూరి పద్మా నరేందర్, బీజేపీ మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్‌గౌడ్, పెరుమాండ్ల రాజు, బుర్ర సాంబశివుడు, బైరం రామకృష్ణ, బుర్ర నాగరాజు తాటిపల్లి శ్రీనివాస్, నేపాలి రాకేష్ మహేందర్, రాజు, ఎండీ సాజిద్, వెల్దండి సత్యం, ఉయ్యాల రమేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండల కేంద్రంలోని రాజరాజేశ్వర ఉన్నత పాఠశాల ఆవరణలో 2008-09 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు సోమవారం అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. నాటి గురువులు ప్రధానోపాధ్యాయులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు తిరుపతాచార్యులు, తిరుపతి, అక్బర్, శోభ, నరసింహా చారి, రఫీ, వీరన్న, శ్రీనివాస్, సుజాతను మెమెంటో శాలువాలతో ఘనంగా సన్మానించారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఉద్యమకారుడు గజ్జి మల్లికార్జున్ కుటుంబానికి బీఆర్ఎస్ బీసీ సెల్ ములుగు జిల్లా అధ్యక్షులు రాసమల్ల సురేందర్ సోమవారం పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ జెడ్పీ చైర్మన్, జిల్లా అధ్యక్షులు కుసుమ జగదీష్ ఆదేశానుసారం మల్లికార్జున్ కుటుంబానికి 50 కేజీల బియ్యం, రూ.5వేల ఆర్థికసాయం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వపరంగా పార్టీ పరంగా మల్లికార్జున్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక





భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి : అరూరి



నవతెలంగాణ-పర్వతగిరి

ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. మండలం గోపనపల్లిలో సోమవారం దూడేల మల్లికార్జున స్వామిని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లూనావత్ కమల, జెడ్పీటీసీ బానోతు సింగులాల్, గ్రామ సర్పంచ్ పంజా మహేష్,ఎంపీటీసీ సూర రమేష్,ఆలయ కమిటీ చైర్మన్ బెల్లం బాలరాజు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడికి పూర్వ విద్యార్థుల చేయూత



నవతెలంగాణ-శాయంపేట

తమతోపాటు చదువు కున్న చిన్ననాటి స్నేహితుడి తండ్రి అకాల మరణం చెందగా పూర్వ విద్యార్థులందరూ రూ. 25 వేల నగదు అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. చిన్నకోడెపాక గ్రామానికి చెందిన కునూరు రాజేందర్ తండ్రి శ్రీనివాస్ అనారోగ్యంతో మృతిచెందగా 1998 - 99 కొప్పుల జెడ్పిఎస్ఎస్‌లో పదవ తరగతి చదువుకున్న చిన్ననాటి మిత్రులందరూ విషయం తెలుసుకొని రూ.25 వేలు అందజేశారు. సోమవారం బాధిత కుటుంబాన్ని సందర్శించి శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు తోటి మిత్రుడు రాజేందర్ కు 25వేల నగదు అందించారు.

క్రీడలు మానసికోల్లాసానికి దోహదం

కాంగ్రెస్ ఇంచార్జీ ఇనగాల వెంకట్రాంరెడ్డి



నవతెలంగాణ-ఆత్మకూర్

క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గ ఇంచార్జి ఇనగాల వెంకట్రాంరెడ్డి పేర్కొన్నారు.సంక్రాంతి పండుగ పురస్కరించుకుని మండల కేంద్రంలో ప్రతి ఏటా నిర్వహిస్తున్న ఇనగాల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటలపోటీల ముగింపు సమావేశానికి ఆదివారం ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులకు పారితోషికం,బహుమతులు అందజేశారు. అంతకు ముందు సభాస్థలికి విచ్చేసిన వెంకట్రాంరెడ్డి కి పార్టీ నాయకులు, యువకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇనగాల మాట్లాడుతూ క్రీడలతో ఆరోగ్యం మెరుగుపడుతు స్నేహాన్ని పెంపొందిస్తాయని అన్నారు.ఇనగాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇకముందు కూడా ప్రతిఏటా ఘనంగా క్రీడ వేడుకలు నిర్వహిస్తామని అన్నారు.అనంతరం గ్రామంలో పరామర్శలకు, కార్యక్రమాలు హాజరై ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గీసుగొండ ఎంపీపీ భీమగాని సౌజన్య, ఆత్మకూర్ మండల అధ్యక్షులు కమలాపూరం రమేష్, గీసుగొండ అధ్యక్షులు తుమ్మనపల్లి, శ్రీనివాస్,పాక్స్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రజనీకర్ రెడ్డి, ఓబీసీ జిల్లా కోఆర్డినేటర్ చిమ్మని దేవరాజు, పరకాల ఓబీసీ కన్వీనర్ బయ్య తిరుపతి,ఎంపీటీసీ కాయిత బిక్షపతి, ఎలగొండ ప్రవీణ్, పాక్స్ డైరెక్టర్ రేవూరి జయపాల్ రెడ్డి,వార్డు సభ్యులు కాడబోయిన రవి,అంజలి రమేష్,మణికంఠ తదితర నాయకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ఉద్యమించాలి

నవతెలంగాణ-శాయంపేట

ఆరె కులస్తుల సమస్యల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని ఆరె సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వజీరు కిషన్ రావు పిలుపునిచ్చారు. మండలంలోని కొత్తగట్టు సింగారం గ్రామంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆరే సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ను సోమవారం ఆయన పాల్గొని ఆవిష్కరించారు. మండల పరిధిలోని గ్రామాల ఆరె కులస్తులకు క్యాలెండర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దుర్నాల రాజు, జిల్లా ముఖ్య సలహాదారు లింగమూర్తి, నాయకులు మనోహర్, రామేశ్వరరావు, భాస్కర్, చంద్రరావు, పాపారావు పాల్గొన్నారు.

కంటివెలుగును విజయవంతం చేయాలి

వీసీలో వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు



నవతెలంగాణ-సుబేదారి

కంటి వెలుగు శిబిరాలను విజయవంతంగా అమలు చేయాలని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. సోమవారం మంత్రి హరీష్ రావు ఖమ్మం కలెక్టర్ కార్యాలయం నుంచి,రాష్ట్ర సీఎస్ శాంతికుమారి, డీజీపి అంజనీకుమార్, వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ రిజ్వి, కమిషనర్ శ్వేత లు, హైదరాబాద్ బీఆర్కె భవన్ నుంచి కంటి వెలుగు క్యాంపుల నిర్వహణ పట్ల తీసుకోవాల్సిన చర్యలపై అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని, ఇది చాలా సున్నితమైన కార్యక్రమం, దీని పకడ్బందీగా అమలు చేయాలని మంత్రి సూచించారు. కంటి వెలుగు క్యాంపుల నిర్వహణ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు వారు తగిన భద్రత కల్పించాలని మంత్రి కోరారు.

జనవరి 18న ఖమ్మంలో సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారని, జిల్లాలలో జనవరి 19 ఉదయం 9 గంటలకు మంత్రులు ఎమ్మెల్యేలు శాసనమండలి సభ్యులు,జడ్పీ చైర్మన్లు జెడ్పిటిసి ఎంపిటిసి సర్పంచులు వారి పరిధిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. జిల్లాలో కలెక్టర్, డిఎంహెచ్ఓ వాట్సాప్ ద్వారా ప్రతి బందం సకాలంలో క్యాంపులు ప్రారంభించేలా పర్యవేక్షణ చేయాలని జిల్లాలో ఉన్న వైద్య బందాలు సమీప పట్టణాలు, మండల హెడ్‌క్వార్టర్‌లో నైట్‌హాల్ట్ చేసేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని, ఉదయం 8.45 వరకు తప్పనిసరిగా బృందాల సభ్యులు క్యాంపు లోకేషన్ చేరుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. కంటి వెలుగు క్యాంపులు విజయవంతం అయ్యేందుకు పంచాయతీ కార్యదర్శుల, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఆర్‌పిలు, వీఓఏలను భాగస్వామ్యం చేయాలని, క్యాంపు నిర్వహణ ముందస్తు సమాచారం ప్రజలకు తెలియజేసి ప్రతి ఇంటికి ఆహ్వాన పత్రిక అందించాలని, ప్రజలు ఉదయం, మధ్యాహ్న సమయాల్లో వచ్చే విధంగా షెడ్యూల్ చేయాలని మంత్రి సూచించారు.జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నుంచి జిల్లాకలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ సంధ్యారాణి జిల్లా ఉన్నత అధికారులు డీఆర్వో వాసుచంద్ర, డీఆర్‌డీఏ పీడీ ఆకవరం శ్రీనివాస్‌కుమార్, డీపీవో జగదీశ్వర్, కంటి వెలుగు ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు

నగర మేయర్ గుండు సుధారాణి



నవతెలంగాణ-వరంగల్

కంటి వెలుగు కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రధాన కార్యాలయం మేయర్ ఛాంబర్‌లో సంబంధిత ఉన్నతాధి కారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ జిల్లాల్లో మంత్రులు, ప్రజాప్రతినిధులు ఈ నెల 19న ప్రారంభిస్తారని తెలిపారు. బల్దియా పరిధిలోని 66 డివిజన్ లలోని 101 ప్రాంతాల్లో శిబిరాలు, 37 మెడికల్ టీం ల ద్వారా 100 రోజులపాటు నిర్వహించుటకు పటిష్ట కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని, ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిడబ్ల్యు ఎం సి, మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్లు, ఆశా వర్కర్లు, అంగన్వాడి వర్కర్ల ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఈకే రావు, సిఎంహెచ్ ఓ జ్ఞానేశ్వర్, సెక్రటరీ విజయ లక్ష్మి, డిప్యూటీ కమిషనర్ జోనా, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఈఈలు బిఎల్.శ్రీనివాసరావు, సంజయ్‌కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వ్యకాస, రైతు సంఘం ఆధ్వర్యంలో క్రీడలు



నవతెలంగాణ-నర్సంపేట

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించారు. మండలంలోని నాగుర్లపల్లి గ్రామంలో ఈనెల 14,15 తేదీల్లో కబడ్డీ, వాలిబాల్, ఖోఖో పోటీల్లో 15 జట్టు కబడ్డీ, 8 జట్లు వాలీబాల్, ఖోఖో జట్లు పాల్గొనగా గెలిచిన విజేతలకు మొదటి బహుమతిగా రూ.2016, రెండో బహుమతిగా రూ.1,016, రెండో బహుమతి కింద రూ.1,016ల నగదు బహుమతి కింద అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు, ఉపాధ్యక్షులు కొరబోయిన కుమారస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బుర్రి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లు లేని నిరుపేదల కోసమే భూ పోరాటాలు

సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి



నవతెలంగాణ-వరంగల్

ఇల్లులేని నిరుపేదల కోసం పట్టాలు పక్కా ఇండ్లు వచ్చే వరకు భూ పోరాటాలు చేస్తున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి అన్నారు. సోమవారం గొర్రెకుంట శివారు సర్వే నంబర్ 573, 582లో గల ప్రభుత్వ భూమిలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వేసిన గుడిసెలను సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి సందర్శించారు. అనంతరం వరంగల్ మండల కార్యదర్శి బుస్స రవీందర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మేకల రవి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి దళితులకు 3 ఎకరాల భూమి, పేద కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇస్తానని చెప్పిన ఇప్పటివరకు ఏఒక్కరికీ న్యాయం చేయకుండా విఫలమయ్యాడన్నారు.రాష్ట్రంలో ఎమ్మెల్యేలు, ఎంపిలు, రియల్ ఎస్టేట్ దారుల చేతుల్లో ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని మండిపడ్డారు. ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇచ్చి పక్కా ఇల్లు కట్టి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

భూ పోరాటాలు నిర్వహిస్తున్న నాయకులపై అక్రమ కేసులు పెట్టి భూ పోరాటాలు ఆపలేరని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.వరంగల్ జిల్లాలో ఇతర ప్రాంతాల్లోనూ ఇలాంటి భూములు ఉన్నా యని ఎలాగైతే తెలంగాణ సాయుధ పోరాటంలో దున్నేవాడికే భూమి అని పోరాడామో అలాగే నేడు పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు సాదించేవరకు భూపోరాటాలు చేస్తామన్నారు.

ఎన్ని కేసులు పెట్టినా ఈ భూ పోరాటం ఆగదని అన్నారు. తక్షణమే ప్రభుత్వం ప్రభుత్వ భూములను గుర్తించి పేదవర్గాలకు పంచాలని లేకుంటే ఈ భూమిని సిపిఐ పార్టీ పేద వర్గాలకు పంపిణీ చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాషుమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు దండు లక్ష్మణ్, గన్నారపు రమేష్ , గుండె బద్రి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ల్యాదల్ల శరత్, బుజుగండ్ల రమేష్, యాకుబ్, మండల నాయకులు మేడది అశోక్, దేవరాజు,అంజద్ తదితర పార్టీ నాయకులు, కార్యకరతలు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలోనే నిరుపేదలకు న్యాయం



నవతెలంగాణ-హసన్‌పర్తి

సీఎం కేసీఆర్ పాలనలోనే నిరుపేదలకు న్యాయం జరుగుతుందని టీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్ అన్నారు. గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రానికి చెందిన బోడ సుజిత్‌కు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.27వేల చెక్కును వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఆదేశాల మేరకుడివిజన్ అధ్యక్షుడు శ్రీధర్ సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు వెంట టీఆర్ఎస్ నాయకులు బోడ యుగంధర్, దూబల భాస్కర్, దాది నాగరాజు, బోడ పవన్ తదితరులున్నారు.

రైతులకు పంట నష్టపరిహారంగా ఇన్‌ఫుడ్ సబ్సిడీ : ఎమ్మెల్యే పెద్ది

- 8,500 ఎకరాలకు రైతువేదిక కేంద్రాలుగా పంపిణీ
- నియోజవర్గంలో ప్రతి తండాకు..శివారు గ్రామానికి బీటీ రోడ్డు..
- రూ.63కోట్ల నిధులు మంజూరు..నాలుగు నెలల్లో పూర్తి



నవతెలంగాణ-నర్సంపేట

కిందటేడాది జనవరిలో వడగండ్ల వానలకు దెబ్బతిన్న పంటలపై నష్టపరిహారంగా ఇన్‌ఫుడ్ సబ్సిడీ అందజేసి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం భరోసా నిలుస్తుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేనివిధంగా కిందటేడాది అకాల వర్షాలు కురిసి రైతులు అపారంగా నష్టపోయారన్నారు. రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ యంత్రాంగం నాడు పంటలను సందర్శించి రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకుంటామని భరోసానిచ్చిందని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్‌కు పంట నష్టం, దెబ్బతిన్న రోడ్ల పరిస్థితిపై నివేదించామన్నారు. సానుకూలంగా స్పందించి ప్రకృతి వైపరీత్యాల చట్టం ప్రకారం ఇన్‌ఫుడ్ సబ్సిడీకింద హెక్టార్‌కు రూ.13,500ల నష్టపరిహారం ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. నియోజకవర్గంలో 18,500ల ఎకరాల మిర్చి, మొక్కజొన్న ఇతర పంటలు దెబ్బతిన్నాయని తెలిపారు. ఈ మేరకు త్వరలో వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులు రైతువేదికలు కేంద్రంగా నష్టపరిహారం చెక్కులను అందజేస్తారన్నారు. పంట నష్టపోయిన రైతులకు మొదటి ప్రాధాన్యతగా పీవీసీ పైపులు యూనిట్‌కు రూ.30 వేలచొప్పున 50శాతం సబ్సిడీపై అందించనున్నట్లు తెలిపారు. 2600 యూనిట్ల సబ్సిడీ పంప్ సెట్లను అందజేస్తామని, రైతులు ఆన్‌లైన్‌లోలేదా నేరుగా ఉద్యానవన శాఖ అధికారులకు ధరఖాస్తు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నియోకవర్గంలోని ప్రతితండాకు, శివారు గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణం చేయడానికి రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుచే ప్రభుత్వానికి నివేదించామని తెలిపారు. ఇటీవల జీవో 35 ద్వారా రూ.63. 88 కోట్ల నిధులను మంజూరు చేసిందన్నారు. 74 రోడ్లను గుర్తించగా రూ.36కోట్లు బీటీ, రూ.27.50 కోట్లు సీసీ రోడ్లకు కేటాయించామని చెప్పారు. ప్రజల మౌలిక అవసరాలను తీర్చడానికి ప్రత్యేకంగా సీఎం కేసీఆర్ ఇటి నిధులను మంజూరు చేశారన్నారు. రైతులకు భాసటగా నిలిచినందుకు సీఎం కేసీఆర్, వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు ఎమ్మెల్యే పెద్ది కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 18న ఖమ్మంలో నిర్వహించనున్న బీఆర్ఎస్ భారీ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

ఈ సమావేశంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ బీరం సంజీవరెడ్డి, బీఆర్ఎస్ క్లస్టర్ ఇన్‌చార్జిలు రాయిడి రవీందర్‌రెడ్డి, మునిగాల వెంకట్ రెడ్డి, నల్లామనోహర్‌రెడ్డి, నాగెల్లి వెంకటరారాయణ గౌడ్, గుంటి కిషన్, ఖానాపురం ఎంపీపీ వేములపెల్లి ప్రకాశ్‌రావు, నల్లబెల్లి జెడ్పీటీసీ పెద్ది స్వప్న, చెన్నారావుపేట జెడ్పీటీసీ పత్రి నాయక్, దార్లరమాదేవి, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, సుకునే రాజేశ్వరావు, మోతె పద్మనాభరెడ్డి, కోమండ్ల జైపాల్ రెడ్డి, బుర్రి తిరుపతి, మండల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలి : సీఐటీయూ



నవతెలంగాణ-మట్టెవాడ

అడ్డాలమీద ఆటో కార్మికులు ప్యాసింజర్లతో మర్యాదగా నడుచుకుంటూ వారిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని సీఐటీయూవరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాలోత్ సాగర్, ముక్కెర రామస్వామి ఆటో కార్మికులకు సూచించారు. తెలంగాణ ఆటో అండ్‌ట్రాలీ వర్కర్స్ యూనియన్ పక్షాన మండి బజార్, చార్‌బౌలిలో ఆటోఅడ్డాలను సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేశారు. అడ్డాల మీద ఉండే ఆటోకార్మికులు క్రమశిక్షణతో నడుచుకుంటూ ప్రయాణికుల పట్ల స్నేహభావంతో మెదలాలన్నారు. వేలాది మంది ఆటో కార్మికులు పెద్ద పెద్ద చదువులు చదువుకొని ఉద్యోగాలు దొరకక పొట్టకూటికోసం ఆటో నడుపుకుంటున్నారన్నారు. అధికారులు, ప్రభుత్వాలు, అడ్డాలవద్ద రక్షణచర్యలు చేపట్టాలేకపోతున్నరని అన్నారు. కార్మికులకు సంక్షేమ బోర్డు లేకపోవడం తో ప్రమాదంలో జరిగినప్పుడు గాయపడిన, అనారోగ్య పాలైన ప్రభుత్వాల నుండి ఎటువంటి సహాయం అందడం లేక వైద్యానికి అప్పులు చేస్తున్నారని, ప్రైవేటు అప్పులు ఫైనాన్స్ కట్టలేక కుటుంబాలు పోషించు కోలేక అప్పులు తీర్చలేక ఇబ్బందులు పడుతున్న టువంటి పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఒకప్రక్కన పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడంతో పాటు నిత్యావసర సరుకులు పెరగడం మూలంగా ప్యాసింజర్ ఎక్కక ఇబ్బందులు పడుతున్నారని అధికారులు ఛలాన్ల పేరుతో, లైసెన్సులు రెన్యువల్ లేదని సాకుతో అధికారులు ఇబ్బంది పెడుతున్న పరిస్థితి ఉందన్నారు.

తక్షణమే ప్రభుత్వాలు, అధికారులు ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లస్థలాలు ఇప్పించి ఇల్లునిర్మించి ఆదుకోవాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఆటో, ట్రాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహిబుబ్‌పాషా,అడ్డకమిటీ నాయకులు యాకుపాషా, అమీర్‌పాషా, అన్వర్‌పాషా, అబద్దుల్ పాషా, అశేఫ్, ఇర్ఫాన్, అమీర్‌పాషా, ఖలీల్, చిరంజీవి, సాబీర్ పాషా, అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అభాగ్యులకు అండగా నిలిచిన చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్



నవతెలంగాణ-హన్మకొండ

హనుమకొండలో రోడ్డుకు ఇరువైపులా చలికి వణుకుతూ పడుకున్న అభాగ్యులకు బ్లాంకెట్, సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని పిండి వంటలు పంపిణీ చేసిన ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ పలు కార్యక్రమాలు ముగించుకొని క్యాంపు కార్యాలయానికి వెళ్తున్న సందర్భంలో రోడ్డుకు ఇరువైపులా చలికి వణుకుతూ పడుకున్న వారినిచూసి చలించిన చీఫ్ విప్ వినయ్ భాస్కర్ తాత్కాలిక పరిష్కారానికి తక్షణమే స్వంత ఖర్చులతో ట్రైసిటీ వ్యాప్తంగా రోడ్డుకు ఇరువైపులా పడుకుంటున్న వారి కోసం బ్లాంకెట్, సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని వారికి పిండి వంటలు అందించి శాశ్వత పరిష్కారం కోసం నగరంలో పునరావాస కేంద్రం ఏర్పాటుకై సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌తో చర్చించి వీలైనంత త్వరగా పరిష్కారం చూపిస్తామని తెలిపారు. ఎముకలు కొరికే చలిలో చాలా మంది కుటుంబ సమస్యలు, ఇండ్లలో గోడవలతో మరి కొందరు మతిస్థిమితం లేకుండా ఇబ్బంది పడుతున్నారని కొంతమందిని ఆరాదీస్తే వారి దయనీయమైన స్థితి కలచివేసిందని ఆయన అన్నారు. మతి స్థిమితం లేకుండా రోడ్లపై ఉంటున్న వారి సామాజిక బాధ్యతనుసమాజంలోని వారు మానవతాదృక్పథంతో తీసుకోవాలని కోరారు. ఇట్టి విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం కోసం వసతి కేంద్రాలను ఏర్పాటు చేసేలా కషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, కల్పలత సూపర్ బజార్ వైస్ చైర్మన్ ఎండి.షఫీ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు డా బొల్లికొండ వీరేందర్, సామాజిక వేత్త బిఆర్ఎస్ నాయకులు దోమకుంట్ల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇన్వర్టర్ పేలి భారీ అగ్ని ప్రమాదం

రూ.4 లక్షల ఆస్థి నష్టం



నవతెలంగాణ-శాయంపేట

ఇంట్లోని ఇన్వర్టర్ బ్యాటరీ పేలి ఇల్లు అంటుకొని భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న సంఘటన సోమవారం మండలంలోని గట్లకనిపర్తి గ్రామంలో చోటుచేసుకుంది. ఈ ఘటనలో రూ.1లక్ష నగదు, రూ.3 లక్షల ఆస్థి నష్టం సంభవించినట్లు బాధితుడు బస్వోజు శ్రీనివాస్ తెలిపారు. బాధితుడి కథనం ప్రకారం గట్లకానిపర్తి గ్రామానికి చెందిన శ్రీనివాస్ తన ఇంట్లోనే ఆన్‌లైన్ సెంటర్, కంగన్ హాల్, కులవత్తిలో భాగంగా బంగారం పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో సోమవారం ఉదయం ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి కొత్తకొండ జాతరకు బయలుదేరి వెళ్లారు. ఇంట్లోని ఇన్వర్టర్ పేలి ఇల్లు మొత్తం మంటలు వ్యాపించాయి. గమనించిన స్థానికులు పరకాల అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించడంతో శకటం వచ్చి మంటలను అదుపులోకి తీసుకువచ్చాయి. స్థానిక సర్పంచ్ బొమ్మకంటి సాంబయ్య, ఉపసర్పంచ్ బోడ కుంటి సురేష్ తో పాటు గ్రామస్తులు మంటలను చల్లార్చేందుకు సహకరించారు. ఈ అగ్ని ప్రమాదంలో ఇంట్లో దాచుకున్న లక్ష రూపాయలనగదు, కంప్యూటర్ లాప్‌టాప్ కంగన్ హాల్ సామాగ్రి బట్టలు నిత్యవసర వస్తువులు కాలిపోయి బూడిద అయ్యాయి. సంఘటన స్థలాన్ని ఆర్ఐ శరత్ కుమార్ చేరుకొని పంచనామా నిర్వహించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక సర్పంచ్ బొమ్మకంటి సాంబయ్య, ఎంపిటిసి బత్తిని రజని సత్యనారాయణ, కో-ఆప్షన్ సభ్యులు గుర్రం అశోక్ కోరారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి - మహిళకు తీవ్ర గాయాలు





నవతెలంగాణ-రాయపర్తి

ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీ కొట్టడంతో ఒకరు మతిచెందగా మరొకరికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ఎస్సై బండారి రాజు కథనం మేరకు మైలారం గ్రామ శివారు చెర్రు తండాకు చెందిన బానోత్ వెంకన్న (29), అతని తల్లి కైక బంధువులు అనారోగ్య సమస్యతో హన్మకొండ ఆసుపత్రిలో ఉండగా గత ఆదివారం చూడడానికి వెళ్లి సోమవారం తిరిగి ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి వెళుతుండగా రాయపర్తి బస్టాండ్ వద్ద వరంగల్ నుండి ఖమ్మం వైపు వెళుతున్న లారీ అతివేగంతో, జాగ్రత్తతో ద్విచక్ర వాహనాన్ని వెనుక నుండి ఢీకొట్టి వెంకన్నను టైర్ల కింద సుమారు 25 మీటర్లు లాక్కు వెళ్లింది. దాంతో వెంకన్న శరీర భాగాలు రోడ్డుకు రాక్కుపోయాయి. మొండానికి తల వేరు చేసిన మాదిరిగా తయారైంది దాంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కైకకు తీవ్ర గాయాలు కావడంతో 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుని భార్య స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మతుని శరీరం రోడ్డుపై భయానక దశ్యంగా పడిపోవడంతో భయంతో ముందుకు ఎవ్వరు రాలేదు ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై రాజు, రాయపర్తి సర్పంచ్ గారె నర్సయ్య, ఎంపీటీసీ ఐత రాంచందర్ మృతదేహాన్ని దుప్పటి సహాయంతో రాయపర్తి గ్రామ పంచాయతీ ట్రాక్టరులో వేసి పోస్ట్‌మార్టంకు తరలించారు.

బలవంతగా రుణాలు వసూలు చేస్తున్న బ్యాంక్ సిబ్బంది

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు మండలంలోని రైతులకు బ్యాంక్ లో పడ్డ రైతు బంధు డబ్బులను బలవంతంగా తీసుకున్న రుణాలకు కట్టించుకుంటున్నారని మండలంలోని పలు గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం రుణ మాఫీ చేయకపోవడంతో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పీఎం కిసాన్ ,రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు బంధు డబ్బులు ఇవ్వకుండా తిరిగి రుణాలలోనే కట్టించుకుంటున్నారు. దింతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై ఆత్మకూర్ కో-ఆపరేటివ్ బ్యాంక్ మేనేజర్ శ్వేతా వివరణ కోరగా ఆమె మాట్లాడుతు వారి డబ్బులను వారు తీసుకున్న పంట రుణాలకే కట్టిస్తున్నామన్నారు.ఆత్మకూరు మండలం చౌళ్లపల్లి గ్రామంలో తీసుకున్న రుణాలను చెల్లిచకుండా డిఫాల్టర్ గా వంద మంది రైతులు ఉన్నారని..1 కోటి పది లక్షల పదకొండు వేల ఇరువై ఒక్క రూపాయి బకాయి ఉందని అన్నారు.వీరికి ప్రభుత్వం నుండి ఎలాంటి సంక్షేమ పథకాలు అందకుండా పోతాయని వెంటనే తీసుకున్న రుణాలను చెల్లించి తిరిగి కొత్త రుణాలను తీసుకోవాలని అన్నారు.

అనాథ పిల్లలకు ప్రభుత్వం ఐదు శాతం రిజర్వేషన్లు కల్పించాలి

ఎంఎస్‌పి తూర్పు కోఆర్డినేటర్ ఇర్ల కుమార్

నవతెలంగాణ-కాశిబుగ్గ

అనాధ పిల్లలకు ప్రభుత్వం ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలని మహాజన సోషలిస్ట్ పార్టీ వరంగల్ తూర్పు నియోజకవర్గ కోఆర్డినేటర్ ఈర్ల కుమార్ మాదిగ కోరారు. 19వ డివిజన్ సొసైటీ కాలనీ లోని మదర్ తెరిసా అనాధ ఆశ్రమ పిల్లలకు సోమవారం ఈర్ల కుమార్ పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాధ పిల్లలకు ఆధార్ కార్డ్, పెన్షన్ సౌకర్యాల కోసం, వారి హక్కుల సాధన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆశ్రమ ప్రిన్సిపాల్ గాడ్ విన్, ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా కో కన్వీనర్ జన్ను మధుకర్ ఎంఎస్పి వరంగల్ మండల కన్వీనర్ గంగారపు మల్లన్న నాయకులు రహీం, బొట్ల శ్రీకాంత్, జూపాక బిట్టు, బొట్ల నితిన్, ప్రేమ్, లడ్డు, తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామానికి చెందిన గొరిగె శ్రీను ఆదివారం మరణించారు. నర్సింగ రామకృష్ణ వారి కుటుంబాన్ని పరామర్శించి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. వారితో పాటుగా గ్రామ ఉప సర్పంచ్ నర్సింగ ఎల్లస్వామి, జిగురు ఉపేందర్, గొరిగె మధు, బండి వీర స్వామి, మోటికె సంపత్, నర్సింగ ఉపేందర్ తదితరులు ఉన్నారు.



ఘనంగా అరబిందో హైస్కూల్ సిల్వర్ జూబ్లీ మహోత్సవం

పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో1200 మంది



నవతెలంగాణ-గూడూరు

ఎవరు కనీవిని ఎరగని రీతిలో ఘనంగా అరబిందో హైస్కూల్ సిల్వర్ జూబ్లీ మహా ఉత్సవం కనుల పండుగగా సంక్రాంతి పండుగ రోజున అరబిందో హైస్కూల్ ప్రాంగణంలో సుమారు 1200మంది విద్యార్థులు కలయిక ఘనంగా పాఠశాల యజమాన్యం నిర్వహించింది. ఆదివారం రోజున సంక్రాంతి పండుగ పురస్కరించుకొని 1997-22వరకు అరవిందో హైస్కూల్లో పదవ తరగతి పూర్తి చేసుకున్న నాటి విద్యార్థులు నేడు బావి భారత పౌరులుగా ఎన్నో రంగాలలో ఉన్నప్పటికీ ఒకే వేదిక పైకి వచ్చి కలుసుకున్న అపురూప ఘట్టం మహా ఉత్సవం కనుల పండుగగా గూడూరులో జరిగింది.అరబిందో పాఠశాల యజమాన్యం సిల్వర్ జూబ్లీ మహోత్సవం చేయాలని ధృఢ నిశ్చయంతో గత మూడు నెలలుగా నాటి విద్యార్థుల డాటా సేకరించి అందరికీ సమాచారం ఇచ్చి సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని పండుగను నాటు విద్యాభ్యాసం చేసిన పాఠశాల ఆవరణంలో కనుల పండుగ జరుపుకున్నారు. చిన్ననాటి గుర్తులను ఎవరు వేస్తూ వారి జ్ఞాపకాలను పంచుకున్నారు.ఉదయం నుండి సంక్రాంతి ఉత్సవాల అనంతరం ఏర్పాటు ఏర్పాటుచేసిన పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనం సభలో 25 సంవత్సరాల బ్యాచ్ చేయాల నుండి ఒక్కొక్కరిని వారి గుర్తులను వారు పాఠశాలలో చదువుకున్న అనుభవాలను వారు నేర్చుకున్న సిద్ధాంతాల పద్ధతులతో ఏ స్థాయిలో ఉన్నారో కొందరు నాటి విద్యార్థులు ప్రసంగంలో పంచుకున్నారు. కల్చరల్ ప్రోగ్రామ్స్‌తో సమ్మేళనం కొనసాగింది. 25 సంవత్సరాలలో పాఠశాలల్లో విద్యాభ్యాసం చేసిన ఉపాధ్యాయులను ఒకే వేదికపై ఒక పాఠశాల యజమాన్యం ఇటు విద్యార్థులు ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సామాజిక సమర సప్త వేదిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్ జి మాట్లాడుతూ విద్యావస్థలు విద్యాదశలో నేర్చుకున్న బోధనే నేడు భవిష్యత్తుకు మార్గమని విద్యార్థులు చదువుతున్న రోజుల్లో విద్యాబోధనల ద్వారా వచ్చే మార్గదర్శకాలు నేటికీ ఆదర్శమని అరవిందో పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు డాక్టర్లు, ఇంజనీర్లు, రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, అరవిందో పాఠశాల యజమాన్యం నాటి విద్యార్థులను ఒకే వేదికపై తీసుకురావడం అభినందనీయమని అన్నారు. అరవిందో హై స్కూల్ ప్రతిష్ట మరింత పెంచాలని సూచించారు. తదుపరి అరబిందో హై స్కూల్ వెబ్ సైట్‌ను ప్రారంభించారు. వెబ్ సైట్ వల్ల ప్రయోజనాలు పూర్వ విద్యార్థులు దేశానికి చేయగల సేవలను వెబ్సైట్లో పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో అరబిందో హైస్కూల్ కరస్పాండెంట్ పింగిలి శ్రీనివాస్, చైర్మన్ పింగిలి సంజీవరెడ్డి, డైరెక్టర్లు కాలసాని శ్రీనివాస్ రెడ్డి, నల్ల మాస వెంకన్న పాల్గొన్నారు.

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

సమిష్టిగా పని చేస్తాం... పార్టీని గెలిపిద్దాం - జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మసంపెల్లి లింగజీ



నవతెలంగాణ-రఘునాథపల్లి

కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్నికల్లో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అందరూ సమిష్టిగా పనిచేయాలని జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు కడారి నాగేశ్వర్, కాంగ్రెస్ పార్టీ జన1 గామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసంపెల్లి లింగాజీ, పిసిసి సభ్యులు చేపూరి వినోద్ కుమార్, బొనాసి క్రాంతి కుమార్, గంగిడి నరసింహారెడ్డి, రాపోలు రామ్మూర్తి పిలుపునిచ్చారు. సోమవారం రఘునాథపల్లి మండల కేంద్రంలో ఆర్యవైశ్య భవనంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల సమీక్ష సమావేశం నిర్వహించారు. జోడో అభియాన్ కార్యక్రమం విజయవంతం కోసం ప్రణాళిక సిద్ధం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలోని గడప గడపకు గతంలో కాంగ్రెస్‌పార్టీ చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. ఈనెల 26వ తేదీ నుండి వంద రోజులపాటు జోడో పాదయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతీ ఒక్కరూ కష్టపడి పని చేయాలని వారు కోరారు. విభేదాలు పక్కన పెట్టి ఐక్యమత్యంతో పని చేద్దామని కార్యకర్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జిల్లా నాయకులు గాదె మహేందర్ రెడ్డి, లింగాల జోగిరెడ్డి, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఇబ్రహీం బాషా, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర నాయకులు బి.క్రాంతి కుమార్, కడారి చిన్న నాగేష్, అశోక్, నియోజకవర్గ యూత్ వైస్ ప్రెసిడంట్ నీలం యువరాజ్,ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

పర్యాటక కేంద్రంగా పాలకుర్తి

టూరిజం హబ్‌గా మార్చేందుకు రూపాయలు 50 కోట్లు - హరిత హోటల్ నిర్మాణానికి రూపాయలు 25 కోట్లు

ఆలేటి ఎల్లవ్వ ఆలయ అభివృద్ధికి కృషి - ఎల్లవ్వను దర్శించుకుని బోనమెత్తిన మంత్రి ఎర్రబెల్లి దంపతులు



నవతెలంగాణ-పాలకుర్తి

కొట్లాడి సాధించుకున్న తెలంగాణలోని గ్రామదేవతలకు అధిక ప్రాధాన్యత లభిస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మండలంలోని బమ్మెర శివారులో గల ఆలేటి ఎల్లవ్వ ఆలయాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దంపతులు దర్శించుకుని బోనం ఎత్తుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ ఆలేటి ఎల్లవ్వ ఆలయ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టానని తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులు రోడ్డు సౌకర్యం లేక గతంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొనే వారని, ఇబ్బందులను తొలగించేందుకు బీటీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేశామమన్నారు. రోడ్డుకు ప్రమాదకరమైన బావి మార్గమధ్యలో ఉందని ఆ రైతును ఒప్పించేందుకు గ్రామస్తులు కృషి చేయాలని సూచించారు. వేలాదిగా తరలివచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించేందుకు ఆలయానికి చుట్టూ ఉన్న స్థలాన్ని కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నానని, రైతులు పెద్ద మనసుతో సహకరించి స్థలాన్ని ఆలేటి ఎల్లవ్వ ఆలయానికి కేటాయించేందుకు ముందుకు రావాలని సూచించారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల మండలంలోని బమ్మెర, పాలకుర్తి, వల్మిడి ఆలయాలు అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. బమ్మెర గ్రామానికి చెందిన పోతన, పాలకుర్తికి చెందిన పాల్కురికి సోమనాథుడు, వల్మిడి గ్రామానికి చెందిన వాల్మీకి మహర్షి లతో పాటు ఈ ప్రాంతంలో అనేకమంది మేధావులు ఉన్నారని తెలిపారు. కవులకు, కళాకారులకు, మేధావులకు జన్మనిచ్చిన పాలకుర్తిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో సీఎం కేసీఆర్ టూరిజం ప్యాకేజీలో టూరిజం హబ్‌గా తీర్చి దిద్దేందుకు రూ 50 కోట్ల నిధులను మంజూరు చేశారని తెలిపారు. పర్యాటకులకు అందుబాటులో ఉండే విధంగా టూరిజం శాఖ నుండి హరిత హోటల్ నిర్మాణానికి 25 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకునేందుకు గ్రామ దేవతల పండుగలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. టూరిజం ప్యాకేజీలో పాలకుర్తి ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే పాలకుర్తిని ఆదర్శంగా తీర్చి దిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పసునూరి నవీన్, సర్పంచ్ జలగం నాగభూషణం, జడ్పీటీసి శ్రీనివాసరావు, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ వీరమనేని యాకాంతరావు,పాలకుర్తి, తొర్రూర్ సొసైటీల చైర్మన్లు బొబ్బల అశోక్ రెడ్డి, గోనే మైసిరెడ్డి, బమ్మెర రైతుబంధు సమితి కోఆర్డినేటర్ ధార శంకరయ్య, బి.ఆర్.ఎస్ గ్రామ అధ్యక్షుడు బత్తిని గోపాల్ గౌడ్, ఉపసర్పంచ్ శివరాత్రి సుధాకర్, జోగు గోపి, యాకయ్య పాల్గొన్నారు.

దేశవ్యాప్తంగా తెలంగాణ సంక్షేమ పథకాలు

పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



నవతెలంగాణ-చిన్నగూడూరు

తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తానే అమలవుతాయని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అధ్యక్షత వహించిన సన్నాక సమావేశంలో ఎంపీ మాలోత్ కవితతో పాటు మంత్రి పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల పక్షాన అండగా ఉంటే మోడీ రైతు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారన్నారు. యావత్ దేశం బాగుపడాలంటే దేశవ్యాప్తంగా బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలన్నారు. బీఆర్ఎస్ పార్టీగా అవతరించిన నేపథ్యంలో మొట్టమొదటిసారిగా ఖమ్మం జిల్లాలో సుమారు ఐదు లక్షల మంది సభకు విచ్చేయనున్నారు. సభను విజయవంతం చేకూర్చాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి వికలాంగుల రాష్ట్ర సంక్షేమ శాఖ చైర్మన్ వాసుదేవ రెడ్డి, ఎంపీపీ వల్లూరి పద్మా వెంకట్ రెడ్డి, జెడ్పీటీసీ మూల సునీతా మురళీధర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాంసింగ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు మంగపతి రావు,నాయకులు ధారాసింగ్, చెన్నయ్య వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, మండల కో ఆప్షన్ సభ్యులు మీర్జా మోసిన్ బేగ్, మండల యూత్ అధ్యక్షుడు మురళి, సర్పంచ్ కొమ్ము మల్లయ్య, పది గ్రామాలు సర్పంచ్ లు, ఎంపిటీసిలు, గ్రామశాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లోహియా కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని సింగారం గ్రామ నివాసి సీనియర్ కాంగ్రెస్ నాయకులు సపావట్ లోహియా(68) సోమవారం స్వర్గీస్తులైనారు. కాంగ్రెస్ పార్టీ మండల ప్రచార కార్యదర్శి, ఎంపిటిసి మోహన్ జీ ఆయన భౌతిక గాయానికి పూలమాల వేసి, పార్టీ జెండాతో నివాళులర్పించి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగారం గ్రామ శాఖ అధ్యక్షుడు గంగావత్ రవి నాయక్, వార్డు మెంబర్ కురుసం రవి, వట్టం రామ్మూర్తి, గుగులోతు లక్ష్మ, సపోర్ట్ వీరన్న, కొంద్ర వెంకన్న, చుంచు రాంబాబు, చాట్ల లక్ష్మీపతి, లూనావత్ లాలు, భీముడు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని బాల్యాతండాకు చెందిన పలు కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ బిందు నాయక్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ నెల 18వ తారీకున ఖమ్మంలో జరుగు భారత్ రాష్ట్ర సమితి మొదటి భారీ బహిరగసభ విజయవంతం కొరకు సోమవారం మండలంలోని బాల్యతండా గ్రామ పంచాయతీలో సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి భారీ సంఖ్యలో ఈ బహిరంగ సభకు తలించాలని కోరారు. ఈ సందర్భంగా బాల్యాతండా గ్రామంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన 16 కుటుంబాలకు చెందిన గుగులోత్ నరేష్, భూక్యా చిరంజీవి, భూక్యా లక్ష్మణ్, భూక్యా నాగ, భూక్యా రఘుపతి, గుగులోత్ శ్రీను, గుగులోత్ చిరంజీవి , గుగులోత్ సుమన్, బర్మవత్ బిచ్చు, బాదావత్ బొద్దు, భూక్యా శంకర్, భూక్యా రామచంద్రు, బాదావత్ భద్రు, భూక్యా రమేష్, భూక్యా కీమా, బాధావత్ రాందాస్ తదితరులు జెడ్పీ చైర్ పర్సన్ అంగోత్ బిందు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో భారత్ రాష్ట్ర సమితి జిల్లా నాయకులు అంగోత్ శ్రీకాంత్ నాయక్, ఎంపిటిసి జరుపుల కవిత-శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి బత్తిన రామ్మూర్తి గౌడ్, గ్రామ శాఖా అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామానికి చెందిన గొరిగె శ్రీను ఆదివారం మరణించారు. నర్సింగ రామకృష్ణ వారి కుటుంబాన్ని పరామర్శించి 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వారితో పాటుగా గ్రామ ఉప సర్పంచ్ నర్సింగ ఎల్ల స్వామి, జిగురు ఉపేందర్, గొరిగె మధు, బండి వీరస్వామి, మోటికె సంపత్, నర్సింగ ఉపేందర్ తదితరులు ఉన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం



నవతెలంగాణ-లింగాలఘనపురం

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని ఎస్ఐ ప్రవీణ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోఎడ్ల రాజు ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా గ్రామంలో కబడ్డీ పోటీల బహుమతి బహుకరణ సందర్భంగా ముఖ్య అతిగా లింగాలఘనపురం భోగం ప్రవీణ్ కుమార్ కబడ్డీ విజేతలకు ఆదివారం బహుమతులు అందజేశారు. (మొదటి బహుమతి 5000, రెండవ బహుమతి 3000). ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయమనోహర్, ఎంపిటిసి భిక్షపతి, గూటం రవి, బెజ్జం చంద్రయ్య, బెజ్జం అశోక్, జుట్టు యాకేష్, ఎడ్ల యాకూబ్, ఎడ్ల వసంత్ కుమార్, పులకరం యాకన్నా (టెంట్), ఎడ్ల తిరుపతి, బోయిని రంజిత్ కుమార్, కబడ్డీ విజేతలు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-బయ్యారం

ఈ నెల 18 వ తేదీన ఖమ్మంలో జరుగు బీఆర్ఎస్ మొదటి భారీ బహిరంగ సభకు హాజరు అవడమే కాకుండా అత్యధిక సంఖ్యలో కమినిస్టులను సభకు తరలించాలని మిత్ర పక్ష పార్టీ ఐన భారత కమ్యూనిస్ట్ పార్టీ(మార్కిస్ట్) సీపీఎం మండల శాఖ కార్యాలయంలో సీపీఎం జిల్లా నాయకులు మండా రాజన్న, మండల కార్యదర్శి నంబూరి మధు, నాయకులు యాదగిరిలను సోమవారం మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ బిందు నాయక్ కలసి కోరారు. అనంతరం భారత కమ్యూనిస్ట్ పార్టీ(సీపీఐ) శాఖ కార్యాలయంలో మండల కార్యదర్శి సారిక శ్రీను, నాయకులు కళింగ రెడ్డిలను ఖమ్మంలో జరుగు భారత్ రాష్ట్ర సమితి మొదటి భారీ బహిరంగ సభకు హాజరు కావాల్సిందిగా ఆహ్వానించారు.ఈకార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధూకర్ రెడ్డి, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు షేక్ బాబా, భారత్ రాష్ట్ర సమితి నాయకులు పగడాల శ్రీనివాస్, బానోత్ మంత్రియ తదితరులు పాల్గొన్నారు.

కురుమ సంఘం బలోపేతానికి కృషి చేయాలి



నవతెలంగాణ-కొత్తగూడ

కురుమలందరూ ఐక్యంగా ఉంటూ సంఘం బలోపేతానికి కృషి చేయాలని కురుమ సహాయ సేవా సంఘం మండల అధ్యక్షులు ముదురు మల్లయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కురుమ సహాయ సేవ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుమలందరూ ఆర్థికంగా ఎదుగుతూ రాజకీయంగా బలోపేతం కావాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా తమ పిల్లలను ఉన్నత చదువులను చదివించి ఉన్నత స్థాయిలో నిలపాలని ఆకాంక్షించారు. కురుమల ముద్దుబిడ్డగా రాష్ట్ర రాజధానిలో వైద్య సేవలందిస్తూ తమకు వెన్నంటే ఉంటూ సహాయ సహకారాలు అందిస్తున్న డాక్టర్ దుడే నరేష్‌కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తుపాకుల పరుశురాం, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని రామచంద్రపురంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను సోమవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, వైస్ ఎంపీపీ తాత గణేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోలే బోయిన వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ ఇర్పా నాగేష్, మాజీ ఎంపీటీసీ మంగీలాల్, గట్ల గణేష్, చింత నారాయణ, కార్య నిర్వహణ సభ్యులు ఇర్పా బాబురావు, ఇర్పా రాజేష్, వీరబాబు పాల్గొన్నారు.

గొర్రెల మందపై శునకాల దాడి

నాలుగు గొర్రెలు మృతి



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మండలం గాంధీపురం గ్రామంలోని శునకాల దాడిలో దేవనబోయిన ఐలయ్యకు చెందిన నాలుగు గొర్రెలు మృతి చెందాయి. ఐలయ్య తన గొర్రెల కొట్టంలో ఉంచగా అర్ధరాత్రి కుక్కలు గొర్రెల పై దాడి చేసి నాలుగు గొర్రెలను చంపాయి. బాధితుడు ఐలయ్య గొర్రెలను కాసుకుంటూ జీవనోపాధి పొందుతున్నాడు. తనకు ఎంతో జీవనాధారమైన వాటిని కుక్కలు వేటాడి చంపడం బాధాకరం అన్నారు.ఇకముందు ఇలా జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.అధికారులు న్యాయం చేయాలని కోరారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన చిట్ల



నవతెలంగాణ-లింగాలఘనపురం

నెల్లుట్ల గ్రామానికి చెందిన గొరిగె శ్రీ ను ఆదివారం మరణించారు.వారి స్వగృహంలో చీట్ల ఉపేందర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి 6,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులో పిల్లల బాగోగులు చూసుకుంటూ అని తెలిపారు. వారితో పాటుగా గొరిగె మధు, బండి వీరస్వామి, మోటికె సంపత్, గొరిగి సంపత్ గొరిగె రాజు గొరిగె శ్రీనివాస్ గొరిగె సందీప్ ఉన్నారు.



బాధిత కుటుంబానికి మంత్రి ఎర్రబెల్లి పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని రేగుల తండాకు చెందిన మాజీ ఉపసర్పంచ్ గుగులోతు రాముల నాయక్ అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆయన భౌతిక గాయంపై పుష్పగుచ్ఛ ఉంచి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రామోజీ, రేగుల తండా సర్పంచ్ విజయ రేగుల, సర్పంచ్ వెంకటరెడ్డి, గ్రామ ఇంచార్జ్ ప్రేమ్ కుమార్,యూత్ అధ్యక్షులు సతీష్ గౌడ్, నాయకులు శోభన్ సోమిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కేలోత్ సర్వన్ తదితరులు పాల్గొన్నారు.

యంగ్ మైండ్ యూత్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-కొడకండ్ల

ద యంగ్ యూత్ అసోసియేషన్ 2023 క్యాలెండర్‌ను సోమవారం స్థానిక ఉపసర్పంచ్ బోయిని రమేష్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ నెంబర్ నసీర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంకట నారాయణ, నాయకులు ప్రభాకర్ వెంకన్న మల్లేష్ రఘుపతి, ద యంగ్ యూత్ అధ్యక్షులు అంద మహేష్‌తో పాటు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికునికి గాయాలు



తెలంగాణ-కొడకండ్ల

మండలంలోని నరసింగాపురం గ్రామానికి చెందిన సుధాగాని యాదగిరి తాటి చెట్టు పైనుండి పడి తీవ్ర గాయాలు అయ్యాయి. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. యాదగిరి కులవృత్తిని నమ్ముకొని తాటికల్లు గీసేందుకు సాయంకాలం తాటి చెట్టు ఎక్కుతున్న క్రమంలో తాటి చెట్టు మధ్య నుండి మోకు జారి కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి.చికిత్స కోసం అసుపత్రికి తరలించారు.

సిల్వర్ జూబ్లీ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగణ-రఘునాథపల్లి

మండలంలోని వెల్ది జడ్పీ హైస్కూల్లో రెండున్నర దశాబ్దాల అనంతరం ఏడవ తరగతి విద్యనభ్యసించిన 1997-1998 బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాసమల్ల యాకస్వామి అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆనాడు విద్యాబుద్ధులు నేర్పించిన ఆనాటి ఉపాధ్యాయులకు విద్యార్థులు ఘన స్వాగతం పలికి ఘనంగా శాలువా మెమెంటోలతో ఉపాధ్యాయులు సారాబు వీరన్న సముద్రలా గంగాధర్, లింగంపల్లి సురేందర్, పెండ్లి సత్తిరెడ్డి ముత్యాల నరసయ్య దర్శనాల రవి శ్రీ జయ, సింగిపురం రవిను ఘనంగా సత్కరించి పాదాభివందనం చేశారు. పూర్వ విద్యార్థులంతా ఒక్కచోట చేరి ఆనాటి గత స్మృతులను గుర్తుచేసుకుని సంతోషం వ్యక్తంచేశారు. అనంతరం వారి మనో భావాలను ఒకరినొకరు పంచుకుని హర్షం వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ కొయ్యడ మల్లేష్, ఉప సర్పంచ్ సింగిరెడ్డి తిరుమల రెడ్డి, పాఠశాల స్కూల్ మానేజ్మెంట్ కమిటీ చైర్మెన్ జీడికంటి రాములును సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆనాటి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-గూడూరు

జెడ్పిటిఎస్ హై స్కూల్ గూడూరులో 2003-2004 పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు సోమవారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఒకే వేదికపై ఇలాంటి విద్యార్థులు అందరూ ఒకేసారి కలుసుకోవడంతో నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాటి ఉపాధ్యాయులకు అనంతరెడ్డి, త్రిశూలం , వీరస్వామి రామచంద్ర సార్, రాజేందర్ రెడ్డి రజిత లకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వహించిన వారిలో విద్యార్థులుచీర కుమార్, కోట్య, సంపత్, సాంబయ్య అనిల్, పాషా, దేవా, మంగీలాల్, చందర్, ప్రేమ్ రాజ్, మల్లయ్య, సురేష్ లు పాల్గొన్నారు

కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

మండల ప్రత్యేక అధికారి మంకిడి ఎర్రయ్య


నవతెలంగాణ-గూడూరు



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి మంకిడి ఎర్రయ్య అన్నారు సోమవారం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో విజయలక్ష్మి ఆధ్వర్యంలో కంటి వెలుగుపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ఎర్రయ్య మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం కావాలంటే గ్రామాల్లోని ప్రజాప్రతినిధుల్లో వైద్య సిబ్బంది పంచాయతీరాజ్ సిబ్బంది అందరూ భాగస్వాములు కావాలని సూచించారు.ముఖ్యంగా ఈనెల 18న ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రాన్ని ప్రతి ఇంటికి అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అయోధ్యపురం వైద్యాధికారి యమునా, తీగలవేణి వైద్యాధికారి రాంబాబు మాట్లాడుతూ కంటి వెలుగు విజయవంతం చేయుటకు వైద్యశాఖ చేస్తున్న ఏర్పాట్ల గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ కార్యదర్శి పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక





క్యాలెండర్ ఆవిష్కరణ

పర్వతగిరి : మండలంలోని గోరుగుట్ట తండా గ్రామ పంచాయతీ పరిధి లో సోమవారం సంక్రాంతి పండగ సందర్భంగా సర్పంచ్ బానోతు వెంకన్ననాయక్ చేతుల మీదుగా 2023 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు దేవేందర్, మండల ఎస్టీసెల్ అధ్యక్షులు రమేష్, వార్డ్ సభ్యులు నర్సింహా, సునీత, రవి, రవి కుమార్, మోహన్, వీరన్న, శ్రీను, శేషగిరి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-నెక్కొండ

నాగారం గ్రామంలో కోటగి రి సుభాష్ గౌడ్ డిసెంబర్ 15 న తాటిచెట్టుపై నుంచి పడి తీవ్ర గాయాలై చికిత్స పొందు తూ సోమవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న గౌడ జనహ క్కుల పోరాట సమితి మోకు దె బ్బ పొలిట్ బ్యూరో సభ్యులు అనంతుల రమేష్ గౌడ్ సుభాష్ గౌడ్ మృతదేహంపై పూలమాలవేసి నివాళులు అర్పించి ఆయన సతీమణి కోమల, కుమారులను ఓ దార్చారు. పరామర్శించిన వారిలో మోకు దెబ్బ జిల్లా సలహా దారు ధోనికెనా సారంగపాణి గౌడ్, జిల్లా కార్యదర్శి సమ్మెట విజయ్ కుమార్ గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య, ఆగపాటి రాజు కుమార్ గౌడ్, దొమ్మటి రాము గౌడ్, కోతి వీరన్న గౌడ్, దొమ్మటి రాజకుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని రోల్లకల్ (చెరువు ముందుతండా)కి చెందిన మాజీ సర్పంచ్ లునవాత్ బీలు నాయక్ తండ్రి సొమ్లు నాయక్, పర్వతగిరి గ్రామానికి చెందిన టీఆర్ఎస్ కార్యకర్త కొండ వెంకన్న తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలను సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పరామర్శించారు. అలాగే సోమారం (గుంటూరుపల్లి) గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మందడాపు హనుమంతరావు మృతిచెందగా వారి పార్థివ దేహానికి ని వాళుల ర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

వన్యప్రాణులను రక్షించుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

వన్యప్రాణాలను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ సభ్యుడు మారపల్లి సునీల్ అన్నారు. మండల కేంద్రంలో మినీ సర్కస్ నిర్వాహకులు చెరువులు, కుంటల వద్దకు వచ్చే వలస పక్షులను ఎలక్ట్రానిక్ పరికరాల ద్వారా పక్షుల వాయిస్‌తో వలపన్ని బోన్ల సహాయంతో పట్టుకొని చంపుతున్నారని తెలుసుకొని ఆదివారంవారికి సునీల్ కౌన్సిలింగ్ ఇచ్చారు. అటవీ పక్షులను చంపితే ఫారెస్ట్ అధికారులు క్రిమినల్ కేసులు నమోదు చేస్తారని హెచ్చరించారు. అటవీ అధికారులు కౌన్సిలింగ్ ఇచ్చిన తమ పద్ధతిని మార్చుకోకుండా మరల వేట కొనసాగిస్తున్నారని, ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు విచారణ చేపట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సునీల్ కోరారు.

శివాలయ నిర్మాణానికి భక్తుల విరాళం



నవతెలంగాణ-ఖానాపురం

మండల కేంద్రంలోని ధర్మారావుపేట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయం నూతన ఆలయాల నిర్మాణానికి ధర్మారావుపేట గ్రామ వాస్తవులు కత్తాల సుగుణమ్మ వెంకటయ్య పుణ్య దంపతులు నందివిగ్రహానికి రూ.32 వేలు నగదు విరాళం అందజేశారు. గ్రామ భక్తులు వల్లే కల్పనా నరసయ్య పుణ్య దంపతులు విగ్రహాల కొరకై రూ.15,116 లు, బల్గూరి సుజాత రవీందర్‌రావు ధ్వజస్తంభ నిర్మాణానికి రూ.50వేలు విరాళాలు ఆలయాలఅభివృద్ధి కమిటీ చైర్మన్‌నడిపెల్లి రాజేశ్వర్‌రావుకి అందజేసినట్టు తెలిపారు.ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు అడ్డూరి మోహన్‌రావు, పొల్సాని సంపత్‌రావు, ఎర్రబెల్లి వసంతారావు, కోదాటి విద్యాసాగర్ రావు, పలేపాటి సంపత్‌రావు, కత్తల సంపత్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం, పండ్ల పంపిణీ

నవతెలంగాణ-కాశిబుగ్గ

బిఆర్ఎస్ పార్టీ హసన్ పర్తి మండల అధ్యక్షుడు బండి రజనీ కుమార్- కళావతి దంపతులకు కుమారుడు మన్విత్ రావు, సౌరం రాజుల జన్మదిన సందర్భంగా ఆదివారం వరంగల్ వ్యవసాయ మార్కెట్ సమీపంలో అన్నదానం, పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన 14వ డివిజన్ కార్పొరేటర్ తూర్పటి సులోచన సారయ్య మాట్లాడుతూ ఇండియన్ డిసైబుల్స్ మిషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. జన్మదిన వేడుకల సందర్భంగా వధా ఖర్చులు చేయకుండా పేదలకు,అనాథలకు సహాయంచేయాలని కోరారు. ఈకార్యక్ర మంలో 14,17వ డివిజన్ అధ్యక్షులు ముడుసు నరసింహ కత్తెరపల్లి దామోదర్, సంస్థ నిర్వాహకులు స్వామిదాసు, టిఆర్ఎస్ జిల్లా నాయకులు కేతిరి రాజశేఖర్, ఎండీ అజామ్, చోటు, రంగరాజు విజయ, తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-ఖానాపురం

మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ మైనార్టీ నాయకుడు ఎండి అజహర్ తండ్రి యాకూబ్ పాషా మృతి చెందగా నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మతదేహాన్ని సందర్శించి,కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అండగా ఉంటానని ఓదార్చారు. అనంతరం వీరమల్ల వెంకటస్వామి,బీరం హనుమంతరావు కుటుంబాలలో మృతి చెందిన వారిపట్ల సంతాపంతెలిపి వారి కుటుంబసభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందించారు. ఎమ్మెల్యే వెంట జిల్లా నాయకులు బీరం సంజీవరెడ్డి, ఖానాపురం ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, రైతుబంధు మండల కన్వీనర్ కుంచారపు వెంకట్‌రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ దేవినేని వేణు కష్ణ,మనుబోతుల గడ్డ సర్పంచ్ సోమయ్య,బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ దాసరి రమేష్, మైనార్టీసెల్ మండల అధ్యక్షులు అన్వర్ పాషా,ఖానాపురం గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి నూకల పూర్ణచంద్రావు, బందారపు శ్రీనివాస్, పార్టీ నాయకులు బోడ బాలరాజ్ గులాంనబీ, గులాం మహమ్మద్, బా బా, యాకుబ్ పాషా పాల్గొన్నారు.

దూడల మల్లిఖార్జునస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

పర్వతగిరి : మండలం గోపనపల్లిలోని దూడల మల్లిఖార్జునస్వామి ఆలయంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజక వర్గ ఇంచార్జీ నమిండ్ల శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనీల్ రావు, పర్వతగిరి ఎంపీటీసీ బోట్ల మహేంద్ర, మండలనాయకులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు యువజన సంఘం అధ్యక్షుడిగా బండ కార్తీక్





నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్‌పర్తి పట్టణ మున్నూరుకాపు యువజన సంఘం అధ్యక్షుడిగా బండ కార్తీక్ ఎన్నికయ్యారు. గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తిలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా బండ కార్తీక్, ప్ర ధాన కార్యదర్శిగా సాయిని రాకేష్, కోశాధికారిగా ఎడ్ల దేవేంద్రప్రసాద్, సహాయకోశాధికారిగా రాంశెట్టి శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులుగా గంట మహేష్, సాయిని రాజేష్, మోట్టె గోపాల్, గంట నాగరాజు, సాయిని వెంకటేశ్వర్లు, ఆకుతోట రాజేందర్ ఎన్నికైనట్లు కమిటీ ప్రకటించింది.

ప్రైవేటు ఫైనాన్స్‌లతో పరేషాన్..!

- అధిక వడ్డీలు వసూలు చేస్తున్న ప్రైవేట్ ఫైనాన్స్‌లు
- చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు
- లబోదిబోమంటున్న బాధితులు



నవతెలంగాణ-వరంగల్

కుటుంబ పోషణకు ఆటో, ట్రాక్టర్, కారు తదితరవాహనాలు కొనుగోలు చేసినపేద, మధ్యతరగతి ప్రజలు వ్యాపారం, వాహనాలు సరిగా నడవక పోవడంతో ప్రైవేట్‌ఫైనాన్స్ సంస్థలకు అధిక వడ్డీలు చెల్లించలేక ప్రైవేట్‌ఫైనాన్స్ ప్రతినిధుల ఆగడాలతో ఎరేషాన్ అవుతున్నారు. ఫైనాన్స్ ఆటోలను ఇతరత్రా వాహనాలను కొనుగోలు చేయుటకు ముందస్తుగా కొంత డౌన్‌పేమెంట్ కట్టి మిగతా డబ్బులను ప్రైవేట్ ఫైనాన్స్‌లపై రుణాలు తీసుకొని వాహనాలను కొనుగోలు చేస్తుంటారు. ఇది ఇలా ఉంటే పనులు దొరక పోవటం వలన లేక ఏదైనా అనారోగ్య కారణాల వల్ల వాహనాలు నడపక పోవడంతో డబ్బులు లేక కిస్తీలు ఒక్కనెల ఈఎంఐ కట్టకున్న ఈఎంఐ చెల్లించాలని తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్న సంఘటనలు ఇటీవల పేట్రేగిపోతున్నాయి. ఆరోగ్యం కుదుటపడక, కుటుంబంసాగక ఒక విధమైన ఇబ్బంది పడుతుంటే మరో రకంగా వాహనంపై తీసుకున్న రుణము కిస్తీల రూపకంగా ఒకటి రెండు కిస్తీలు ఆగితే ఎగ్జిక్యూటివ్‌లు నానా బీభత్సం చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పలువురు బాధితులు వాపోతున్నారు. రెండు కిస్తీలు ఆగిన ఏకంగా వాహనాన్ని తీసుకెళ్లి అధికమైన వడ్డీలువేసిఅక్ర మంగా వసూలు చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ ప్రైవేట్ ఫైనాన్సర్ల ఒత్తిళ్లకు కొంత మంది బాధితులు ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు కూడా లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రైవేటు ఫైనాన్స్‌లపై చర్యలు తీసుకోవాలని పలువురు అనుకుంటున్నారు.

ప్రైవేట్ ఫైనాన్స్ లపై చర్యలు తీసుకోవాలి :



పెసర వంశీ, ఎన్టీఆర్ నగర్ వరంగల్

కొన్ని నెలల కింద వాహనం ఓ ప్రైవేట్ ఫైనాన్సులో రుణం తీసుకొని ఆటో కొనుక్కున్నాను. ప్రతినెల చెల్లించినప్పటికీ అనారోగ్య కారణం వల్ల రెండు నెలల నుండి వాహనం నడపక కిస్తీలు కట్ట లేకపోయాను. వాహనం తీసుకొని పోయారు.

రెండు ఈఎంఐలు కడతామని వెళ్తే సుమారు రూ.32 వేలకుగాను అధిక పెనాల్టీలు వేసి దాదాపు రూ.70 వేల పైగా కట్టాలని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రైవేట్ ఫైనాన్స్‌ల ఆగడాలకు అడ్డుకట్టవేసి సంబంధిత ఉన్నతాధికారు చర్యలు తీసుకోవాలి.

యువకుడి వేధింపులతో గర్భిణీ ఆత్మహత్య

- న్యాయం కోసం కుటుంబసభ్యుల ధర్నా, రాస్తారోకో
- మృతికి కారకులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్





నవతెలంగాణ-ఖానాపురం

వివాహంచేసుకొని భర్తతోఅన్యోన్యంగా జీవనం కొనసాగిస్తున్న మహిళను సొంత గ్రామానికి చెందిన వ్యక్తి వేధింపులకు గురిచేయడంతో అవమానం భరించలేక మూడు అనుష అలియాస్ బుల్లి(25) అను గర్భిణి ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన మండలంలోని బండమీది తండా గ్రామంలో చోటుచేసుకుంది. బుల్లి మృతికి కారకులైన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని కోరుతూ కుటుంబ సభ్యులు మృతదేహంతో మండలకేంద్రంలోని జాతీయ రహదారి 365పై బస్టాండ్ కూడలిలో ధర్నా, రాస్తా రోకో నిర్వహించారు. వివరాల్లోకి వెళితే మండలంలోని మనుబోతుల గడ్డ గ్రామానికి చెందిన భూక్య డోలి అలియాస్ ఈర్యా తన కుమార్తె అనూషని బండమీది మామిడి తండాకు చెందిన మూడురమేష్ తో వివాహం జరిపించారు. వారి జీవనం అన్యోన్యంగానే జరుగుతున్న క్రమంలో మనుబోతుల గడ్డకు చెందిన ఉస్మాన్ పాషా అను వ్యక్తి అనుషను వేధింపులకు గురిచేస్తూ తన వద్ద కొన్ని ఫొటోలు ఉన్నాయని, అనుషతో దిగిన ఫోటోలను చూపిస్తానంటూ బెదిరిస్తూ అనుషభర్త రమేష్‌కు తెలపడంతో భార్యాభర్తల మధ్య విభేదాలు మొదలై గొడవలకు దారితీసాయి. ఈ విషయంపై మృతురాలి తండ్రి డోలి స్థానిక సర్పంచ్‌తో పాటు పెద్దమనుషులను ఆశ్రయించగా పంచాయతీ నిర్వహించి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు కలిసి పంచాయితీ చేసి ఉస్మాన్ పాషాను ప్రవర్తన మార్చుకోవాలని మందలించినప్పటికీ తన ప్రవర్తన మార్చుకోకుండా అనుషను గూర్చి దుష్ప్రచారం చేస్తుండడంతో అవమానం భరించలేక గత సోమవారం అనూష పురుగులమందు తాగడంతో గమనించిన కుటుంబ సభ్యులు చికిత్సనిమిత్తం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతూ అనుష ఆదివారం రాత్రి మృతి చెందింది. పోస్టుమార్టం అనంతరం సోమవారం మృతదేహాన్ని మండల కేంద్రానికి తీసుకువచ్చి అనూష మృతికి కారకులైన ఉస్మాన్ పాషాతోపాటు మరో ఐదుగురు వ్యక్తులపై అట్రాటిసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ కుటుంబ సభ్యులు బంధువులు ధర్నా, రాస్తారోకో చేపట్టారు.

సమాచారం తెలుసుకున్న దుగ్గొండి సీఐ సూర్య ప్రసాద్, నర్సంపేట సిఐ పులి రమేష్, నర్సంపేట ఎస్సై నరేష్‌లు సంఘటన స్థలానికి చేరుకుని ధర్నాను విరమింప చేసేందుకు ప్రయత్నించారు, కానీ ససేమీరా వినకపోవడంతో నర్సంపేట ఏసిపి సంపత్ రావు సంఘటనల స్థలానికి చేరుకొని మతికి కారకులైన వారిపై తగుచర్యలు తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు.

మృతురాలు అనూష స్వగ్రామమైన మనుబోతులగడ్డకు వెళ్ళిన సిఐలు, ఏసిపి భూక్య అనుష అలియాస్ బుల్లి మృతిపై విచారణ చేపట్టారు.

జాతీయ యువ పురస్కారం అందుకున్న జక్కి శ్రీకాంత్



నవతెలంగాణ-వర్ధన్నపేట

కర్ణాటక రాష్ట్రం హుబ్లీ ధార్వాడ్ జిల్లాలో ఈనెల 12వ తారీకు నుండి 16వ తారీకు వరకు జరిగిన జాతీయ యువజన ఉత్సవాల్లో భాగంగా సోమవారం జాతీయ యువ పురస్కారాలను ప్రధానం చేయడం జరిగింది. భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనపరిచిన యువతకు అవార్డులు ప్రధానం చేయడం జరుగుతుంది. దానిలో భాగంగా 2019-20 సంవత్సరానికిగాను అవార్డులను ప్రధానం చేయడం జరిగింది. ఈ అవార్డులో భాగంగా తెలంగాణ రాష్ట్రం వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లికి చెందిన జక్కి శ్రీకాంత్‌కు జాతీయ యువ పురస్కారాన్ని ప్రధానం చేయడం జరిగింది. ఈపురస్కారాన్ని భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రివర్యులు అనురాగ్ సింగ్ ఠాగూర్, కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలు మరియు గనులశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి, కర్ణాటక గవర్నర్ తవర్‌చంద్ గెహ్లాత్ కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై చేతుల మీదుగా అవార్డు ఇవ్వడం జరిగింది. అనంతరం జాతీయ యువ పురస్కార గ్రహీత జక్కి శ్రీకాంత్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా తాను చేస్తున్న సేవను గుర్తించి భారత ప్రభుత్వం జాతీయ యువ పురస్కారాన్ని ఇవ్వడం చాలా సంతోషకరమని తాను అనేక సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించి యువతకు ఆదర్శంగా నిలిచాను దేశ యువత సామాజిక సేవలో ముందు ఉండాలని కోరారు తాను విద్య వైద్య రంగాల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించానని యువతకు కావలసినటువంటి స్వయం ఉపాధి కార్యక్రమాలపై అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంపై భారత ప్రభుత్వం సంతోషం వ్యక్తంచేసి మాకు ఈ అవార్డు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ అవార్డు తనకి ఎంతో స్ఫూర్తిదాయకమని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించడం కోసం అవార్డులను ప్రోత్సహిస్తుందని అన్నారు. తనకు సహకారం అందించిన తల్లిదండ్రులకు గ్రామ ప్రజలకు అధికారులకు నెహ్రూ యువ కేంద్రం అధికారులకు ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

సేంద్రియ వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన విదేశీ ప్రతినిధులు



నవతెలంగాణ-ఐనవోలు

గర్మిళ్ల పెల్లి గ్రామంలో బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో కెనడా దేశం నుండి బాలవికాస సంస్థ వ్యవస్థాపకురాలు బాల తెరిసా ఆంధ్ర జింగ్రాజ్, కెనడా దేశపు ప్రతినిధులు గర్మిళ్ల పెల్లి గ్రామాన్ని సోమవారం సందర్శించడం జరిగింది. 2017 వ సంవత్సరం నుంచి బాలవికాస సంస్థ సహకారంతో గర్మిళ్లపల్లి గ్రామంలో 90 మంది రైతులు సేంద్రియ వ్యవసాయాన్ని చేపట్టి విజయవంతంగా తక్కువ పెట్టుబడితో శ్రేష్టమైన ఆరోగ్యవంతమైన దిగుబడులు పొందడం జరుగుతుంది. గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు సేంద్రియ వ్యవసాయ సంఘ సభ్యులు అందరూ కలిసి కెనడా నుంచి విచ్చేసిన ప్రతినిధులకు బోనాలు, బతుకమ్మలు, మంగళ హారతులతో స్వాగతంపలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో బాలవికాస సంస్థ వ్యవస్థాపకురాలు బాలథెరిసాజింగ్రాస్ మాట్లాడుతూ ఈ గ్రామంలో బాలవికాస సంస్థ చెరువు పూడికలు, వాటర్ ట్యాంక్, మహిళ సంఘాలు స్కూళ్లలో ఇతర ఇతరకార్యక్రమాలు వంటి అనేక పథకాలను గర్మిళ్లపలి గ్రామం నందు పేద ప్రజల అభివృద్ధికి నిమిత్తం అమలు చేశామన్నారు.

భవిష్యత్తు కాలంలో సేంద్రియ వ్యవసాయం, సేంద్రియ ఉత్పత్తులు, తప్పనిసరి కావున సేంద్రియ వ్యవసాయ పద్ధతులు విధిగా పాటించి వ్యవసాయం చేయాలని తద్వారా పర్యావరణం నాణ్యమైన ఉత్పత్తులు మంచి ఆరోగ్యాన్ని అందరు పొందుతారని తెలియజేస్తూ సేంద్రియ రైతులను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన బాలవికాస ప్రతినిధులకు గ్రామ ప్రజాప్రతినిధులకు గ్రామ ప్రజలకు సేంద్రీయ సంఘ లీడర్లు కట్ట మధుసూదన్ రెడ్డి, గబ్బెటం ఎల్లమ్మ, ఉప్పలమ్మ, నాగమ్మ, రమ్య తదితరులకు కతజ్ఞతలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ప్రతాపరెడ్డి, ఎంపిటిసి మౌనిక దేవేందర్ రెడ్డి, గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు, యువకులు, వార్డ్ మెంబర్లు, బాలవికాస ఆర్గానిక్ ప్రోగ్రాం మేనేజర్ పిట్టల తిరుపతి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ మూల మహేష్, బాలవికాస ప్రతినిధులు శంషుద్దీన్, ప్రవీణ్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

నేత్ర సంరక్షణతోనే అంధత్వ లోపాన్ని అరికట్టవచ్చు



నవతెలంగాణ-హసన్‌పర్తి

నేత్ర సంరక్షణతోనే అందత్వ లోపాలను అరికట్టవచ్చని 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివ కుమార్ అన్నారు. గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం నేతాజీ శిశు మందిర్‌లో సోమవారం హసన్‌పర్తి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శరత్ నేత్ర వైద్య సిబ్బంది నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మానవుడి శరీరంలో నేత్రాలు ప్రధానమైనవని వాటిని జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అంతేకాకుండా నేత్రదానం చేసి ఇంకొకరికి చూపును ప్రసాదించేందుకు కృషి చేయాలని దాతలను కోరారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 200 మంది మహిళలు, పురుషులు, 50 మంది విద్యార్థులు కంటి పరీక్షలు చేయించుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ ప్రెస్ క్లబ్ పాలక వర్గ సభ్యుడు కందుకూరి సంజీవ్, శరత్ కంటి ఆసుపత్రి ఆప్తాల్మిక్ కోఆర్డినేటర్లు ఇందూరి హుషాంక్, కె.నవీన్‌కుమార్, హసన్‌పర్తి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మారపల్లి రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆకుతోట రమేష్, వాకర్లు ఆరెల్లి వెంకటస్వామి, ఆకుతోట దయాకర్, వేల్పుల సంపత్ యాదవ్, కోడెల మురళి, ఆకుతోట చంద్రమౌళి, శీలం రమేష్, దాడి సదానందం, వలుస జ్ఞానేశ్వర్, సయ్యద్ అహ్మద్, దండుగుడుం రాజ్ కుమార్, వాకర్స్ పాల్గొన్నారు.

లకుమ్ తరస్వీకి డాక్టరేట్

నవతెలంగాణ-హసన్‌పర్తి

కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో సీఎస్ఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న లకుమ్ తరస్వీకి విజయవాడ కేఎల్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అశోక్‌రెడ్డి, కళాశాల యాజమాన్యం, బోధనబోధనేతర సిబ్బంది, విద్యార్థులు ఆమెను అభినందించారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ



నవతెలంగాణ-మట్టెవాడ

బిఎస్పి భారతదేశ చీఫ్ బహన్ కుమారి మాయావతి జన్మదిన వేడుకలు వరంగల్ జిల్లాలో అట్టహాసంగా బిఎస్పి వరంగల్ జిల్లా శ్రేణులు సీకెఎం అస్పత్రిలో నిర్వహించారు. సంక్రాంతి పండుగ రోజు బహన్ మాయావతి జన్మదినం సందర్భంగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లాలో సీకెఎం హాస్పిటల్ లో గర్భిణీ స్త్రీ లకు అందరికి పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మంద శ్యామ్ మాట్లాడుతూ మాయావతి సేవా స్ఫూర్తిని కొనియాడుతూ మాయావతి ఉత్తరప్రదేశ్ లో తాను 4 సార్లు ముఖ్యమంత్రిగా చేసిన సేవలు, కార్యక్రమాలు ఎంతో గొప్పయని అన్నారు. భారతదేశానికి ఇటువంటి సామాజిక స్పృహ వున్న, పేదల బహుజనుల పక్ష పాతి, ఎగువ వర్ణాల పేద ప్రజలు, బహుజనుల గురించి ఆలోచించే పార్టీ దేశంలో కేవలం బిఎస్పి మాత్రమే ఉన్నదన్నారు. వచ్చే సాధారణ ఎన్నికల్లో తాము ముందు వరుసలో ఉండి, రాష్ట్ర, దేశ రాజకీయ లల్లో పెను మార్పులు తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమలో వరంగల్ తూర్పు మహిళా కన్వినర్ సోమ లక్ష్మి, వరంగల్ తూర్పు అధ్యక్షులు జన్ను భరత్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు వనం మహేందర్, వరంగల్ మండల మహిళాకన్వీనర్ పోతూలూరి మౌనిక, వరంగల్ తూర్పు ప్రధాన కార్యదర్శి జన్ను అనిల్, వరంగల్ లోని పలు డివిజన్ ల అధ్యక్షులు లోకేష్, శ్రీకాంత్, రాజ్‌కుమార్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు ఎమ్మెల్యే బహుమతుల ప్రదానం



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని కల్లేడ గ్రామంలో సహృదయ సేవా సమితి అధ్వర్యంలో నిర్వహించినసంక్రాంతి ముగ్గుల పోటీల కార్యక్రమంలో భాగంగా సోమవారం విజేతలకు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ బహుమతులు ప్రదానంచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమల, వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, రైతుబంధు సమన్వయ కమిటీ మండల అధ్యక్షుడు చిన్నపాక శ్రీనివాస్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లక్కమారి కాపు క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆత్మకూర్

మండలంలోని అక్కంపేట గ్రామానికి చెందిన లక్కమారి కాపు 2023 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆదివారం అగ్రంపహాడ్ సమ్మక్క సారలమ్మ ప్రాంగణంలో సంఘం అధ్యక్షులు ఎరుకల అశోక్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు పాల్గొని ఆవిష్కరించారు.అనంతరం అధ్యక్షుడు ఎరుకల అశోక్ మాట్లాడుతూ లక్కమారి కాపులందరూ ఐక్యంగా ఉండి రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కడుదుల రాజేందర్,ప్రధాన కార్యదర్శి అశోక్, కమిటీ సభ్యులు కడుదుల రాజేందర్,ఎరుకల రాకేష్ పెండ్లి మహేష్,విజేందర్ ఎరుకల రఘు,రాజు,కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ జెడ్పీటీసీకి కీర్తిరెడ్డి పరామర్శ



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కొప్పులకు చెందిన మాజీ జెడ్పిటిసి దేవు సాంబయ్య తల్లి లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించింది. సోమవారం బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి సందర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మాజీ జడ్పిటిసి కి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం తహరాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు భూర ఈశ్వరయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని సందర్శించి పరామర్శించారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆమె వెంట నాయకులు మొగిలి, రమేష్, రామకృష్ణ, నాగరాజు, మహేష్, రాకేష్ రెడ్డి, సత్యనారాయణ, సుమన్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మంత్రి, ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-నెక్కొండ రూరల్

రెడ్లవాడలో మాజీ సర్పంచ్ అన్నమనేని సంతోష్ కుమార్ అమ్మమ్మ జలగం సుగుణమ్మ మృతికి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్యే ఆరూరి రమేష్ లు సంతాపం ప్రకటించారు. రెడ్లవాడలో జరిగిన దశదినకర్మ కార్యక్రమానికి హాజరై బాధిత కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు. నెక్కొండ ప్రజా ప్రతినిధులు జలగం సంపత్‌రావు,రావుల శ్రీలత ప్రసాద్, సంగం సూరయ్య, మారం రాము, రవీందర్ రెడ్డి, సారంగం, సోమయ్య,రాజిరెడ్డి,సంతోష్, చెన్నకేశవరెడ్డి, వీరభద్రయ్య, విజయ్ కృష్ణారావు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే దొంతి పరామర్శ

జలగం సుగుణమ్మ మృతికి మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సంతాపం ప్రకటించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. పిసిసి సభ్యులు రంజిత్ రెడ్డి, మండల, పట్టణ అధ్యక్షులు అశోక్ , హరిప్రసాద్, లక్ష్మణ్, తిరుమల్, దేవేందర్‌రావు, రఘు తదితరులు పరామర్శించారు. అలాగే నెక్కొండకు చెందిన బండి దూడయ్య ఇటీవల మృతి చెందగా బాదిత కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే దొంతి పరామర్శించి సంతాపం తెలిపారు.

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దంపతులు



నవతెలంగాణ-దామెర

దామర మండలం ఉరుగొండ గ్రామ శివారులో ప్రతి ఏటా జరిగే శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జాతరను పరకాల ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి కుటుంబ సమేతంగా సందర్శించారు. స్వయంభూమాతగా వెలిసిన స్వామివారికి ఎమ్మెల్యే దంపతులు పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిమాన్వితుడైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించినందుకు ప్రజాప్రతినిధులకు అధికారులను అభినందించారు. జాతర ప్రాంగణంలో వీణ మెడికేర్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన హాస్పిటల్స్ సిబ్బందిని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాగితాల శంకర్, మండల దళితబంధు చైర్మన్ కృష్ణమూర్తి, వైస్ ఎంపీపీ జాకీర్‌అలీ, సర్పంచ్ గోగుల సత్యనారాయణరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

కంటి వెలుగును విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నడికూడ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండోవిడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ అన్నారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు సోమవారం స్థానిక రైతు వేదికను సర్పంచ్ ఊర రవీందర్ రావు ఆధ్వర్యంలో స్పెషల్ ఆఫీసర్, మండలాధికారులు పరిశీలించారు. ప్రభుత్వ ఉన్నత శ్రేణి వైద్య అధికారి డాక్టర్ ప్రదీప్‌కుమార్ అధ్యక్షతన వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ వెంకట్ నారాయణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆప్తమాలజిస్ట్ డాక్టర్ బాలకృష్ణ, హెచ్ఈవో డా.సంపత్, హెల్త్ ఆఫీసర్ డా.ఎలిజబెత్, ఎఎన్ఎం విజయలక్ష్మి, కార్యదర్శి సందీప్, ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఐనవోలు క్షేత్రం .... భక్తజన సందోహం



నవతెలంగాణ-వరంగల్ డెస్క్ / ఐనవోలు

జానపదుల జాతరగా ప్రసిద్ధి చెందిన భక్త జన వల్లభుడు ఐనవోలులోని శ్రీమల్లికార్జున స్వామి జాతర మహోత్సవాలు అతి వైభవంగా సాగుతున్నాయి. శివసత్తుల పూనకాలు.. ఒగ్గు పూజారుల డోలు వాయిద్యాలు, ఢమరుక నాదాల మధ్య శ్రీమల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణం భక్తజన సంద్రమైంది. సంక్రాంతి పురస్కరించుకుని వివిధ ప్రాంతాల నుంచి ఆదివారం భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామి వారికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. దేవేరులను దర్శించుకుని భక్తి పారవశ్యంతో తన్మయత్వం చెందారు. ప్రత్యేకంగా తయారు చేసిన బోనాలను నెత్తిన పెట్టుకుని శివసత్తులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. మూలవిరాట్ శ్రీమల్లికార్జున స్వామిని కిరీటం, కవచం, సుగంధ ద్రవ్యాలు, పుష్పాలతో దేదీప్యమానంగా అలంకరించారు. దేవాలయం, తోరణాలతో పాటు ఆలయ ప్రాంగణమంతా విద్యుత్ వెలుగులతో కాంతులీనుతూ సుందరంగా గోచరిస్తోంది. భక్తుల రాకతో ప్రముఖ శైవ క్షేత్రమైన ఐనవోలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. పట్నాలు, బోనాలతో కళకళలాడుతోంది.

ఐలోని మల్లన్న దండాలు.. నన్నేలు నాతండ్రి దండాలు.. గండాలు తీరితే గండదీపం పెడతాం. కోరికలు తీరితే కోడెలను కడతాం.. పంటలు పండితే పట్నాలు వేస్తాం.. అంటూ ఐనవోలు జాతర ఉత్సవాల్లో శివసత్తులు, భక్తులభక్తి పారవశ్యపూనకాలు హోరెత్తాయి. తరలివచ్చిన అశేష భక్త జనులచే కిక్కిరిసిపోయింది. సంక్రాంతి రోజున స్వామి వారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. కాగా, స్వామివారిని ఎమ్మెల్సీ కడియం శ్రీహరితో పాటు పలువురు ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ ప్రతినిధులు, అధికారులు, దర్శించుకుని మొక్కులు చెల్లించారు.

ఒగ్గు పూజారుల ప్రత్యేకత...

మల్లన్న జాతర ఉత్సవాల్లో ఒగ్గు పూజారులకు ప్రత్యేక స్థానం ఉంది. మల్లికార్జునస్వామి కల్యాణాన్ని ఒగ్గు పూజారులే నిర్వహిస్తారు. పట్నంవేసి కల్యాణం నిర్వహించడం వారు హక్కుగాపొందారు.ఒగ్గువాద్యం, మెడలోజగ్గు,నుదుటన బండారు(పసుపు), కుడిచేతికి గవ్వల దర్శనం ధరించి ఉంటారు.

ప్రత్యేక ఆకర్షణగా రథోత్సవం, ప్రభ బండ్ల ప్రదర్శన...

స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో రథోత్సవం, ప్రభ బండ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆదివారం రాత్రి అట్టహాసంగా సాగింది. చుట్టు పక్కల గ్రామాల రైతులు ఎడ్లను ముస్తాబు చేసి బండిని అందంగా అలంకరించుకుని జనరేటర్, సౌండ్ సిస్టం, విద్యుద్దీపాలతో జాతరకు వచ్చాయి. జాతరలో మరో ఘట్టం షిడే రథం ఊరేగింపు ప్రదర్శన. వంశపారంపర్యంగా మార్నేని వంశస్తుల ఇంటి నుంచి ఈ రథం వచ్చిన తరువాతే.. గ్రామస్తుల బండ్లు ఆలయం చుట్టూ తిరుగుతాయి. ఇది తరతరాలుగా ఆచారంగా వస్తోంది.

షిండే రథాన్ని డీసీసీబీ చైర్మన్ మార్నేని రవిందర్ రావు

- జాతరకు పోటెత్తిన భక్తజనం
- భారీగా తరలివచ్చిన భక్తులు
- సంక్రాంతి వేళ.. హోరెత్తిన జాతర
- ఆకట్టుకున్న రథోత్సవం, బండ్ల ప్రదర్శనలు
- ఉప్పొంగిన భక్తి పారవశ్యం
- మము సల్లంగ చూడాలంటూ భక్తుల వేడుకోలు

కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. రథం. ప్రభ బండ్లు ముందు భాగాన భక్తుల నృత్యాలు, భజన కీర్తనలు, మల్లన్న నామ స్మరణల మధ్య ఆలయం చుట్టూ తిరిగాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వివిధ శాఖల అధికారులు చర్యలు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందో బస్తు నిర్వహించారు.

మకర సంక్రాంతి పూజలు..

మకర సంక్రాంతి పురస్కరించుకుని సోమవారం ఆలయంలో స్వామి వారికి ప్రధాన అర్చకులు, పూజారులు ప్రత్యేక పూజలు, అర్చనలు గావించారు. మహాన్యాసపూర్వక, పూర్వ ఏకాదశ రుద్రాభిషేకాలు, మహానివేదన, మంత్రపుష్పం వంటి విశిష్ట పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు మంగళవారం ఆలయంలో స్వామి వారికి మహా సంప్రోక్షణ నిర్వహించనున్నారు. ఈనెల 13న ప్రారంభమైన ఈ జాతర మహోత్సవాలు జానపదుల భక్తి విశ్వాసాలకు సమున్నత సూచిక.. ఐనవోలు మల్లన్న వేడుకగా చెప్పవచ్చు.

రంగురంగుల పూలతో పెద్దబండి అలంకరణ



నవతెలంగాణ-ఐనవోలు

మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు మల్లనను దర్శించుకోవడానికి ఆదివారం ఉదయం నుంచి భక్తులు తాకిడి ఎక్కువైంది. మకర సంక్రాంతి ఒకరోజే ఐదు లక్షల పైచిలుకు మల్లన్న దర్శించుకోవడానికి వచ్చినట్ల ఆలయాల అధికారులు తెలిపారు. రాష్ట్రాల నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా వచ్చి భక్తులు మల్లన్నను దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా 16 డిపార్ట్మెంట్లతో కూడిన అధికారులు భక్తులకు సేవలు అందించినట్లు ఈవో నాగేశ్వరరావు తెలిపారు. ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి జాతరలో ముఖ్యమైన ఘట్టం మార్నేని వంశస్తుల బండి రంగురంగుల పూలతో అలంకరనై డప్పు చప్పుళ్ళు, డీజే పాటలతో హనుమాన్ గుడి నుండి రాత్రి 9 గంటలకు మార్నేని వంశస్థుల ఇంటివద్ద నుండి రంగురంగుల పూలతో అలంకరించి వీధులలో ఊరేగిస్తూ ఆలయ ప్రాంగానికి చేరుకుంది. ఈ పెద్ద బండి ఊరేగింపులో డిసిసిబి చైర్మన్ మార్నేనేని రవీందర్ రావు, వంశస్థులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు మధ్య ఊరేగింపు కొనసాగింది. ఈ ఊరేగింపు చూడడానికి ఆదివారం రాత్రి చుట్టూ ప్రక్కల ప్రాంతాల నుండి యువకులు పెద్దఎత్తున చేరుకుని ఊరేగింపులో పాల్గొన్నారు.

ఆత్మీయ సన్మానం



నవతెలంగాణ-మట్టెవాడ

రంగలీల మైదానం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఇటీవలఎన్నికై ప్రమాణ స్వీకారం చేసిన బిఎస్ఐ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బొమ్మల్ల అంబేద్కర్ ని సోమవారం భారతీయ బౌద్ధ మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షుడు వెలుగొండ రాములు ఆధ్వర్యంలో కమిటీ నాయకులు అంబేద్కర్ స్వగహంలో కలుసుకొని ఆత్మీయసత్కారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగనీల మైదానంవాకర్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నికైన బొమ్మల అంబేద్కర్ అధ్యక్షతన వాకర్ అసోసియేషన్ మరింత అభివృద్ధి చెందాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఐ వరంగల్ జిల్లాప్రధాన కార్యదర్శి అంక్కేశ్వరపు కుమార్, కోశాధికారి గద్దె కొమురయ్య, నాసం రాజు, తదితరులు పాల్గొన్నారు.

చీఫ్‌విప్‌కు బీఆర్ఎస్ నేతల శుభాకాంక్షలు



నవతెలంగాణ-నడికూడ

నడికూడ మండల బిఆర్ఎస్ అలాగే నాగుర్ల యువసేన నాయకులు హన్మకొండ లోని బాలసముద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ హనుమకొండ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క ఇచ్చి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి నా వంతుగా ఎలాంటి సహాయ సహకారాలైనా అందిస్తానని అన్నారు. ఎప్పుడు మీకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల బిఆర్ఎస్, నాగుర్ల యువసేన నాయకులు డాక్టర్ లోకటి నగేష్, వంకేరాజు, విజయ్‌కుమార్,లొకాటి శ్రీనివాపాల్గొన్నారు.

'అజర' ఆసుపత్రిలో నాలుగేళ్ల చిన్నారికి అరుదైన గుండె శస్త్రచికిత్స



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

వరంగల్లో మొట్టమొదటి సారిగా నాలుగు సంవత్సరాల వయస్సు గల చిన్నారికి గుండెలో రంధ్రం మూసివేయడం కొసం అజర హాస్పిటల్లో శస్త్ర చికిత్స జరిగింది. సహజంగా గుండెలో రంధ్రంఅనేది జన్మతః వచ్చే అవకాశం ఉంది. దీనిని ఆరు నెలల వయసు లోపు శస్త్రచికిత్స ద్వారా నయం చేయాలి. కానీ ఈ చిన్నారి కుటుంబ సభ్యులకు సరైన అవగాహన లేక చికిత్సను వాయిదా వేయడం జరిగింది.దీని వల్ల ఆరంధ్రం వయస్సుతో పాటు పెరుగుతూ వచ్చి చిన్నారికి తీవ్ర అస్వస్థతకు దారి తీసింది. హైదరాబాదుకు తీసుకు వెళ్లి చూపించగా, శస్త్ర చికిత్స సంబంధించిన రిస్కుకు, మరియు ఖర్చుకు భయపడి కుటుంబ సభ్యులు నిస్సహాయ స్థితిలో వరంగల్ లోని అజర హాస్పిటల్ గుండె వైద్యులను సంప్రదించారు, వారికుటుంబ సభ్యులకు ధైర్యం ఇచ్చి భరోసాతో అజర హాస్పిటల్ యాజమాన్యం ఆరోగ్యశ్రీలో ఉచితంగా శస్త్ర చికిత్స జరిగేలా చూశారు.కార్డియోథొరాసిక్ సర్జ న్ డాక్టర్ రిషిత్ మరియు డాక్టర్ ఎ సజన్ మాట్లాడుతూ ఇన్నాళ్లు చికిత్స వాయిదా చేయడం వల్ల గుండెలోని రంధ్రం ఒకరూపాయి బిళ్ళంత పెద్దగా ఉంది, ఊపిరితిత్తులపై కూడా తీవ్రమైన ఒత్తిడి రావడం జరిగిందని ఇలాంటి క్లిష్టమైన శస్త్ర చికిత్సకు అనస్థీషియా బందం, పిల్లల వైద్యులు, నర్సులు మరియు అధునాతన సౌకర్యాలు చాలా అవసరమని చెప్పారు. ఇవన్నీ అజర హాస్పిటల్లో ఉండడం వల్ల ఈ శస్త్ర చికిత్స విజయవంతం అయిందని హాస్పిటల్ యాజమాన్యానికి వైద్య బృందానికి కతజ్ఞతలు తెలిపారు.

వందేభారత్ రైలు పేరుతో రాజకీయాలా.?

ముందు పుష్ పుల్ రైలును పునరుద్ధరించండి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు

నవతెలంగాణ-హన్మకొండ

వందేభారత్ రైలు పెద్దోళ్ల రైలు అని, పేదోడి రైలు కాదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు అన్నారు.హనుమకొండ సిపిఐ జిల్లా సమితి సమావేశం సోమవారం బాలసముద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో రైలు రాజకీయం విపరీతంగా సాగుతున్నదని, రైలు ఆగే దగ్గర, ఆగని వద్ద గులాబీ,కాషాయ జెండాలు పోటీ పడి హంగామా చేస్తున్నారని అన్నారు. వందే భారత్ రైలు ప్రధాని మోడీ ప్రారంభించడం, దానికి ఎక్కడ లేని బ్రాండ్ తీసుకొచ్చి ప్రచారం చేస్తున్నారని,దేశంలో ఈ రైలుతో లక్షలాది మందికి ఉపాధి కల్పించినట్లు కాషాయ రంగులు పొంగిపొర్లుతున్నాయని అన్నారు. వందే 'భారత్' రైలు టికెట్ ధరలు సామాన్యులకు అందుబాటులో లేవని,వందేభారత్ అని దేశం పేరు పెట్టి మరీధర దంచేస్తున్నారన్నారు. ప్రతి రోజు పొద్దుగాలనే వరంగల్ నుంచి హైదరాబాద్ వెళ్లేందుకు సామాన్యలకు సౌకర్యవంతంగా ఉన్న పుష్‌పుల్ రైలును కరోనా కాలం నుంచి రద్దు చేసారని, దానిని వెంటనే ప్రారంభించాలని,రైల్వే శాఖ పై ఒత్తిడితెచ్చి పుష్‌పుల్ రైలును వరంగల్ నుంచి తిరిగి ప్రారంభం చేయించలేని లీడర్లంతా ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.

ఈ సమావేశంలో సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి మద్దెల ఎల్లేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు మండ సదాలక్ష్మి .ఊటుకూరి రాములు. దుప్పటి సాంబయ్య కర్రే లక్ష్మణ్ నకిర్త ఓదేలు మంచాల రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

కుటుంబాన్ని ఆదుకోవాలి : జీఎంపీఎస్ నేత లింగయ్య

నవతెలంగాణ-మట్టెవాడ

మండలంలోని దండేపల్లి కి చెందిన మాదం బిక్షపతి గొర్రెలు చనిపోయి నష్టపోయిన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గొర్రె ల మేకల పెంపకం దారుల సం ఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా ఉపాధ్యక్షులు కాడబోయిన లింగ య్య వేల్పుల రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధిత కుటుం బంతో కలిసి పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కెవి నారాయణకు జేడి ఆఫీస్ లో సోమవారం వినతి పత్రం అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వారి కుటుంబానికి జీవనాధారం లేదని ప్రభుత్వం సహాయం చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వంగ రమేష్, పెద్ద బోయిన నాగరాజు, బాధితులు మాదం బిక్షపతి పాల్గొన్నారు.

కంటి వెలుగుపై విస్తృత ప్రచారం చేయాలి



నవతెలంగాణ-నర్సంపేట


కంటి వెలుగు కార్యక్రమంపై విస్కృత ప్రచారం చేయాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. నల్లబెల్లి మండల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ముద్రించిన కంటి వెలుగు కార్యక్రమం ప్రత్యేక పోస్టర్‌ను క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆవిష్కరించారు. సీఎం కేసీఆర్ ఆలోచనల నుంచి వచ్చిన కంటి వెలుగు కార్యక్రమం ఉద్దేశం ఇంటింటా చేరువయ్యేలా ప్రచారం చేయాలని ఇందుకు బీఆర్ఎస్ శ్రేణులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ వైఎస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, నల్లబెల్లి జెడ్పీటీసీ పెద్ది స్వప్న, ఎంపీపీ ఊడ్గుల సునిత ప్రవీణ్, నల్లబెల్లి సర్పంచ్ నానాయబోయిన రాజారామ్, వైస్ ఎంపీపీ గందె శ్రీనివాస్ గుప్తా, మున్సిపల్ వైఎస్ చైర్మన్ మునిగాల వెంకట్ రెడ్డి, బీరం సంజీవరెడ్డి, నాగెల్లి వెంకట నారాయణగౌడ్, గుంటి కిషన్, దార్ల రమాదేవి, కోమండ్ల భద్రయ్య, గోనె శ్రీదేవి, పుట్టపాక కుమారస్వామి, బత్తిని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు దేవస్థానం ఈవోకు వినతి పత్రం




నవతెలంగాణ-ఐనవోలు

శ్రీ మల్లికార్జున దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ కమిటీ నియామకం జీవోను, హైకోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించి ట్రస్ట్ బోర్డ్ ప్రతిపాదిక సభ్యులు, చైర్మన్‌గా అనధికారికంగా కొనసాగడానికి వీలులేదని, మండల కాంగ్రెస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సమ్మెట మహేందర్‌గౌడ్, కూస చిరంజీవి రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు యాకరసాంబయ్య, కాంగ్రెస్ నాయకులు కూస రాజులు ఈవో అద్దంకి నాగేశ్వరరావును కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దేవస్థానం కమిటీ చైర్మన్ మజ్జిగ జైపాల్‌ను ధర్మకర్తలుగా మిగిలిన సభ్యులను ఎలాంటి ప్రభుత్వ ఉత్తర్వులు లేకుండా బిఆర్ఎస్ పార్టీ అండదండలతో ఒత్తిడి తీసుకొని వచ్చి రాజకీయ పలుకుబడి ఉపయోగించి చైర్మన్ కుర్చీల్లో కూర్చోబెట్టారని హైకోర్టు తీర్పును గౌరవిస్తూ వీరిని వెంటనే చైర్మన్ కార్యాలయం ఖాళీ చేయించాలని డిమాండ్ చేశారు. దేవస్థానం రాజకీయాలకు నిలయంకాదని భక్తులకు పారదర్శకత సౌకర్యాలు కల్పించి నాయకుల ఆగడాలకు అడుకట్ట వేయాలని కోరారు.



ఆలేటి ఎల్లవ్వకు మొక్కులు తీర్చుకున్న భక్తులు





నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని బమ్మెర శివారులో గల ఆలేటి ఎల్లవ్వ జాతర భక్తులతో కిక్కిరిసింది. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మూడు రోజులపాటు జరిగే ఆలేటి ఎల్లవ్వ జాతర సోమవారం జనసంద్రంగా మారింది. పాలకుర్తి మండలంతో పాటు మరో ఆరు మండలాల నుండి భక్తులు బోనాలతో వేలాదిగా తరలివచ్చి ఎల్లవ్వను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.జాతరలో అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా వర్ధన్నపేట ఏసిపి సుందరగిరి శ్రీనివాసరావు పర్యవేక్షణలో పాలకుర్తి సీఐ దేవనపల్లి విశ్వేశ్వర్, పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల ఎస్సైలు తాళ్ల శ్రీకాంత్, మున్నావత్ రమేష్ నాయక్, కొమురెల్లిలు బందోబస్తు నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా నిర్వహణ కమిటీచర్యలు తీసుకున్నది. ఈ కార్యక్రమంలో బమ్మెర సర్పంచ్ జలగం నాగభూషణం, ఉపస ర్పంచ్ శివరాత్రి సుధాకర్, వైస్ ఎంపీపీ ధారా శారద శంకరయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, బిఆర్ఎస్ అధ్యక్షుడు బత్తిని గోపాల్ గౌడ్, నిర్వహణ కమిటీ సభ్యులు జోగు గోపి, బానోతు రమేష్ నాయక్, మాడరాజు యాకయ్య పాల్గొన్నారు.

సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి

టీఎస్ పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ

చకతండలో ముగ్గుల పోటీలు విజేతలకు బహుమతులు అందజేత

నవతెలంగాణ-గూడూరు



సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగఅని టీఎస్ పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ అన్నారు. సోమవారం గూడూరు మండలంలోని చకతండా గ్రామపంచాయతీలో సర్పంచ్ బానోతు మంగా బాలాజీనాయక్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంకా బద్రినారాయణ హాజరై మాట్లాడారు. గ్రామీణ యువతుల ప్రతిభను వెలికితీసేందుకు ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రతిఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అలాగే దాతలు బీజేపీ యువ మోర్చా రాష్ట్రఅధ్యక్షుడు జాలోతు హుస్సేన్ నాయక్, బానోతు బాలాజీనాయక్, రంగురంగుల ముగ్గుల వేసిన యువతులను అభినందించారు. అనంతరం గెలుపొందిన విజేతలకు సంకా బద్రినారాయణ, సర్పంచ్ బానోలు మంగా బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతి రూ.3000, ద్వితీయ బహుమతి రూ. 2500, తృతీయ బహుమతి రూ.1500, నాల్గవ బహుమతి రూ.1000, ఐదవ బహుమతి రూ.500 అందజేశారు. అలాగే పాల్గొన్న ప్రతిఒక్కరికీ కన్సోలేషన్ బహుమతులు అందించారు. ఈసందర్భంగా సంకా బద్రినారాయణను గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్గ్రామ అధ్యక్షుడు లక్కం సంజీవ, ఉపసర్పంచ్ లింబా, మాజీ సర్పంచ్ బానోతు శంకర్, నిర్వాహకులు సురేశ్, సుందర్, బీట్ ఆఫీసర్ బాలు, అజ్మీర లాక్య, కోట్యా, కారోబార్ వెంకన్న, కాయితోజు భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 19న కంటి వెలుగు శిబిరాలు ప్రారంభం

మంత్రి హరీష్ రావు ఆదేశం

నవతెలంగాణ-జనగామకలెక్టరేట్





తెలంగాణలోని జిల్లాలతో పాటు జనగామ జిల్లాలో కూడా ఈనెల 19న కంటి వెలుగు శిబిరాలు ప్రారంభం అవుతాయని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి టి హరీష్ రావు ఆదేశించారు. సోమవారం ఆయన ఖమ్మం కలెక్టర్ కార్యాలయం నుంచి, హైదరాబాద్ నుండి సిఎస్ శాంతి కుమారి, డిజిపి అంజనీ కుమార్, వైద్య ఆరోగ్య ప్రిన్సిపాల్ సెక్రెటరీ రిజ్వీ, కమిషనర్ స్వేతలు కంటి వెలుగు క్యాంపులో నిర్వహణ పట్ల తీసుకోవాల్సిన చర్యలపై జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమం అమలుచేస్తున్నారన్నారు. క్యాంపుల నిర్వహణ సమయంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈనెల 18 ఖమ్మంలో సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని, జిల్లాలో 19న ఉదయం 9 గంటలకు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పీ చైర్మన్లు, జెడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్లు వారి పరిధిలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టర్, డీఎం అండ్ హెచ్ వో వాట్సాప్ గ్రూప్ల ద్వారా ప్రచారం చేసి, క్యాంపులు ప్రారంభించి, పర్యవేక్షించాలని జిల్లాలో ఉన్న వైద్య బందాలు సమీప పట్టణాలు, మండల హెడ్ క్వార్టర్లు నైట్ క్యాంపులు చేసేలా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని, ఉదయం 8:45 నిమిషాలకు తప్పనిసరిగా బృందాల సభ్యులు చేరుకోవాలని ఆదేశించారు. వైద్య బృందానికి క్యాంప్ నిర్మాణ కోసం సామాగ్రి, మందులు, కళ్ళద్దాలను అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కంటి వెలుగు శిబిరాలకు వచ్చే ప్రజలు తప్పనిసరి ఆధార్ కార్డు తీసుకువచ్చే విధంగా అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు.

చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నందున అప్రమత్తంగా కంటి పరీక్షలు నిర్వహించచేలా చర్యలు తీసుకో వాలని సూచించారు. గతంలో కంటే బృందాల సంఖ్య రెట్టింపు చేసినందున అధికంగా ప్రజలకు కంటి వెలుగు క్యాంపులు అందుబాటులో వచ్చే విధంగా అధికారులు పనిచేయాలని, ప్రజలకు సౌకర్యవంతంగా అవసరమైన ఏర్పాటు చేయాలని, చిన్న పొరపాటు కూడా జరగకుండా జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిసిపి సీతారాం సంబంధిత అధికారులతో కలిసి మాట్లాడుతూ కంటి వెలుగు క్యాంపుల నిర్వహణ సమయంలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేసే విధంగా సంభంతాధికారులకు రేఖ రాయాలని సూచించారు. జిల్లాలో కంటి వెలుగు క్యాంపుల షెడ్యూల్ తెలియజేస్తూ అవసరమైన భద్రత కల్పించాలని పోలీస్ శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రతిరోజు ఉదయం 8:30కు తప్పనిసరి కంటి వెలుగు సభ్యులు క్యాంపు ప్రదేశానికి చేరుకోవాలని ఆదేశించారు. 18వ క్యాంపు ప్రదేశంలో ట్రైలర్ నిర్వహించి క్యాంపులకు అందించిన సామాగ్రి పని పరిశీలించి సర్దిపై చేయాలని అధికారులకు ఆదేశించారు. కంటి వెలుగు నిర్వహణపై కలెక్టరేట్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. 8247847692 ఫోన్ నెంబర్తో ఏర్పాటు చేసిన ఈ కంట్రోల్ రూమ్ రెండు షిఫ్టులుగా ఉదయం ఏడు గంటల నుండి 12 వరకు, మధ్యాహ్నం 12 గంటలకు 5 గంటల వరకు సిబ్బంది అందుబాటులో ఉంటారని, ఏమైనా సందేహం ఉంటే కంట్రోల్ సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మహేందర్, డీఆర్డీఏ పీడీ రామ్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వసంత, మున్సిపల్ కమిషనర్ రజిత, ఉపవైద్యాధికారులు డాక్టర్ సుదీర్, డాక్టర్ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సర్వం సిద్ధం అన్న కలెక్టర్ శశాంక

మహబూబాబాద్ : రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఈనెల 18వ తేదీన కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లా నుండి ప్రారంభించ నట్టు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు తెలిపారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో మంత్రి మాట్లాడారు. కంటి వెలుగు 2023ను సమన్వయంతోనే విజయవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు వెల్లడించారు జిల్లాకు సంబంధించిన వివరాలను కలెక్టర్ మంత్రికి వివరించారు. జిల్లాలో ఆరు లక్షల మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు.461 గ్రామాలు 82 వార్డులలో ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు.ప్రభుత్వ భవనాలలోనే కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తాం అన్నారు.38 బృందాలకు 40 వాహనాలు ఏర్పాటు అన్నారు. ప్రతి బృందంలో 8 మంది సిబ్బంది వైద్యాధికారి ఒకరు, ఆప్తాలమిస్ట్ ఒకరు,హెల్త్ సూపర్వైజర్ ఒకరు, పారామెడికల్, ఏఎన్ఎం ఇద్దరూ, డాటా ఎంట్రీ ఆపరేటర్ ఒకరు, ఆశా కార్యకర్తలిద్దరూ మొత్తంగా ఎనిమిది మంది టీంలో ఉంటారు అన్నారు.ప్రతి కేంద్రాన్ని మాఫ్ డ్రిల్ గా ట్రయల్ రన్ నిర్వహిస్తాం అన్నారు. ఉదయం 9 గంటల నుండి ప్రారంభించే కంటి వైద్య పరీక్షలు ప్రతి రోజు 300 మందికి నిర్వహిస్తామన్నారు. జిల్లాకు రీడింగ్ కళ్ళజోడులు చేరాయి అని తెలిపారు. ప్రిస్క్రిప్షన్ కళ్ళజోడు వారం నుండి పది రోజుల్లో అందజేస్తామన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో సిబ్బంది ప్రతి ఒక్కరికీ 1500రూాలు.చొప్పున ఇస్తూ ఉచితంగా భోజన వసతిని హాస్టల్లో కల్పిస్తాం కల్పిస్తున్నాం అని తెలిపారు. సర్పంచ్లు, ఎంపిటిసిలు కార్యక్రమంలో భాగస్వామ్యం అందించి కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తాం అని, నిర్వహణ ఖర్చుల కొరకు ప్రతి కేంద్రానికి1000రూాలు కేటాయించాం అని కలెక్టర్ వివరించారు. మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ గ్రామాల్లో చాటింపులు వేయాలని ప్రజాప్రతినిధులు పాల్గొనాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, జెడ్పి సీఈవో రమాదేవి జిల్లా వైద్యాధికారి హరీష్ రాజు ఉపవైద్యాధికారులు అంబరీష మురళీధర్, డాక్టర్ సుధీర్ బిందు శ్రీ, డోర్నకల్, మరిపెడ, తొర్రూరు మున్సిపల్ కమిషనర్లు శ్రీనివాస్, సత్యనారాయణ రెడ్డి, కుమార్లు, మహబూబాబాద్ మున్సిపల్ డి ఈ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి : చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి

తొర్రూరు : కంటి వెలుగు రెండో దశ కార్యక్రమాన్ని కలిసికట్టుగా పని చేసి విజయవంతం చేయాలని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నేతత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంధత్వ నివారణ లక్ష్యంగా కృషి చేస్తుందన్నారు. రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుండి మంచి స్పందన వచ్చిందన్నారు. ఈ కార్యక్రమం దేశంలో ఏ రాష్ట్రంలో జరగడం లేదని ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే అనేక సంక్షేమ పథకాలను చేపడుతున్నారని తెలిపారు.ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయం చేసుకొని ప్రతి వార్డులో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఇది ప్రభుత్వ పథకమని 18 సంవత్సరముల పైబడిన వారు ప్రతి ఒక్కరు ఆధార్ కార్డు లేదా రేషన్ కార్డు తీసుకొని ఉచితంగా కంటి పరీక్ష చేయించుకొని కంటి పరీక్ష అద్దాలను తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం వంద రోజులు నిర్వహించబడుతుందని దీని గురించి పట్టణంలో బోర్డులు పెట్టి విస్తత ప్రచారం చేయాలని, కంటి పరీక్షలు విజయవంతం చేయడానికి ప్రతివార్డుకు ఒక వార్డ్ ఆఫీసర్, బిల్ కలెక్టర్, ఆర్పి, ఆశ అంగన్వాడి వర్కర్ను నియమించామన్నారు. శనివారం, ఆదివారం తప్ప వారంలో అన్ని రోజుల్లో క్యాంప్లు ఉంటాయన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ మీరజ్, జ్వలిత, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్న మనేని శ్రీనివాసరావు, కౌన్సిలర్లు. భూసాని రాము, తుణం రోజా,సంగీత రవి, పేర్ల యమునా జంపా, సునీత జై సింగ్, నరకూటి గజానంద్,చకిలేల అలివేలు, దొంగరి రేవతి శంకర్, కర్నె నాగజ్యోతి నాగరాజు, గుగులోత్ శంకర్, కొలుపుల శంకర్.బిజ్జాల మాధవి అనిల్, కోఆప్షన్ సభ్యులు గుండాల యాకాంతనరసయ్య, మహమ్మద్ జలీల్, కుర్ర కవిత శ్రీనివాస్, జలకం శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ రాజు, అంగన్వాడి సూపర్వైజర్ లు, ఉపాధ్యాయులు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, ఆర్పీలు,ఆశాలు, అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-కొత్తగూడ

ఈనెల 18న భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మంలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్, కొత్తగూడ గంగారం మండలాల ఇంచార్జ్ పోరిక గోవింద్ నాయక్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీల అధ్యక్ష కార్యదర్శులు, ముఖ్య కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ సభకు వచ్చే వారికి రవాణా సౌకర్యం, వాహనాల్లో వచ్చేటువంటి వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆయా గ్రామాల నుండి వచ్చేటువంటి కార్యకర్తలకు ఆయా గ్రామాల నాయకులు స్వతహాగా బాధ్యతలు తీసుకొని సమావేశం అయిపోయిన తర్వాత వారి వారి స్వగ్రామాలకు వెళ్లేంతవరకు కలిసికట్టుగా సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ కొత్తగూడ, గంగారం మండలాల అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు,ఇరుప సూరయ్య,ఒడిసిఎంఎస్ వైస్ చైర్మన్ దేసిడి శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీలు ఈసం సమ్మయ్య,దారం స్వామి, ఉద్యోగ సంఘం నాయకులు ఈసం స్వామి, ఎస్సీ సెల్ అధ్యక్షులు సల్మారి సారంగపాణి, సమన్వయకర్తలు సానికొమ్ము ఆదిరెడ్డి, ముడతనమల్లి మోహన్, కోనూరు మహేష్ గౌడ్, బల్గూరి నవీన్లతోపాటు ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.





గీతా కార్మికులకు ఇన్సూరెన్స్ చేయిస్తా

యాకయ్య కుటుంబాన్ని పరామర్శించి క్వింటా బియ్యం అందజేత

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

ఇనుగుర్తి మండల కేంద్రంలోని గీత కార్మికుడు గండు యాకయ్య గౌడ్(48) అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని ఇనుగుర్తి గ్రామ సొసైటీ అధ్యక్షులు ఉమ్మగాని మల్లయ్య, గోపా కేసముద్రం మండల అధ్యక్షులు కూటికంటి మధు, గౌడ సంఘం సభ్యులతో కలిసి పరామర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. యాకయ్య స్వర్గస్థులై నేటికి తొమ్మిదవ రోజు కాగా దశదినకర్మకు ఒక క్వింటా బియ్యం అందజేశారు. యాకయ్యకు భార్య, ఒక కూతురు సింధు, ఇద్దరు కుమారులుండగా చిన్న కుమారుడు అరుణ్ గత ఆరు సంవత్సరాల క్రితం ఆక్సిడెంట్ లో మరణించగా ఇప్పుడు ఒక్క కుమారుడు అజయ్ ఉన్నారు.ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రతీ గౌడ కుటుంబానికి అండగా ఉంటానని,స్వంత ఖర్చులతో ఇనుగుర్తి, కేసముద్రం మండల గీతా కార్మికులకు ఇన్సూరెన్స్ కొరకు ప్రణాళిక చేసుకొని ఇన్సూరెన్స్ వచ్చేలా కృషి చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం సొసైటీ ఉపాధ్యక్షులు కూటికంటి మధు సూధన్, గౌడ్ సంఘం నాయకులు బుర్ర ఉప్పలయ్య, వేముల శ్రీనివాస్, గడ్డం శ్రీకాంత్, కందునూరి వెంకటేశ్వర్లు, నాళ్ళం సుధాకర్, కందునూరి చిన్న వెంకన్న, బుర్ర సారయ్య,బుర్ర జంపయ్య,ఉమ్మగాని సోమయ్య, బొమ్మెర వెంకన్న,వేముల వీరేష్, బొమ్మెర వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యాలయంలో ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-కేసముద్రంరూరల్

ఈనెల 18 న ఖమ్మంలో జరిగే బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవ భారీ బహిరంగ సభ విజయవంతానికి కార్యాచరణ, జన సమీకరణ నేపథ్యంలో జరిగిన సమావేశంలో గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, మహబూబాబాద్ శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత దేశంలో కనివిరుగని రేంజిలో బారాస ఆవిర్భావ సన్నాహక సమావేశం చరిత్రలో నిలిచిపోవాలని, కేసిఆర్ పేరు భారతదేశం మొత్తం మార్మోగే విధంగా భారీ బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ హాజరై మన యొక్క అభిప్రాయాన్ని, మన యొక్క నినాదాన్ని దేశం నలుమూలల వినిపించేలా తరలిరావాలని బారాస కార్యకర్తలను మండల నాయకులను జిల్లా నాయకులను గ్రామస్థాయి కార్యకర్తలను వారు కోరారు.ఈ కార్యక్రమంలో నాగుర్ల వెంకన్న, నూకల నరేష్ రెడ్డి, సమ్మరావు, వద్దిరాజు కిషన్, కేసంద్రం మండల పరిషత్ చైర్మన్ ఓలం చంద్రమోహన్, జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, మహబూబాబాద్ సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు మాదారపు సత్యనారాయణరావు ఆత్మ చైర్మన్ నెహ్రూ రెడ్డి, బారాస కేసముద్రం మండల అధ్యక్షులు నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధి కోసం ఎంజిఎన్ఆర్, ఈజిఎస్ నిధులు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల అభివృద్ధి కోసం తెలంగాణ తొలి మాజీ ఉప ముఖ్యమంత్రి వర్యులు, స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు తాటికొండ రాజయ్య, మంత్రి సత్యవతి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఎంజీఎన్ఆర్, ఈజీఎస్ నిధులు చేసినట్లు ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నుండి లింగాల ఘనపురం మండలంలోని ప్రతి గ్రామానికి 10 లక్షల చొప్పున సీసీ రోడ్లు మంజూరు చేయడం జరిగింది. ఇట్టి వర్కులను అన్ని గ్రామాలకు సంభందించిన ఎంపీటీసీలు, సర్పంచ్లు కలిసి పూర్తి చేయవలసిందిగా ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఆదేశించడం జరిగింది.నిధులు విడుదల చేసిన మంత్రి దయాకర్రావు, సహకరించిన ఎమ్మెల్యే రాజయ్యకు మండల ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం

నవతెలంగాణ-రఘునాథపల్లి



మండల కేంద్రంలో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ పక్కనగల ఉపయోగం లేని ఇంటి రూమ్లో బిక్షాటన చేయు అందాజ 45 నుంచి 50 సంవత్సరాలు మధ్య వయసు గల గుర్తుతెలియని ఒక మగ వ్యక్తి దాదాపు ఐదు రోజుల క్రితం చనిపోయి శవం కుళ్ళిపోయి ఉన్నది. ఎవరైనా సంబంధిత బంధువులు ఇతని గుర్తించినట్లయితే రఘునాథపల్లి పోలీస్ స్టేషన్ వారికి తెలియజేయగలరు. ఎస్సై రఘునాథపల్లి 8712685211,87126 85035 సంప్రందించాలని తెలిపారు.

గొల్ల కురుమలను మోసం చేస్తే...

ఊరుకునేది లేదు

గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్

నవతెలంగాణ-మహబూబాబాద్

గొల్ల కురుమలకు నగదు బదిలీ చేస్తానని హామీ ఇచ్చి మభ్యపెడుతూ గొల్ల కురుమలకు నగదు బదిలీ చేయకుండా మోసం చేస్తే సహించేది లేదని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పశువర్ధక హాస్పిటల్ నందు టౌన్ కమిటీ ఆధ్వర్యంలో జిఎంపిఎస్ జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. దీనికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ జిల్లా గవర్నమెంట్ ప్లీడర్ కొంపల్లి వెంకటయ్య, పశుసంవర్ధక శాఖ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ మల్లయ్య, డాక్టర్ రాజేష్ రెడ్డి, కౌన్సిలర్లు గోగుల అనురాధ-రాజు, కోడి నాగలక్ష్మి-శ్రీనులు, చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బొల్లం అశోక్ మాట్లాడుతూ గొల్ల కురుమలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని, అలాగే రాజకీయంగా కూడా ముందుండాలన్నారు. అలాగే రాష్ట్రంలో గొర్రెలకు బదులుగా నగదు బదిలీ చేయాలని అలాగే పశువర్ధక వైద్యశాలలో మందులు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గొర్రెలకు బదులు నగదు బదిలీ చేయని యెడల గొల్ల కురుమల అందరూ ఐక్యతగా ఉండి పోరాటం నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి గొర్రెలు కావలికి 5000 రూపాయల పెన్షన్ అందజేయాలన్నారు. సొసైటీ ఎన్నికలు నిర్వహించ కుండా కాలయాపన చేయకుండా తక్షణమే సొసైటీ ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. సొసైటీ ఎన్నికలకు ముందే ప్రతి సొసైటీ సభ్యునికి ప్రభుత్వం గుర్తింపు కార్డు అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పయ్యావుల మల్లయ్య, టౌన్ కార్యదర్శి గంద్రకోటి కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబో యిన యాకయ్య, సహాయ కార్యదర్శి మహేష్, సోషల్ మీడియా కన్వీనర్ నేతుల రాకేష్, ఉపాధ్యక్షులు రఘు, సోమనబోయిన లింగయ్య, ఎడ్ల శీను, మండల కార్యదర్శి చెన్నబోయిన అశోక్, నాయకులు కసినాబోయిన శీను, మల్లేశ్, వీరన్న, ఉమేష్ చంద్ర, వెంకట్ యాదవ్, గోంద్రు మురళి తదితరులు పాల్గొన్నారు.



ఎంపీపీని పరామర్శించిన ఎర్రబెల్లి

నవతెలంగాణ-కురవి

ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన ఎంపీపీ దంపతులకు పలువురు నేతలు పరామర్శించారు. గత గురువారం జిల్లా కేంద్రం మహబూబాబాద్లో కలెక్టర్ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వెళ్తున్న క్రమంలో కురవి ఎంపీపీ గుగులోతు పద్మావతి రవి నాయక్ దంపతులు బైక్ అదుపుతప్పి ప్రమాదానికి గురయ్యారు. ఈ సందర్భంగా ఈరోజు మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు, మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత, బిఆర్ఎస్ యువ నాయకుడు రవిచంద్ర నాయక్లు వారిని వారి స్వగ్రామం మేగ్యా తండాకి వెళ్లి పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

క్రీడా స్ఫూర్తి నింపేందుకు క్రికెట్ పోటీలు



నవతెలంగాణ-లింగాలఘనపురం

సంక్రాంతి పండుగ సందర్భంగా మండల కేంద్రంలో లోని యువతకు క్రీడా స్ఫూర్తిని నింపేందుకు నిర్వహించిన క్రికెట్ క్రీడోత్సవాలలో గెలుపొందిన వారికి సర్పంచ్ విజయమనోహర్, ఎంపిటిసి భిక్షపతిలు బహుమతులు సోమవారం అందజేశారు. ప్రథమ బహుమతిబీ-బోయిని రంజిత్ టీమ్, ద్వితీయ బహుమతి, గాదరి బీరయ్య టీమ్లకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ పడిదే కవిత కిషన్, కడకంచి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు నుండి భారీగా జనాన్ని సమీకరించండి

మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే శంకర్ నాయక్



నవతెలంగాణ-గూడూరు

ఈనెల 18 న ఖమ్మంలో జరిగే బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవ భారీ బహిరంగ సభ జన సమీకరణ చేయాలని మంత్రి సత్యవతి రాథోడ్, మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయకులు పార్టీ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. జన సమీకరణ సమావేశం గూడూరు మండలంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భీమ్ వెంకటకృష్ణారెడ్డి అధ్యక్షతన సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన రాష్ట్ర గిరిజన, స్త్రీ-శిశు సంక్షేమ శాఖల మంత్రివర్యులు శ్రీమతి సత్యవతి రాథోడ్ మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయకులు పాల్గొన్నారు గ్రామాల వారీగా తప్పనిసరిగా భారీ మొత్తంలో గూడూరు మండలం నుండి జనాన్ని సమీకరించి టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని అందరూ భాగస్వాములు కావాలని సూచించారు. దేశంలో కనివిని ఎరుగని రీతిలో టిఆర్ఎస్ ఆవిర్భావ సభ జరుగుతుందని, బిఆర్ఎస్ పార్టీ దేశంలో చేపట్టబోయే నిర్ణయాలను సభలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రసంగిస్తారని ప్రజలందరికీ తెలియాలి కనుక సభకు భారీగా జనాన్ని తరలించాలని సూచించారు బిఆర్ఎస్ పార్టీ లక్ష్యం తెలియాలని కావున ప్రతి ఇంటి నుండి బహిరంగ సభకు జనాన్ని తరలించాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీ సీతారాం నాయక్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి , బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, జెడ్పిటిసి గుగులోత్ సుచిత్ర, జిల్లా నాయకులు బీరవెల్లి వేణుగోపాల్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం సంపత్ రావు, మండల మహిళా అధ్యక్షురాలు అయిన సమ్మక్క, గూడూరు టౌన్ అధ్యక్షులు చిదురి వెంకన్నలు వివిధ గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు సర్పంచులు ఎంపిటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు

విమలకు సంక్రాంతి సేవారత్న పురస్కారం



నవతెలంగాణ-తొర్రూరు

సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న తొర్రూరు వాసి,ధర్మశ్రీ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకురాలు ధరావత్ విమలకు సేవారత్న పురస్కారాలను సంక్రాంతి సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా ఆదివారం అందుకున్నారు. జనని ఆర్ట్ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు తొర్రూరులోని ఎల్వైఆర్ గార్డెన్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా ధరావత్ విమలకు సేవా రత్న పురస్కారాన్ని సిడబ్ల్యుసి చైర్ పర్సన్ నాగవాణి,తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వందేమాతరం ఫౌండేషన్ రవీందర్లతో కలిసి విమలకు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ విమల చేస్తున్న సామాజిక సేవలు, ధర్మశ్రీ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటుచేసి పేదలకు సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. సమాజంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేసి మంచి గుర్తింపును తీసుకురావాలని మంత్రి సూచించారు. అనంతరం విమల మాట్లాడుతూ సామాజిక సేవలో సంతృప్తి ఉందని, దానిలో భాగంగా ధర్మశ్రీ చారిటబుల్ ట్రస్ట్ను ఏర్పాటు చేసి పేదలకు సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. అవార్డు అందుకోవడం వల్ల చాలా తృప్తిగా ఉంటుందని అన్నారు. ఈ సేవా రత్న పురస్కారాలు తన సామాజిక బాధ్యతను పెంచాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో సేవా కార్యక్రమాల పరంపర కొనసాగిస్తానని స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బిందు శ్రీనివాస్, జనని గ్రూప్ సభ్యులు కస్తూరి పులేందర్, చిలకమారి భాస్కర్, ఎనగందుల సంతోష్ కుమార్,శ్రావణ్ కుమార్, ధర్మశ్రీ చారిటబుల్ ట్రస్టు గౌరవ అధ్యక్షులు ధరావత్ విశ్వనాథ్, బానోతు కృష్ణ, ప్రధాన కార్యదర్శి ధరావత్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మహబూబాబాద్

పెన్షనర్లను పట్టించుకోవాలని వారి సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గంగరబోయిన మల్లయ్య కాగితం వీరయ్యలు కోరారు సంఘం మూడో మహాసభలు ఈనెల 18న మానుకోట గంగపుత్ర భవన్లో నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ మహాసభలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ అలుగువెల్లి నరసింహారెడ్డి, జిల్లా కలెక్టర్ శశాంక్, మోకాళ్ళ మార్పిడి శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ కంచర్లసుధీర్, జిల్లా ట్రెజరీ ఆఫీసర్ నవీన్ కుమార్ పాల్గొంటారని తెలిపారు. రిటైర్డ్ పెన్షనర్ల సమస్యలను పట్టించుకొని పరిష్కరించాలని కోరారు.పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని,పెన్షనర్లకు మొదటి తేదీని డబ్బులు వేయాలని, ఈహెచ్ఎస్ స్కీంను పకడ్బందీగా అమలు చేయాలని, 20 సంవత్సరాలు పూర్తయిన వారికి ఫుల్ పెన్షన్ మంజూరు చేయాలని పిఆర్సిని పక్కాగా పెన్షనర్లకు అమలు చేయాలని వారు కోరారు. ఈ సమస్యల సాధన కోసం జిల్లా మహాసభలో చర్చించి రాబోయే కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న పెన్షనర్ల వ్యతిరేక వైఖరికి నిరసనగా ఐక్యంగా ముందుకు సాగడం కోసం జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేసుకొని సంఘాన్ని పటిష్టం చేసుకుంటామని వారు తెలిపారు.

జనగామ కాంగ్రెస్‌లో మూడు ముక్కలాట

సరిదిద్దని అధిష్ఠానం - అయోమయంలో శ్రేణులు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జాతీయ పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామ్యం ఎక్కువని రాజకీయ విశ్లేషకులు చెబుతుంటారు. ఒక్కోసారి ఆ ప్రజాస్వామ్యం మరికాస్త ఎక్కువైనప్పుడు వ్యవహారమంతా కిస్కింధకాండను మరిపిస్తుంది. జనగామ జిల్లాలో పార్టీ నేతలు మూడు వర్గాలుగా విడిపోయి కార్యక్రమాలు నిర్వహిస్తుండడం కార్యకర్తలను ఆందోళనకు, అయోమయానికి గురిచేస్తుంది. నాయకులు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో కార్యకర్తలు ఎప్పుడు ఏ వర్గంలో ఉండాలో వారికి అంత పట్టడం లేదు. ఇంత జరుగుతున్నా అధిష్టానం సరిదిద్ది, నేతలందరినీ ఒకే తాటిపైకి తీసుకువచ్చే ప్రయత్నం ఏమి చేస్తున్నట్లు కనిపించడం లేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు కాంగ్రెస్ పార్టీకి పెట్టని కోటగా నిలిచింది జనగామ. ఆ తర్వాత జరిగిన పరిణామాలతో పార్టీ ప్రజలకు దూరమవుతూ వస్తోంది. ఇందుకు నాయకత్వ లోపం కూడా తోడైంది. ఉన్న నాయకులేమో ఆధిపత్యం కోసం పాకులాడుతున్నారని కార్యకర్తలు వారి తీరుపై దుమ్మెత్తి పోస్తున్నారు. ఒకప్పుడు వరుస విజయాలు చవి చూసిన పార్టీ ఇప్పుడు ఉనికి కోసం వెంపర్లాడే దుస్థితికి వచ్చింది. నియోజకవర్గంతో పాటు మున్సిపాలిటీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రం ఏర్పడే వరకు కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగింది. అంగట్లో అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని అన్నట్లుగా కాంగ్రెస్ పార్టీలో నాయకులు ఉన్నారు కానీ నాయకత్వం లేదు. పీ సీ సీ మాజీ అధ్యక్షులు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఒక వర్గం, ప్రస్తుత జిల్లా పార్టీ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి ఆధ్వర్యంలో మరో వర్గం, ఏఐసీసీ సభ్యులు, మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంకో వర్గం, ఇలా కాంగ్రెస్ రంగస్థలం మీద ప్రస్తుతం మూడు ముక్కలాట కొనసాగుతోంది. ఒక్కో వర్గానికి ఒక్కో మండల కమిటీ, ఒక్కో పట్టణ కమిటీ పని చేస్తున్నాయి. పార్టీ అధిష్టానం పిలుపుమేరకు నిర్వహించే కార్యక్రమాలను సైతం వేరువేరుగా నిర్వహిస్తుండడం విశేషం. దీంతో కార్యకర్తలు ఏ వర్గంలో పనిచేయాలో, ఏ నాయకత్వంలో ముందుకు సాగాలో అంతుపట్టక ఆందోళనకు, అయోమయానికి గురవుతున్నారు. పార్టీ క్యాడర్ ను కాపాడుకునేందుకైనా అధిష్టానం జోక్యం చేసుకొని వర్గ పోరును సరిదిద్దాల్సిన అవసరం ఉందని శ్రేణులు భావిస్తున్నాయి.

గతమెంతో ఘనకీర్తి

నియోజకవర్గం ఏర్పడినప్పటి నుండి రెండు మూడు సార్లు మినహా జనగామలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే అసెంబ్లీకి ఎన్నికవుతూ వస్తున్న చరిత్ర ఉంది. గతమెంతో ఘన కీర్తి గలిగిన కాంగ్రెస్ పార్టీకి పునర్వైభవము తీసుకువచ్చే నాయకుడు ఎవరనేది ప్రశ్నార్థకంగా మిగలక ముందే అధిష్టానం జోక్యం చేసుకోవాలని కార్యకర్తలను కోరుతున్నారు. ప్రస్తుత డిసిసి అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి వరంగల్ పశ్చిమ వైపు వెళ్తున్నట్లుగా ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో జనగామ నుండి ప్రధానంగా పొన్నాల లక్ష్మయ్య, కొమ్మూరి ప్రతాపరెడ్డిల మధ్యనే తీవ్రమైన పోటీ నెలకొంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల కోసం అధిష్టానం మెప్పు పొందేందుకు ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. తరచుగా కార్యకర్తలను కలుస్తున్నారు. గత ఎన్నికల్లో ఓడిపోయినప్పటి నుండి స్థానికంగా అందుబాటులో ఉండరని పొన్నా లక్ష్మయ్య పట్ల కార్యకర్తల్లో అభిప్రాయం వ్యక్తం అవుతుంది. మాజీ శాసనసభ్యులుగా నియోజకవర్గంలో తనకున్న పరిచయాలను పటిష్టం చేసుకునేందుకు కొమ్మురి ప్రతాప్ రెడ్డి వ్యూహాలు పన్నుతున్నాడు. టిఆర్ఎస్ ఆవిర్భావం నుండి ఆ పార్టీలో కొనసాగిన ప్రతాప్ రెడ్డి 2001లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థిగా నర్మెట్ట జడ్పిటిసిగా గెలుపొందారు. 2004లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థిగా రంగంలో దిగి టిడిపి అభ్యర్థి మండల శ్రీరాములుపై చేర్యాల నియోజకవర్గం నుండి శాసనసభ్యులు ఎన్నికయ్యారు. సిట్టింగ్ స్థానం అయినప్పటికీ అప్పటి రాజకీయ పొత్తుల కారణంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న నాగపురి రాజలింగంకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం టికెట్‌ను నిరాకరించింది. ఆ తర్వాత ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చి గౌరవించింది. అప్పటి రాజకీయ కారణాలతో 2008లో జరిగిన ఉప ఎన్నికల్లో సైతం ఆయన చేర్యాల నుండి శాసనసభ్యులుగా గెలుపొందారు. అనంతరం జరిగిన నియోజకవర్గాల పునర్విభజనలో చేర్యాల నియోజకవర్గం కనుమరుగైంది. 2009లో జనగామ నుండి రంగంలో దిగిన ఆయన పొన్నాల చేతిలో ఓటమిపాలయ్యారు. అప్పటి ఓట్ల లెక్కింపు వివాదాస్పదం కావడంతో ఆయన సుప్రీంకోర్టు వరకు వెళ్లి పోరాడారు. 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా రంగంలో దిగిన కొమ్మూరి టిఆర్ఎస్ అభ్యర్థి ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి చేతిలో ఓడిపోయారు. అనంతరం జరిగిన పరిణామాలతో ఆయన కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు.8 సార్లు పోటీ, నాలుగు పర్యాయాలు గెలుపు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి పూర్వం నియోజకవర్గ నియోజకవర్గ ఏర్పడినప్పటి నుండి మూడు పర్యాయాలు మినహా అసెంబ్లీకి జరిగిన అన్ని ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలుపొందారు. 1983, 1984, 1994 జరిగిన ఎన్నికల్లో మాత్రం కాంగ్రెసేతర అభ్యర్థులు గెలుపొందారు. తెలుగుదేశం ఆవిర్భావ సమయంలో 1983లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి రొండ్ల లక్ష్మారెడ్డి విజయం సాధించగా, 1984లో సిపిఎం అభ్యర్థి ఏసి రెడ్డి నరసింహారెడ్డి, 1994లో సిపిఎం అభ్యర్థి సిహెచ్ రాజారెడ్డి రెడ్డిలు కాంగ్రెస్ అభ్యర్థి పొన్నాల లక్ష్మయ్య పై గెలుపొందారు. ఆ తర్వాత వరుసగా మూడు పర్యాయాలు 1999, 2004, 2009 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పొన్నాల లక్ష్మయ్య విజయం సాధించారు. 1999లో టిడిపి ప్రభుత్వం ఏర్పడగా లక్ష్మయ్య ప్రతిపక్ష ఎమ్మెల్యేగా కొనసాగారు. 2004, 2009లో రాష్ట్రంలో ఏర్పడిన ఆ తర్వాత జరిగిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆయన కీలక మంత్రిత్వ శాఖలు నిర్వహించిన సంగతి తెలిసిందే.

మొత్తం 8 పర్యాయాలు పోటీ చేసిన పొన్నాల లక్ష్మయ్య నాలుగు పర్యాయాలు గెలుపొంది మూడు మూడుసార్లు మంత్రి పదవిని చేపట్టారు.1989లో గెలిచినప్పుడు నేదురుమల్లి జనార్దన్ రెడ్డి మంత్రివర్గంలో మత్స్యశాఖ మంత్రిగా, 2004, 2009 రాజశేఖర్ రెడ్డి మంత్రివర్గంలో మంత్రిగా కొనసాగారు.జనగామ జిల్లాలో, నియోజకవర్గంలో గతమెంతో ఘనకీర్తి గలిగిన కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరును నివారించాల్సిన అవసరం ఉందని రాజకీయ విశ్లేషకు భావిస్తున్నారు. నేతలందరినీ ఒకే తాటిపై తీసుకువచ్చేందుకు అధిష్టానం కృషి చేయాలని, కార్యకర్తల్లో నెలకొన్న ఆందోళనను గందరగోళాన్ని నివారించాలని ద్వితీయ శ్రేణి నాయకులు కోరుతున్నారు. అటువంటిప్పుడే రాబోయే ఎన్నికల్లో ఉనికిని చూపించుకునే అవకాశం ఉంటుందని బహిరంగంగానే చెప్తున్నారు.

ప్రభుత్వరంగ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-బయ్యారం



ఖనిజ సంపద కలిగిన బయ్యారంలో ప్రభుత్వ రంగ ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని ఉక్కు పరిశ్రమ సాధన కమిటి కన్వీనర్ గౌని ఐలయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఉక్కు పరిశ్రమ సాధన కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో అఖిల పక్ష పార్టీలు ఉక్కు సాధన కమిటీ కన్వీనర్ గౌని ఐలయ్య, కో-కన్వీనర్ మండా రాజన్న ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఈ నెల 12 వ తేదీన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ జిందాల్ కంపెనీ ప్రతినిధులతో కలిసి బయ్యారంలో ప్రయివేట్ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని కోరినట్టు వార్తలు వచ్చిన సందర్భంగా బయ్యారం ఉక్కు సాధన కమిటి సమావేషం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఉమ్మడి విభజన చట్టంలో పొందు పరిచిన విధంగా బయ్యారంలో ప్రభుత్వం ఆధారిత ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని ప్రేయివేట్ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని అడ్డుకొని తీరుతమని అన్నారు. రాబోయే ఎన్నికలలో లబ్ది పొందడం కోసం బయ్యారంలో ఉక్కు పరిశ్రమ జిందాల్ కంపెనీ ధ్వారా ఏర్పాటు చేసి ఇక్కడ ప్రజల ఆశలపై నీళ్ల చల్లే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందని, కేంద్ర ప్రభుత్వం బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడం లేదని తేల్చి చెప్పడం జరిగిందని, గతంలో కేంద్రం ఏర్పాటు చేయని యెడల రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని చెప్పి ఇప్పుడు ప్రయివేట్ కంపెనీకి కట్టబెట్టి ఇక్కడ ఉన్న నిరుద్యోగ యువతకు అన్యాయం చేయాలని చుస్తే ఊరుకునే ప్రసక్తి లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఇక్కడ ప్రజల అభివృద్ధిని కోరుకున్న వాళ్ళే అయితే లక్ష పది వేల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిన ప్రభుత్వానికి 30.0000 కోట్లతో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడం కష్టమేమి కాదన్నారు. ప్రయివేటు పరిశ్రమ ఏర్పాటు నిర్ణయాన్ని వెనుకకు తీసుకొని బయ్యారంలో ప్రభుత్వ రంగ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజల అకాంక్షకి వ్యతిరేకంగా ప్రయివేట్ పరిశ్రమ ఏర్పాటు చేస్తే ఉక్కు పరిశ్రమ సాధన కమిటీ ఆధ్వర్యంలో అడ్డుకుని తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, నాయిని శ్రీనివాస్‌రెడ్డి, సిపిఎం కార్యదర్శి నంబూరి మధు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రామగిరి బిక్షం, సిపిఐ మండల కార్యదర్శి సారిక శ్రీను, కళింగ రెడ్డి, టీడీపీ నాయకులు నామా బాబురావు, కురియాల చంద్రయ్య, సిపిఐ ఎంఎల్ ప్రజాపంద మండల కార్యదర్శి బిళ్ళకంటి సూర్యం, సిపిఐ ఎంఎల్ ప్రతిఘటన సైదులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

ఐద్వా, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు, గిరిజన సంఘం అధ్వర్యంలో పోటీలు

నవతెలంగాణ-డోర్నకల్



డోర్నకల్ మండల పరిధిలోని జోగ్య తండా, అమ్మపాలెం గ్రామంలో మహిళా సంఘం(ఐద్వా), గిరిజన సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం సంయుక్తంగా అమ్మపాలెం, జొగ్య తండా గ్రామంలో నిర్వహించినటువంటి ముగ్గుల పోటీలను ప్రారంభిస్తూ ఆయా గ్రామ ల స్థానిక సర్పంచ్ లు అంగోత్ సరోజ, దరంసోత్ రాంబాయి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఉప్పనపల్లి శ్రీనివాసరావు, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు అంగొత్ వెంకన్న,రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టి వెంకన్న, మహిళా సంఘం మండల నాయకురాలు మెరుగు రమణ వ్యవసాయ కార్మిక సంఘం మాజీ మండల కార్యదర్శి మాచర్ల సైదులు సిఐటియు మండల కన్వీనర్ దాసరి మల్లేశం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి సభలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు అంగోత్ వెంకన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఉప్పనపల్లి శ్రీనివాసరావు, మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, క్రీడలు ముగ్గుల పోటీలు మానసిక ఉల్లాసానికి ఆనందాన్ని ఆనందాన్నిస్తాయని, అన్ని రంగాల్లో ముందుండాలని యువతీ యువకులు పక్కదారి పట్టకుండా సామాజిక స్పృహతో సామాజిక అవగాహనతో ఐక్యత భావంతో రాజకీయాల కతీతంగా కలిసి మెలిసి ఉండాలని చెప్పేసి ఆయన పిలుపునిచ్చారు. పాలకులు అనుసరిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరుద్యోగ విధానాలకు వ్యతిరేకంగా రాజకీయాల కతీతంగా యువతీ యువకులు ఉద్యమించాలని చెప్పేసి పిలుపు నిచ్చారు. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి పోరాటాలే ఏకైక మార్గం అన్నారు. జోగ్య తండా ,అమ్మపాలెం గ్రామ ప్రజానీకానికి అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో శాంతి సౌఖ్యాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో ఆయా గ్రామంలో మహిళలకు యువతీ యువకులకు క్రీడా పోటీలు ముగ్గుల పోటీలు డాన్స్ కళా రంగంలో అన్ని రంగాల్లో మహిళలు యువతీ యువకులు అబివృద్ధి చెందడం కోసం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చందావత్ సుందర్, మాజీ ఉపసర్పంచ్ అంగోత్ దంసింగ్, గుగులోత్ శ్రీను, రాంబాబు, అంగన్‌వాడి టీచర్స్ గండు సీత, తేజవత్ శారద, చందావత్ లలిత తదితరులు పాల్గొన్నారు.

నేను అండగా ఉంటా

మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

ఎంపీ కవిత

నవతెలంగాణ-దంతాలపల్లి

డోర్నకల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నేను ముందుంటానని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎంపీ కవిత, అన్నారు. సోమవారం మండలంలోని బాలాజీ ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్యే రెడ్యా నాయక్ అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా కెసిఆర్ నాయకత్వంలో ఖమ్మంలో నిర్వహించే మహాసభకు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. దేశ నలుమూలల నుంచి వచ్చే నాయకులకు, బిఆర్ఎస్ పార్టీ బలోపేతాన్ని చూపెట్టాలని తెలిపారు. కెసిఆర్ నాయకత్వంలో దేశంలో ఎక్కలేని పథకాలు తెలంగాణలోనే ఉన్నాయన్నారు. పల్లె ప్రజలు భాగంగా తెలంగాణలోని గ్రామాలు దేశంలో ఎక్కడ లేనివిధంగా అన్ని విధాల ప్రగతి సాధించి విజయాలు ఎన్నో కళ్ళ ముందు సాక్షాత్కరిస్తున్నాయని వాక్యానించారు. ఈ కార్యక్రమంలో మహబూబాద్ ఎంపీ మాలోతుకవిత, డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్, జిల్లా వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర రెడ్డి, ఎంపీపీ ఉమా మల్లారెడ్డి,పిఎసిఎస్‌చైర్మన్ సంపేట రాము గౌడ్, ధర్మారపు వేణు, మల్లారెడ్డి, సర్పంచులు నరేష్, శైలజ, అల్లం కృష్ణ, ఎంపీటీసీలు దుబ్బాకుల వెంకన్న, సోషల్ మీడియా మండల అధ్యక్షులు చిల్ల రామకృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంపన్నుల రైల్ సంబరాలు మోసుకొచ్చింది

ఒక్కరోజు హాల్టింగ్‌తోనే ఆనందం-పేదల రైళ్ల మనగడ ప్రశ్నార్థకం..?

నవతెలంగాణ-మహబూబాబాద్

సంపన్నులో కార్పొరేటర్లు ధనవంతుల ప్రజా ప్రతినిధులు బడా అధికారులు కోసం ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ పద్ధతిలో ప్రారంభించిన వందే భారత్ రైలు మానుకోటకు వచ్చేసింది. ఒక్కరోజు హాల్టింగ్ తోనే సంబరాలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరయ్యారు బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైల్వే స్టేషన్‌ల ప్రైవేటీకరణ ప్రారంభమైంది. అందరూ బాగానే అత్యధిక వేగంతో అధనాథనమైన రైలు కూడా వచ్చాయి ఈ రైలు కూడా భవిష్యత్తులో ప్రైవేట్ పరం అవుతాయని చెప్పక తప్పదు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు ప్రతినిత్యం ఉపాధి కోసం వలస వెళ్లే శ్రమ జీవులకు ప్యాసింజర్ రైళ్లు వర ప్రధాయనిగా ఉన్నాయి. కరోనా పేరుతో ఏళ్ల తరబడి ప్యాసింజర్ రైళ్లకు బ్రేకులు వేశారు ప్రజల నుంచి వచ్చిన అనేక విమర్శలకు వ్యతిరేకతకు మళ్లీ ప్రారంభించక తప్పని పరిస్థితి నెలకొంది అయితే టికెట్ రేట్లు పెంచేశారు. రైల్వే స్టేషన్లో రెండు రూపాయల ప్లాట్ఫారం టికెట్‌ను 20 రూపాయలు చేశారు. రైల్వే స్టేషన్లో పార్కింగ్ ప్లేస్‌లో ద్విచక్ర వాహనం ఆపడానికి 12 గంటలకు అద్దెను నాలుగు రూపాయలు ఉండగా ఇప్పుడు 40 రూపాయలు వసూలు చేస్తున్నారు. ఇప్పటికే రైల్వేస్టేషన్లో హెూటల్లు క్యాంటీన్లో మరుగుదొడ్ల టికెట్ కౌంటర్లు త్రాగునీటి కౌంటర్లు ఏసి హాల్లో ప్రైవేట్లు పరం చేసేశారు. టెండర్లు పిలిచి కాంట్రాక్టర్లకు గుత్తాధిపత్యంగా అప్పగించారు కనీసం వందే భారత్ లాంటి అతి వేగంగా నడిచే రైళ్లకు జిల్లా కేంద్రంలో కూడా హాల్టింగ్ ఇవ్వడం లేదు సంపన్నులు నివసించే కార్పొరేషన్లకే హాల్టింగ్ ఇచ్చారు. మహబూబాబాద్ జిల్లా నుంచి డోర్నకల్ గార్ల గుండా సిమడుగు మానుకోట తాళ్లపూసపల్లి కేసముద్రం రైల్వే స్టేషన్ ప్రాంతాల నుంచి ప్రతినిత్యం పదివేల మంది ఖమ్మం వరంగల్ హైదరాబాద్ విజయవాడ వెళ్తూ ఉంటారు రైళ్లలో ఇందులో తినుబండారలు పండ్లు పుస్తకాలు పెన్నులు పెనీసులు అమ్ముకుంటూ జీవనోపాధి పొందుతున్నారు.

ఈ రైలు ద్వారా ఈ ప్రాంతానికి చెందిన సుమారు పదివేల మంది ప్రతిరోజూ పట్టణాలకు కూలి పని కోసం వెళ్తున్నారు.భవననిర్మాణ కార్మికులు పారిశ్రామిక కార్మికులు, రిక్షా కార్మికులు, ఆటో కార్మికులు పట్టణాలలో ఈ ప్యాసింజర్ రైలులో వెళ్లి వచ్చి కుటుంబాలను పోషించుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు. బిజెపి అధికారంలోకి వచ్చాక నెలవారి సీజన్ టికెట్లను పెంచేసింది వికలాంగుల కోటాలను తగ్గించి వేసింది. వృద్ధులకూటలపై ఆంక్షలు విధించింది జర్నలిస్టుల రాయితీ పాసులను రద్దు చేసింది. రిజర్వేషన్ భోగిలను పెంచి వేసి జనరల్ బోగీలను తగ్గించి వేసింది మహిళలు ప్రయాణించే బోగీలో సైజులను తగ్గించింది ఒక్కరోజు వచ్చిన వందే భారత్ రైలు చూసి బిజెపి నేతలు స్వాగతాలు పలకడం సంబరాలు చేయడం హాస్యాస్పదం. ఆధునిక రైళ్ల ప్రవేశ వెనుక ప్యాసింజర్ రైళ్ల మనుగడ ప్రశ్నార్కంగా మారనుంది. సువిశాలమైన అయిన రైల్వే స్టేషన్ ప్రాంగణాలలో పొట్టకూటి కోసం పండ్లు తినుబండారాలు అమ్ముకునే పేదలు, చిరు వ్యాపారాలు దళిత గిరిజనులు తరిమివేశారు పోలీసులను కాపలా బెట్టి సాధారణ ప్రజలను స్టేషన్లోకి రానీయకుండా చేశారు. వందే భారత్ లాంటి రైళ్లు అంతా దేశవ్యాప్తంగా విస్తరిస్తే పేదల రైళ్ల భవిష్యత్తుకు మంగళం పాడినట్లే ప్రపంచంలోనే అతిపెద్ద వ్యవస్థ భారతదేశం రైల్వే వ్యవస్థ ఈ వ్యవస్థను పూర్తిగా ప్రవేట్ పరం చేసి కార్పొరేట్‌కు అప్పగించడం కోసం ప్రభుత్వం చేస్తున్న కుట్ర వెనుక ఒక ఆయుధం వందే భారత రైలు అని చెప్పక తప్పదు.